తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక తెలుగు-వెలుగు
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 8096660656

సంపుటి : 02 సంచిక 357 హైదరాబాద్ : సంపాదకులు : గున్నాల అనిల్‌రెడ్డి శనివారం 14-06-2025 పేజీలు : 12 వేల : 5

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur

## ఈ వినాశనం బాధాకరం

**బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తాం: నరేంద్ర మోదీ**

**అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమానం కూలిన ప్రాంతాన్ని పరిశీలించిన ప్రధాని**



**అహ్మదాబాద్, జూన్ 13:** విమాన ప్రమాద స్థలంలో జరిగిన వినాశనం బాధాకరమని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఈ విషాద ఘటనలో తమవారిని కోల్పోయిన బాధితులకు అండగా నిలుస్తామని చెప్పారు. అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమానం కూలిపోయిన ప్రాంతాన్ని ప్రధాని శుక్రవారం పరిశీలించారు. పౌర విమానయాన మంత్రి కింజారపు రామ్మోహన్‌నాయుడు, గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, ఆ రాష్ట్ర హోం మంత్రి హర్ష్ సంఘవిలతో కలిసి ఘటనా స్థలానికి వెళ్లారు. సుమారు 20 నిమిషాలు అక్కడే ఉండి.. ప్రమాద స్థలంలో పరిస్థితి, సహాయక చర్యల వివరాలను తెలుసుకున్నారు. బీజే వైద్య కళాశాల హాస్టల్ భవనంలోకి విమానం దూసుకెళ్లిన తీరును అధికారులు వారికి తెలిపారు. అనంతరం మోదీ నగరంలోని ప్రభు త్వ ఆస్పత్రికి వెళ్లారు. విమాన ప్రయాణికుల్లో ప్రాణాలతో బయటపడిన ఏకైక వ్యక్తి విశ్వాస్ కుమార్ రమేశ్‌ను, విమానం కూలిన భవనంలో గాయపడి చికిత్స పొందుతున్న 25మంది మెడికోలు, ఇతరులను పరామర్శించారు. వారికి అందుతున్న చికిత్స వివరాలపై ఆరా తీశారు. తర్వాత అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టు సమీపంలోని గుజరాత్ సెయిల్ కార్యాలయంలో ఆ రాష్ట్ర అధికారులు, పౌర విమానయాన అధికారులతో ప్రమాద ఘటనపై సమీక్షించారు. సహాయక చర్యల తీరు, మృతదేహాల గుర్తింపు వంటి అంశాలపై ఆరా తీశారు. బాధిత కుటుంబాలకు తగు సహాయసహకారాలు అందించాలని ఆదేశించారు. తర్వాత ప్రధాని ఎక్స్‌లో పోస్టు పెట్టారు. "అహ్మదాబాద్‌లో విమానం కూలిన ప్రాంతాన్ని పరిశీలించాను. అక్కడ జరిగిన వినాశనం బాధాకరం. సహాయక చర్యలుచేపట్టిన అధికారులు, బృందాలతో సమావేశమై పరిస్థితిని తెలుసుకున్నాను. ఈ విషాదకర ఘటనలో తమవారిని కోల్పోయిన బాధితులకు తోడుగా నిలుస్తాం"అని పేర్కొన్నారు.

**విజయ్‌భాయ్ ఇకలేరని నమ్మలేకపోతున్నా..**

విమాన ప్రమాదంలో కన్నుమూసిన గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపాణీ కుటుంబసభ్యులను ప్రధాని మోదీ పరామర్శించారు. అహ్మదాబాద్‌లోని విజయ్ రూపాణీ నివాసానికి వెళ్లి.. ఆయన భార్య అంజలి, ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చారు. "విజయ్ భాయ్‌తో ఎన్నో ఏళ్లుగా కలిసి పనిచేశాను. గుజరాత్ అభివృద్ధి కోసం ఆయన ఎంతో కృషి చేశారు. ఆయన ఇక లేరన్న విషయాన్ని నేను నమ్మలేకపోతున్నాను" అని ప్రధాని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. విమానం కుప్పకూలిన ఘటనలో మరణించిన వారి కుటుంబసభ్యులు, బంధువుల కోసం ఎయిరిండియా శుక్రవారం 4 సహాయక కేంద్రాలను ఏర్పా టు చేసింది. అహ్మదాబాద్, ముంబై, ఢిల్లీ, లండన్‌లోని గట్విక్ ఎయిర్‌పోర్టులలో ఈ సహాయక కేంద్రాలను ఏర్పాటు చేశామని... మృతుల కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు అహ్మదాబాద్‌కు చేరుకునేందుకు అవసరమైన సహకారం అందిస్తాయని ప్రకటించింది.



**గ్రామాలు, పట్టణాల్లోని బడుల్లో 20 మంది కంటే ఎక్కువ విద్యార్థులున్న చోట్ల ఏర్పాటు**

**నాణ్యమైన విద్యకు ఎంత ఖర్చయినా ఓకే హైస్కూల్ నుంచే నైపుణ్యాభివృద్ధి ఉండాలి**

**అప్పుడే విద్యార్థులు ఇష్టమైన రంగాల్లో రాణిస్తారు.. విద్యాశాఖ సమీక్షలో సీఎం**

**ఉస్మానియా, జలమండలి, ప్రజారోగ్యంపైనా ముఖ్యమంత్రి సమీక్ష**

## కొత్తగా 571 ప్రభుత్వ స్కూళ్లు!

**హైదరాబాద్, జూన్ 13:** రాష్ట్రంలో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలను ప్రారంభిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. విద్యా ప్రమాణాలను పెంచడమే లక్ష్యంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పాఠశాలల్లో 20 మంది కన్నా ఎక్కువ విద్యార్థులు ఉన్న చోట్ల కొత్త బడులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చేరిన ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా వ్యవస్థను తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడానికి అవసరమైన మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు శిక్షణ, ఇతర సదుపాయాల కల్పనకు ఎంత ఖర్చయినా వెనకాడబోమని స్పష్టం చేశారు. పాఠశాలలు పునఃప్రారంభమైన నేపథ్యంలో శుక్రవారం తెలంగాణ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో విద్యా శాఖ అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. బోధనా ప్రమాణాల పెంపునకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సూచించారు. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు నైపుణ్యాల పెంపునకు వీలుగా విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాలన్నారు. హైస్కూల్ స్థాయి నుంచే విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పిస్తే భవిష్యత్తులో వారికి ఇష్టమైన రంగంలో రాణించే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో పట్టణీకరణ వేగంగా సాగుతున్న నేపథ్యంలో విద్యాశాఖ పురపాలక శాఖతో సమన్వయం చేసుకొని హెచ్ఎండీఏ, మునిసిపల్ లేఔట్లలో సామాజిక వసతుల కోసం గుర్తించిన స్థలాల్లో పాఠశాలలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఇలా వివిధ విభాగాల కింద ఇంటర్మీడియట్ వరకు ఉన్న వివిధ విద్యా సంస్థలను హేతుబద్ధీకరించి ప్రతి పాఠశాలలో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నాణ్యమైన భోజనం, యూనిఫాం, పాఠ్య పుస్తకాలు అందిస్తుండడంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు గురుకులాల వైపు మొగ్గ చూపుతున్నారని.. డే స్కాలర్లకూ అవన్నీ అందించే విషయంపై అధ్యయనం చేయాలని చెప్పారు. పిల్లలకు కుటుంబం, సమాజం ప్రాధాన్యాన్ని వివరించడంతో పాటు వారి బాధ్యతను తెలియజేసేలా కౌన్సెలింగ్ ఇస్తే మానసికంగా దృఢంగా తయారవడంతో పాటు బాధ్యతాయుతమైన పౌరులుగా రాణిస్తారని అన్నారు.

**ఉస్మానియా ఆస్పత్రిపై సీఎం సమీక్ష**

హైదరాబాద్‌లోని గోషామహల్ ప్రాంతంలో నిర్మిస్తున్న ఉస్మానియా కొత్త ఆస్పత్రిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్షించారు. ఆస్పత్రికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణం కోసం టెండర్లను ఆహ్వానించామని, ఈ నెల 27 వరకు గడువు పెట్టామని అధికారులు చెప్పారు. ఆస్పత్రి అవసరాలకు సౌర విద్యుత్తును వినియోగించేలా పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని సీఎం అధికారులకు సూచించారు. అవసరమైన మేరకు సౌర విద్యుత్తు ఏర్పాటు చేయాలని, కేవలం భవనం పైభాగంలో మాత్రమే కాకుండా.. ఆస్పత్రి పరిధిలో ఉన్న నాలాపై కూడా సౌర పలకలను ఏర్పాటు చేయాలని చెప్పారు.

## ఇరాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు

- 100 సైనిక, అణు, క్షిపణి స్థావరాలే లక్ష్యం
- 200 యుద్ధవిమానాలతో తెల్లవారుజామున దాడి
- 330 బాంబులు, క్షిపణులు కురిపించిన ఇజ్రాయెల్
- ఆర్మీ చీఫ్, ఐఆర్‌జీసీ చీఫ్ సహా నలుగురు సైనిక జనరళ్లు, ఆరుగురు అణు శాస్త్రవేత్తల మృతి
- నతాంజ్ యురేనియం శుద్ధి కేంద్రం ధ్వంసం
- కలిసికట్టుగా ఇజ్రాయెల్ సైన్యం, మొసాద్ ఆపరేషన్
- ఇరాన్‌లోకి డ్రోన్లు, ఆయుధాలు అక్రమంగా చేరవేత
- 'ట్రూ ప్రామిస్ 3' పేరుతో ఇరాన్ ఎదురుదాడి
- ఇజ్రాయెల్‌పైకి వందలాది క్షిపణులు, రాకెట్లు



**టెల్ అవీవ్, టెహ్రాన్, జూన్ 13:** ఇరాన్‌లోని అణు, సైనిక స్థావరాలు, క్షిపణి కేంద్రాలే లక్ష్యంగా... శుక్రవారం ఆ దేశంపై ఇజ్రాయెల్ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. భారత కాలమానం ప్రకారం శుక్రవారం తెల్లవారుజామున 5.30 గంటల సమయంలో (టెహ్రాన్ స్థానిక కాలమానం ప్రకారం తెల్లవారుజామున 3.30 గంటల సమయంలో).. ఇజ్రాయెల్ వాయుసేనకు చెందిన 200కు పైగా యుద్ధవిమానాలు భీకర దాడులకు దిగాయి. 'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరుతో దశలవారీగా జరిపిన ఈ దాడుల్లో భాగంగా.. ఇరాన్ అణు శుద్ధి కర్మాగారాల్లో అత్యంత ప్రధానమైన నతాంజ్ న్యూక్లియర్ ఎన్‌రిచ్‌మెంట్ ఫెసిలిటీ, డజన్ల కొద్దీ రేడార్ కేంద్రాలు, సర్ఫేస-టు-ఎయిర్ మిసైల్ లాంచర్లు సహా వివిధ నగరాల్లోని 100 లక్ష్యాలపై 330కు పైగా బాంబులు, క్షిపణులను ప్రయోగించాయి. ఈ దాడుల్లో ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ కోర్ చీఫ్ హొస్సేన్ సలామీ, ఆర్మీ చీఫ్ మొహమ్మద్ బాఘేరీ సహా నలుగురు సైనిక జనరళ్లు, కనీసం ఆరుగురు అణు శాస్త్రవేత్తలు, ఒక ప్రముఖ రాజకీయ నాయకుడు మరణించారు. 'ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్' ఎయిర్‌ఫోర్స్ విభాగానికి చెందిన అగ్రనాయకత్వం సమావేశమైన ఒక అండర్‌గ్రౌండ్ కమాండ్ సెంటర్‌పై తమ యుద్ధవిమానాలు చేసిన దాడిలో పలువురు అధికారులు చనిపోయినట్టు ఇజ్రాయెల్ రక్షణ శాఖ అధికారులు తెలిపారు. కాగా.. శుక్రవారం రాత్రి సమయంలో కూడా ఇరాన్‌లోని ఫోర్డో అణు శుద్ధి కేంద్రం వద్ద రెండు పేలుళ్లు జరిగినట్టు సమాచారం. ఇరాక్‌తో యుద్ధం తర్వాత.. ఇరాన్‌పై జరిగిన అతిపెద్ద దాడులు ఇవే. నిజానికి ఇజ్రాయెల్ దాడుల ముప్పును ముందే ఊహించి.. నతాంజ్‌లోని తన యురేనియం శుద్ధి కర్మాగారాన్ని ఇరాన్ భూమికి 22 మీటర్ల లోతున, 2.5 మీటర్ల మందం ఉండే కాంక్రీట్ గోడలతో నిర్మించింది. అయినా ఇజ్రాయెల్ దాన్ని బంకర్ బస్టర్ బాంబులతో బద్దలుగొట్టింది. తమ దాడుల్లో ఆ కేంద్రం దెబ్బతిన్నట్టు ఇజ్రాయెల్ సైన్యం ఒక ప్రకటన ద్వారా తెలిపింది. ఇరాన్ అణు ఇంధన సంస్థ కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించింది. అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ కూడా.. నతాంజ్ (ఇరాన్)లోని అణు శుద్ధి కర్మాగారంపై ఇజ్రాయెల్ దాడిని ధ్రువీకరించింది. అక్కడ అణుధార్మికత స్థాయులను నిశితంగా పరిశీలిస్తున్నట్టు వెల్లడించింది. ఇక.. తమ దేశంలోని పౌర ప్రాంతాలపై ఇజ్రాయెల్ జరిపిన దాడులకు ప్రతీకారం తప్పదని ఇరాన్ హెచ్చరించింది. రక్తపు మరకలు అంటిన చేతులతో ఇజ్రాయెల్ ఈ నేరానికి పాల్పడిందని ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా.. తాము చేసిన దాడులకు ప్రతిగా ఇరాన్ 100 డ్రోన్లను ప్రయోగించిందని... వాటిని తమ గగనతలానికి ఆవలే అడ్డుకుని కూల్చేశామని ఇజ్రాయెల్ ప్రకటించింది. అయితే ఆ ప్రకటనను ఇరాన్ తీవ్రంగా ఖండించింది. తాము ఎలాంటి డ్రోన్లనూ ప్రయోగించలేదని.. త్వరలోనే ప్రతీకార దాడి చేస్తామని స్పష్టం చేసింది. ఇక.. ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడిని పలు దేశాలు ఖండించాయి. ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల నేతలు సంయమనం పాటించాల్సిందిగా ఇరు దేశాలకూ సూచించారు. ఇరాన్ అండతో పనిచేసే లెబనీస్ మిలిటెంట్ గ్రూపు హెజ్బొల్లా కూడా.. ఇజ్రాయెల్ దాడులను తీవ్రంగా ఖండించింది. ఈ దాడుల్లో చనిపోయినవారికి సానుభూతి తెలిపింది.

**ఫార్ములా ఈ నోటీసుల పేరిట జోకర్‌లా**

## సీఎం రేవంత్ నాటకాలు

**దమ్ముంటే లైడిటెక్టర్ పరీక్షకు రావాలి: కేటీఆర్**



**హైదరాబాద్/హైదరాబాద్ సిటీ, జూన్ 13:** పరిపాలన చేతకాని సీఎం రేవంత్‌రెడ్డి ఫార్ములా ఈ నోటీసుల పేరిట జోకర్‌లా నాటకాలాడుతున్నారని, హామీలు అమలు చేయలేక ప్రజలదృష్టిని మళ్లించేందుకే పూటకోవిధంగా కుట్రలు చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్‌ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఫార్ములా ఈ రేసు కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం హెచ్ఎండీఏ అధికారిక బ్యాంకు ఖాతా నుంచి పారదర్శకంగా పంపిన రూ.44 కోట్లు ఇప్పటికీ ఫార్ములా ఈ సంస్థ ఖాతాలోనే ఉన్నాయని పేర్కొన్నారు. తనకు ఎన్నిసార్లు నోటీసులు ఇచ్చినా, విచారణ పేరుతో సాగదీసినా ప్రయోజనం లేదన్నారు.. పదేళ్లకిందట నోటుకు ఓటు కుంభకోణంలో నోట్లకట్టలున్న నల్లబ్యాగుతో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డ రేవంత్‌రెడ్డి కేసుకూడా ఇదే ఏసీబీ పరిధిలో పెండింగ్‌లో ఉందన్న విషయం గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. ఇద్దరిపైకూడా ఏసీబీ కేసులున్న నేపథ్యంలో.. తామిద్దరిలో దోషులెవరో, నిర్దోషులెవరో తేల్చేందుకు సిట్టింగ్ జడ్జి సమక్షంలో టీవీ లైవ్‌లో లై డిటెక్టర్ పరీక్షకు తనతోపాటు దమ్ముంటే రేవంత్‌రెడ్డి కూడా సిద్ధం వాలని సవాల్ విసిరారు. తాజాగా ఏసీబీ నోటీసు వచ్చిందన్న కేటీఆర్.. సోమవారం ఉదయం 10 గంటలకు ఏసీబీ విచారణకు హాజరై అన్నివిధాలుగా సహకరిస్తానన్నారు. చిల్లర చేష్టలతో కక్షపూరిత రాజకీయాలు చేస్తున్న దద్దమ్మ రేంత్‌రెడ్డిని, అసమర్థ కాంగ్రెసను వదిలిపెట్టేదిలేదని, వెంటాడుతూనే ఉంటామని ఆయన హెచ్చరించారు. యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని శుక్రవారం కేటీఆర్ పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం మెరుగ్గానే ఉందని, సర్జరీ తర్వాత కోలుకుంటున్నట్లు పల్లా ఆయనకు వివరించారు.

# భారత్‌కు ఇది కష్టకాల ఆదుకుంటాం

**ఎయిరిండియా ప్రమాదంపై ట్రంప్ - అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమానం ఘోర ప్రమాదం**

**టేకాఫ్ అయిన కొద్దిసేపటికే నివాస భవనాలపై కూలిన బోయింగ్ 787-8**

**విమానంలోని 241 మంది, భవనాల్లోని ఐదుగురు మృతి- భారత్‌కు సహాయం అందించేందుకు సిద్ధమన్న ట్రంప్**




అహ్మదాబాద్‌లో గురువారం ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఎయిర్ ఇండియాకు చెందిన ఏఐ171 విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో విమానంలో ప్రయాణిస్తున్న 241 మందితో పాటు, విమానం కూలిన ప్రదేశంలోని నివాస భవనాల్లో ఉన్న ఐదుగురు పౌరులు కూడా మరణించారు. ఈ విషాద ఘటనపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. భారత్‌కు ఈ క్లిష్ట సమయంలో అండగా నిలుస్తామని, అవసరమైన సహాయం అందించేందుకు అమెరికా సిద్ధంగా ఉందని ఆయన ప్రకటించారు. వివరాల్లోకి వెళితే... ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 787-8 విమానం గురువారం అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి లండన్‌లోని గాట్విక్ విమానాశ్రయానికి బయలుదేరింది. విమానంలో మొత్తం 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. టేకాఫ్ అయిన కొద్ది క్షణాల్లోనే విమానం అదుపుతప్పి సమీపంలోని నివాస భవనాలపై కూలిపోయింది. దీంతో భారీగా మంటలు చెలరేగి, ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ అలుముకుంది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, అత్యవసర సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. అయితే, ప్రయాణికులెవరూ ప్రాణాలతో బయటపడే అవకాశం లేదని అధికారులు తెలిపారు. విమానం కూలిన భవనాల్లో ఉన్న ఐదుగురు వ్యక్తులు కూడా మృతి చెందగా, మరికొందరు గాయపడ్డారు. మృతుల్లో 169 మంది భారతీయ పౌరులు, 53 మంది బ్రిటిష్ జాతీయులు, ఏడుగురు పోర్చుగీస్ దేశస్థులు, ఒక కెనడియన్ ఉన్నట్లు గుర్తించారు. ఈ ప్రమాద ధాటికి సమీపంలోని భవనాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. విమాన శకలాలు, కాలిపోయిన వస్తువులు ఘటనా స్థలంలో చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. ఈ దుర్ఘటనపై స్పందించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్... "భారత్ ఒక పెద్ద, బలమైన దేశం. ఈ పరిస్థితిని అధిగమించగలదు" అని వ్యాఖ్యానించారు. అయినప్పటికీ, అవసరమైతే సహాయం అందించడానికి అమెరికా ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఆయన తెలిపారు. కష్ట సమయాల్లో భారత్, అమెరికా మధ్య ఉన్న దీర్ఘకాల సహకారాన్ని ట్రంప్ ప్రకటన ప్రతిబింబిస్తోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు ప్రారంభం కాగా, ప్రపంచవ్యాప్తంగా పలువురు నేతలు భారత్‌కు తమ సానుభూతిని, మద్దతును తెలియజేస్తున్నారు.

### ముంబయి టు లండన్.. 3గంటల ప్రయాణం తర్వాత

## వెనక్కి తిరిగొచ్చిన ఎయిరిండియా విమానం

ఇరాన్ గగనతలం మూసివేయడంతో ఎయిరిండియా విమానాల రాకపోకలపై తీవ్ర ప్రభావంలండన్‌కు బయలుదేరిన ఏఐ129 విమానం 3 గంటల తర్వాత ముంబయికి తిరుగు ప్రయాణంపలు అంతర్జాతీయ సర్వీసులను ఎయిర్ ఇండియా దారి మళ్లింపుప్రయాణికులు, సిబ్బంది భద్రతే తమ తొలి ప్రాధాన్యమని ఎయిర్ ఇండియా స్పష్టీకరణప్రయాణికులకు వసతి, రీఫండ్‌లు లేదా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రకటన మధ్యప్రాచ్యంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులే ఈ పరిణామాలకు కారణంఇరాన్ తన గగనతలాన్ని మూసివేయడంతో అంతర్జాతీయ విమానయాన మార్గాల్లో తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీని ప్రభావంతో ఎయిర్ ఇండియాకు చెందిన పలు విమానాలు తమ ప్రయాణాలను అర్ధాంతరంగా ముగించు కోవాల్సి వచ్చింది. ఇవాళ తెల్లవారు జామున ముంబయి నుంచి లండన్ హీత్రూకు బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం ఏఐ129, గాలిలో సుమారు మూడు గంటల పాటు ప్రయాణించిన అనంతరం తిరిగి ముంబయి చేరుకుంది. విమానయాన సమాచార సంస్థ ఫ్లైట్‌రాడార్24 అందించిన వివరాల ప్రకారం ఏఐ129 విమానం ఉదయం 5:39 గంటలకు ముంబయి నుంచి టేకాఫ్ అయింది. అయితే, ఇరాన్ గగనతలాన్ని మూసివేయడంతో ఈ విమానం ప్రయాణాన్ని కొనసాగించలేకపోయింది. దీంతో విమానాన్ని వెనక్కి మళ్లించక తప్పలేదని తెలిసింది. ఈ ఘటనపై ఎయిర్ ఇండియా ఒక అధికారిక ప్రకటన విడుదల చేసింది. "ఇరాన్‌లో నెలకొన్న పరిస్థితులు, అక్కడి గగనతలం మూసివేత కారణంగా మా పలు విమానాలు దారి మళ్లించబడుతున్నాయి లేదా బయలుదేరిన చోటుకే తిరిగి వస్తున్నాయి" అని ఎయిర్ ఇండియా తన ప్రకటనలో పేర్కొంది. ప్రయాణికులు మరియు సిబ్బంది భద్రతే తమకు అత్యంత ప్రాధాన్యమని సంస్థ పేర్కొంది. ముంబయి-లండన్ సర్వీసుతో పాటు ఇతర అంతర్జాతీయ ఎయిర్ ఇండియా విమానాలపైనా ఈ ప్రభావం పడింది. లండన్ హీత్రూ నుంచి ముంబయి వస్తున్న ఏఐ130 విమానాన్ని వియన్నాకు, న్యూయార్క్ నుంచి ఢిల్లీ వస్తున్న ఏఐ102 విమానాన్ని షార్జాకు, న్యూయార్క్ నుంచి ముంబై వస్తున్న ఏఐ116 విమానాన్ని జెడ్డాకు, లండన్ హీత్రూ నుంచి ఢిల్లీ వస్తున్న ఏఐ2018 విమానాన్ని ముంబయికి దారి మళ్లించారు. అలాగే ముంబయి నుంచి న్యూయార్క్‌కు వెళ్తున్న ఏఐ119, ఢిల్లీ నుంచి




వాషింగ్టన్‌కు వెళ్తున్న ఏఐ103 విమానాలు కూడా తాము బయలుదేరిన విమానాశ్రయాలకే వెనుదిరిగాయి. ఈ అంతరాయం వల్ల ప్రయాణికులకు కలిగిన అసౌకర్యాన్ని తగ్గించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని ఎయిర్ ఇండియా హామీ ఇచ్చింది. ప్రభావితమైన ప్రయాణికులకు వసతి, టికెట్ డబ్బు వాపసు (రీఫండ్) లేదా ఎటువంటి అదనపు రుసుము లేకుండా ప్రయాణ తేదీ మార్పు (రీషెడ్యూలింగ్) వంటి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపింది. ప్రయాణికులు వీలైనంత త్వరగా తమ గమ్యస్థానాలకు చేరుకునేలా ప్రత్యామ్నాయ మార్గాలను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు సంస్థ వివరించింది.

## సీనియర్ల "హెూం" ఆశల్ని చిదిమేసిన రేవంత్ !



తెలంగాణ మంత్రి వర్గంలో కొత్తగా ముగ్గుర్ని తీసుకోవడంతో శాఖల పునర్ వ్యవస్థీకరణ చేయించాలని సీనియర్ మంత్రులు చేసిన ప్రయత్నాలను రేవంత్ విఫలం చేసినట్లుగా తెలుస్తోంది. రేవంత్ వద్ద హెూం, మున్సిపల్, విద్య వంటి కీలకమైన శాఖలు ఉన్నాయి. వాటిని తమకు కేటాయించాలని పలువురు సీనియర్ మంత్రులు హైకమాండ్ వద్ద లాబీయింగ్ చేశారు. ముఖ్యంగా హెూం శాఖ కోసం చాలా గట్టిగానే ప్రయత్నాలు చేశారు కానీ.. రేవంత్ రెడ్డి వాటన్నింటినీ నిష్ఫలం చేశారని తెలుస్తోంది. ముగ్గురు మంత్రులతో ఆదివారం ప్రమాణం చేయించిన తర్వాత ఢిల్లీ వెళ్లిన రేవంత్ రెడ్డి శాఖల విషయంపై సుదీర్ఘ చర్చలు జరిపారు. ఈ క్రమంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీ వెళ్లారు. భట్టి విక్రమార్క కూడా రెడీ అయ్యారు కానీ.. ఢిల్లీ నుంచి స్టాప్ సిగ్నల్ రావడంతో ఆగిపోయారు. మంత్రుల శాఖల్లో ఎలాంటి మార్పులు ఉండబోవని.. రేవంత్ మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడి స్పష్టం చేశారు. కొత్త మంత్రులకు తన వద్ద ఉన్న శాఖలో ఇస్తానన్నారు. రేవంత్ వద్ద పదకొండు శాఖలు ఉన్నాయి. వాటిలో కొన్నింటిని కొత్త మంత్రులకు ఇస్తారు. పాత మంత్రులకు అవే శాఖలు కొనసాగుతాయి. ప్రభుత్వంలో.. పవర్ లో నెంబర్ టు గా మారాలంటే.. హెూంశాఖ ఉండాలి. భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆ ప్రయత్నాలు చేస్తున్నారు. మంత్రులుగా ప్రమాణం చేసినప్పుడు ఆ శాఖలు కేటాయిస్తారని అనుకున్నారు. కానీ రేవంత్ అధికారం పరంగా మరో పవర్ సెంటర్ లేకుండా చూసుకున్నారు. ఇప్పుడు అదే వ్యూహాన్ని పాటిస్తున్నారు. హెూంశాఖ ఇవ్వాల్సి వస్తే.. తన కనుసన్నల్లో ఉండేవారికి ఇస్తారు లేకపోతే.. మిగతా పదవులు పంచే అవకాశం ఉంది.

## త్రినాథ్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా వృద్ధులకు భోజనాలు పంపిణీ

**తెలుగు - వెలుగు, తూ. గో.జిల్లా బ్యూరో (అనపర్తి) :** కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు కర్రి త్రినాథ్ రెడ్డి జన్మదినోత్సవం పురస్కరించుకుని వృద్ధులకు భోజనాలు పంపిణీ చేశారు. శుక్రవారం స్థానిక రైజింగ్ హాండ్స్ ఫర్ హెూప్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తేతలి రామిరెడ్డి మంగయ్యమ్మ మహిళా వృద్ధాశ్రమంలోని వృద్ధులకు కర్రి త్రినాథ్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా ఉదయం అల్పాహారం, రెండు పూటలకు భోజనాలు పంపిణీ చేశారు. 2017 లో రెడ్డి సంఘాల స్థాపన నాటి నుండి నేటి వరకు రెడ్డి ఐక్యతకు, అభివృద్ధికి పాటుపడుతున్న కర్రి త్రినాథ్ రెడ్డితో పలువురు ప్రముఖులు కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లిడి ఆదినారాయణరెడ్డి, మల్లిడి కృష్ణారెడ్డి, ఓగిరెడ్డి సత్తిరెడ్డి(జమిందార్), కె ఎస్ ఎన్ రెడ్డి, తేతలి వీర్రెడ్డి, తేతలి





నారాయణరెడ్డి, కోస్తాంధ్ర రెడ్డి యువజన సంక్షేమ సంఘం అధ్యక్షులు తాడి చంద్రశేఖర్ రెడ్డి, డాక్టర్ నల్లమిల్లి ఆదిరెడ్డి, కొవ్వూరి దుర్గా రెడ్డి (దొర), ఉన్నారు. ఇంకా శుభాకాంక్షలు తెలిపిన వారిలో కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సత్తి వీర్రెడ్డి, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కన్వీనర్ సత్తి వెంకటరెడ్డి, ఇంకా పలువురు రెడ్డి సంఘాల ప్రముఖులు తదితరులు ఉన్నారు.



### ఎయిరిండియా విమాన ప్రమాదంపై అంబానీ విచారం

అహ్మదాబాద్లో జరిగిన విమాన ప్రమాదం పట్ల రిలయన్స్ సీఎండీ ముకేశ్ అంబానీ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

### తనపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం : రజిని



AP: SMలో తనపై దుష్ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జాతీయ మానవ హక్కుల సంఘం (NHRC), జాతీయ మహిళా కమిషన్ (NCW)లకు ఫిర్యాదు చేశారు మాజీ మంత్రి విడదల రజిని. ఏబీఎన్ ఛానల్ ద్వారా తాను తీవ్రమైన దూషణలకు గురవుతు న్నానని, వ్యక్తిత్వ హననకు పాల్పడుతున్నారని ఆమె ఆరోపించారు. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి, ఆయన కుటుంబసభ్యులు, మాజీ మంత్రి ఆర్కే రోజాపైనా ట్రోలింగ్ జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

### ఎయిరిండియా విమానానికి బాంబు బెదిరింపు




ఎయిరిండియా విమానానికి బాంబు బెదిరింపు కాల్ రావడం కలకలం రేపుతోంది. పుకెట్ నుంచి ఢిల్లీకి వస్తున్న విమానానికి బెదిరింపు కాల్ రావడంతో థాయ్లాండ్లో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. వెంటనే బాంబ్ స్క్వాడ్ సిబ్బంది విమానంలో తనిఖీలు చేపట్టారు. ఈ సమయంలో విమానంలో 156 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది.

### కొమ్మినేనికి సుప్రీంలో ఊరట



సుప్రీంకోర్టులో కొమ్మినేని శ్రీనివాసరావుకి ఊరట లభించింది. మహిళపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన కేసులో బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ కొమ్మినేని దాఖలు చేసిన పిటిషన్పై ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. వాదోపవాదాలు విన్న న్యాయస్థానం కొమ్మినేనికి బెయిల్ మంజూరు చేసింది. అమరావతిపై మరోసారి అసభ్యకర వ్యాఖ్యలు చేయొద్దని ఆదేశించింది. భవిష్యత్లో మరింత జాగ్రత్తగా ఉండాలని కొమినేనిని సుప్రీం హెచ్చరించింది.

### FADEC ఫెయిల్యూర్తో క్రాష్ : ప్రాథమిక అంచనా

అహ్మదాబాద్ విమాన ప్రమాదానికి FADEC వైఫల్యం కారణమని నిపుణులు ప్రాథమికంగా గుర్తించారు. ఈ ఫెయిల్యూర్తో ఫ్యూయల్ ఫిల్టర్ జామ్ అయి ఇంజిన్కు ఇంధనం అందక విమానం ఎగరలేక కూలిందని



అంచనా. బ్లాక్ బాక్స్ అనాలసిస్, మరిన్ని అంశాల పరిశీలనతో దీనిపై స్పష్టత రానుంది. 'ఫుల్ అథారిటీ డిజిటల్ ఇంజిన్ కంట్రోల్'గా పిలిచే ఈ FADEC సిస్టమ్ విమాన ప్రయాణాన్ని అన్ని అంశాలతో సమన్వయం చేస్తుంది. దీన్ని పైలట్ ఓవర్రైట్ చేయలేరు.

### జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే స్థానానికి ఉప ఎన్నిక



TG: రాష్ట్రంలో మరో ఉప ఎన్నికకు రంగం సిద్ధం అవుతోంది. ఇటీవలే మరణించిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ స్థానానికి ఉప ఎన్నిక జరగనుండటంతో BRS తరఫున మాగంటి గోపీనాథ్ భార్య పోటీ చేయనున్నట్లు తెలుస్తోంది. బీజేపీ నుంచి దీపక్ రెడ్డి, కాంగ్రెస్ నుంచి అజారుద్దీన్, విజయారెడ్డి, ఖురేషీ, రోహన్ రెడ్డి, కుసుమ కుమార్ పోటీ పడుతున్నారు. అజారుద్దీన్కు కాంగ్రెస్ టికెట్ ఇస్తే మద్దతు ఇవ్వబోమని ఎంఐఎం తెలిపింది.

### సర్కార్ బడిలో చదువులు మీ పిల్లల జీవితంలో వెలుగులు!

**నేటి బాలల చదువు! రేపటి భవితకు వెలుగు!**

**కేశంపేట మాజీ జడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి**



కేశంపేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ఏంఈఓ చంద్రశేఖర్ గారు మరియు ఐసిడిస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాసం మరియు పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జడ్పిటిసి విశాల. ఈ కార్యక్రమంలో కేశంపేట మాజీ సర్పంచులు శ్రీధర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఇంచార్జ్ ఎంపీడీవో, ఎంపీఓ, హై స్కూల్ హెచ్ఎం, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం, కరుణాకర్ రెడ్డి, అనసూయమ్మ ముదిరాజ్, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్స్, సిబ్బంది, చిన్నారులు, విద్యార్థులు, సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

## బల్కంపేట్ ఆలయం వద్ద వివిధ శాఖల

# అధికారులతో ఏర్పాట్లపై సమీక్ష

### మాజీ మంత్రి



సనత్ నగర్ (తెలుగు వెలుగు రిపోర్టర్ నరేష్) జూన్ 13 బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవానికి వచ్చే భక్తులు ఎలాంటి అసౌక ర్యానికి గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశించారు. జులై 1 వ తేదీన అమ్మవారి కళ్యాణం, 2 వ తేదీన రథోత్సవం సందర్భంగా శుక్రవారం ఆయన ఆలయం వద్ద వివిధ శాఖల అధికారులతో ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో అంగరంగ వైభవంగా అమ్మవారి కళ్యాణం నిర్వహించే విధంగా అన్ని ఏర్పాట్లు చేస్తామని వెల్లడించారు. అమ్మవారి కళ్యాణాన్ని తిలకించేందుకు నగరం నుండే కాకుండా వివిధ ప్రాంతాల నుండి లక్షలాది మంది భక్తులు వస్తారని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రధానంగా ఆలయం ముందు నిర్వహించే అమ్మవారి కళ్యాణాన్ని భక్తులు అందరూ వీక్షించే విధంగా L ఎల్ఈడి స్క్రీన్ లను ఏర్పాటు చేయాలని అన్నారు. అదేవిధంగా క్యూ లైన్ లలో తోపులాట జరగకుండా పటిష్టమైన భారికేడ్ లను ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఆలయ పరిసరాలలో మ్యాన్ హెూల్స్, డ్రైనేజీ లీకేజీ లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. క్యూ లైన్ లలో వచ్చే భక్తులకు త్రాగునీరు అందించేందుకు సరిపడా వాటర్ ప్యాకెట్ లు, సిబ్బందిని నియమించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అంతేకాకుండా భక్తులకు ఉచితంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించే వారికి అవసరమైన వాటర్ వాటర్ ట్యాంకర్ లను అందుబాటులో ఉంచాలని చెప్పారు. పారిశుధ్య నిర్వహణ కోసం మూడు షిఫ్ట్ లలో అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలని జిహెచ్ఎంసి అధికారులను ఆదేశించారు. ఆలయ పరిసరాలలో స్ట్రీట్ లైట్ లు అన్ని వెలిగేలా చర్యలు తీసుకోవాలని, కళ్యాణం సందర్భంగా అవసరమైన ప్రాంతాలలో తాత్కాలిక ప్రాతిపదికన లైట్ ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. శాంతిభద్రతల పర్యవేక్షణ కోసం CC కెమెరాల ఏర్పాటుతో పాటు బందోబస్తు కోసం అదనపు పోలీసు సిబ్బందిని నియమించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. కళ్యాణం, రథోత్సవం దృష్టిలో ఉంచుకుని రెండు రోజుల పాటు ట్రాఫిక్ డైవర్షన్ కు అవసరమైన చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీస్ అధికారులను ఆదేశించారు. వాలంటీర్ లకు ఫోటో గుర్తింపు కార్డులను అందజేసేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్, దేవాలయ అధికారులకు చెప్పారు. జోగినీలు, శివసత్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు ప్రత్యేక సమయాన్ని కేటాయించేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. 2 వ తేదీన నిర్వహించే అమ్మవారి రథోత్సవం సందర్భంగా ఎలాంటి ఆంక్షలు పెట్టొద్దని పోలీసు అధికారులను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశించారు. రథోత్సవం సందర్భంగా ఎలాంటి ఆటంకాలు కలగకుండా చెట్ల కొమ్మలను తొలగింపుకు చర్యలు తీసుకోవాలని హార్టికల్చర్ అధికారులను ఆదేశించారు. ఆలయ పరిసరాలలో 4 హెల్త్ క్యాంప్ లను ఏర్పాటు చేయడం తో పాటు అంబులెన్స్ లను అందుబాటులో ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ సాయిబాబా గౌడ్, కార్పొరేటర్ సరళ, జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకట్, ఆర్ అండ్ బి ఈఈ రవీంద్ర మోహన్, వాటర్ వర్క్స్CGM ప్రభు, ఆలయ సూపరింటెండెంట్ హైమావతి, ఎలెక్ట్రికల్ AD కిషోర్, స్ట్రీట్ లైట్ DE కిరణ్మయి, శానిటేషన్ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, SR నగర్ పి ఐ శ్రీనాథ్ రెడ్డి, జోగిని శ్యామల, బి ఆర్ ఎస్ అధ్యక్షుడు హన్మంతరావు, అశోక్ యాదవ్, కూతురు నర్సింహ, ప్రవీణ్ రెడ్డి, గోపిలాల్ చౌహాన్, పీయూష్ గుప్తా, బలరాం, ఉత్తమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత బస్ పాసులు ఇవ్వాలి

**పెంచిన బస్ పాస్ చార్జీలను వెంటనే తగ్గించాలి - ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు రాజు కుమార్ గౌడ్ ఉపాధ్యక్షుడు తేజ**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 13 తెలుగు వెలుగు** :వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బస్టాప్ లో నిరసన తెలియచేయడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు రాజుకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో బస్ పాస్ ఛార్జీలు 20 శాతం పెంచడం సరికాదు గతంలో 1150 రూపాయలు. ఉంటే ఇప్పుడు 1400 వందలకు పెంచింది రాష్ట్ర ప్రభుత్వం. జిల్లా లో మారు మూల ప్రాంతాలనుండి చదువుకోడానికి పేద విద్యార్థులు మండలాలకు అలాగే జిల్లా కేంద్రానికి వస్తుంటారు. ఇప్పటికే విద్యార్థులు బస్ పాస్ ఛార్జీలు కట్టలేక తల్లితండ్రుల పై ఒత్తిడి తెస్తుంది,బస్సు చార్జీలు తగించాల్సింది పోయి ప్రభుత్వం ఆర్ ట్రీసీ బస్ పాస్ చార్జీలను 20% పెంచడం సరికాదు అలాగే విద్యార్థుల పై ఒత్తిడి తీసుకురావడమే కాక విద్యార్థుల తల్లిదండ్రులు చెమట చిందించి పూట గడవక ఇబ్బంది పడుతూ విద్యార్థుల భవిష్యత్తు చదువు ఆ విద్య అందుకోవడానికి విద్యార్థులని విద్యార్థుల తల్లిదండ్రులు చెమటోడ్చి పనిచేస్తూ విద్యార్థులను చదువుల కోసం మండలాలలకి జిల్లా కేంద్రంలోనీ కళాశాలకు పంపడం జరుగుతుంది ఇట్లాంటి పరిస్థితులలో ఛార్జీల పెంపు నిర్ణయం సరికాదు . రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బస్ పాస్ చార్జీలను తగ్గించాలని, విద్యార్థులందరికీ ఉచిత బస్ పాసులు అందించాలని అదే విధంగా ప్రతి గ్రామానికి బస్సు




సౌకర్యం కల్పించి వాటిని సమయానికి అనుకూలంగా నడిపించాలని ఎస్ ఎఫ్ ఐ వికారాబాద్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది లేని యడల పెద్ద ఎత్తున్న జిల్లాలో బస్సు నడవకుండా ఉద్యమాలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు తేజ జిల్లా నాయకులు రెహాన్ సిద్దు,అభిషేక్,ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన నేర నాయ్య చట్టాలపై ప్రతి పోలీస్ అధికారికి సంపూర్ణ అవగాహన ఉండాలి

### జిల్లా ఎస్పీ కె నారాయణరెడ్డి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 13 తెలుగు వెలుగు** :నూతన నేర న్యాయ చట్టాలపై ప్రతి పోలీస్ అధికారికి సంపూర్ణ అవగాహన ఉండాలి జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి,ఐపీస్,డిజిపి కార్యాలయం వారి ఆదేశాల మేరకు, ఆన్లైన్/ఆఫ్లైన్ పద్దతిలో రాష్ట్రం లోని పోలీసు శాఖ వారికి తెలం గాణ రాష్ట్ర పోలీసు అకాడమీ వారి చే భారతీయ న్యాయ సంహి తలో కొత్త చేర్పులపై సున్నితత్వం అనే అంశంపై ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి,ఐపీస్, జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రం (డీటీసీ)లో వికారాబాద్ జిల్లా పోలీస్ అధికారుల కోసం ఆన్లైన్ లో ఏర్పాటు చేసిన ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, కొత్తగా ప్రవేశపెట్టిన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, మరియు భారతీయ సాక్ష్య అధినియం చట్టాలపై ప్రతి పోలీస్ అధికారికి పూర్తి అవగాహన ఉండాలని చెప్పారు. ఈ నూతన చట్టాలు దేశంలో నేర న్యాయ వ్యవస్థలో సమూలమైన మార్పులను,తీసుకువస్తాయని కావున వీటిని సమర్థవంతంగా అమలు చేయడానికి అధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా, ఈ కొత్త చట్టాల యొక్క ముఖ్య ఉద్దేశ్యం శిక్షించడం మాత్రమే కాదని, బాధితులకు సత్వర న్యాయం అందించడమేనని ఆయన స్పష్టం చేసారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, నేర విచారణ ప్రక్రియను వేగవంతం చేయడం మరియు పారదర్శకతను పెంచడం వంటి అంశాలపై అధికారులు దృష్టి సారించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో డిటిసి డిఎస్పి శ్రీనివాసులు,పరిగి డిఎస్పి శ్రీనివాస్, సిఐలు,ఎస్ఐ లు ,ఇతర సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# సమగ్ర అభివృద్ధి చేసే దిశగా "స్వర్ణాంధ్ర విజన్ 2047": ఎమ్మెల్యే నల్లమిల్లి

**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గాన్ని సమగ్ర అభివృద్ధి చేసే దిశగా సీఎం చంద్రబాబు స్వర్ణాంధ్ర విజన్ 2047 కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక కళ్యాణ మండపంలో "స్వర్ణాంధ్ర విజన్ 2047" లో భాగంగా విజన్ ప్లాన్ కు అధికారులు, మేధావులు, పారిశ్రామికవేత్తలు, నేతలతో ఎమ్మెల్యే నల్లమిల్లి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా విజన్ ప్లాంట్ తయారు చేసేందుకు పలువురి సూచనలు, అభిప్రాయాలు ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. అనపర్తి నియోజకవర్గ రహదారులు, డ్రైన్లు, బ్రిడ్జిలు, పరిశ్రమలు, టూరిజం అంశాలను ప్రస్తావించడం జరిగింది. పారిశ్రామికవేత్తలు నియోజకవర్గ అభివృద్ధికి, ప్రభుత్వానికి సహకరించాలని, సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా అనపర్తి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా నియోజకవర్గ విజన్ ప్లాన్ తయారీ కోసం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్, యువనేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి,మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను),నేత్ర వైద్యులు తేతలి సత్యనారాయణ రెడ్డి, అమ్మిరెడ్డి ఆయిల్స్ అధినేత సబ్బెళ్ళ అమ్మి రెడ్డి,పడాల సుబ్బారెడ్డి,ఇంకా పలువురు పారిశ్రామికవేత్తలు, ఎన్డీఏ నేతలు తదితరులు పాల్గొన్నారు.





## నిబంధనలకు విరుద్ధంగా

# విద్యాసంస్థల వ్యాపారం

**మున్సిపల్ కమిషనర్ కు వినతి**

**బుక్సలు, బ్యాగులు , యూనిఫాంలో అక్రమ విక్రయాలను అరికట్టండి**

**పిడిఎస్ యు చేవెళ్ల డివిజన్ కమిటీ డిమాండ్**




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 13 తెలుగు వెలుగు** :చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రైవేటు విద్యాసంస్థల బుక్స్, బ్యాగులు ,యూనిఫాం అక్రమ విక్రయాలను, విద్యా వ్యాపారని అరికట్టాలని దానితోపాటు ఎటువంటి ట్రేడింగ్ లైసెన్స్ ,లేకుండా సేట్టర్లో పెడుతూ నిబంధనలకు విరుద్ధంగా అధిక రేట్లకు నోటు పుస్తకాలు ,పుస్తకాలు అమ్మిస్తున్న ప్రైవేటు స్కూల్ యజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకొని షాప్స్ ను వెంటనే సీజ్ చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ( పిడిఎస్ యు ) తరపున మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ రావు కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కే . రాజేష్ మాట్లాడుతూ చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రైవేట్ విద్యా సంస్థలు ట్రేడింగ్ లైసెన్స్ లేకుండా ,ఒరిజినల్ బిల్స్ ఇవ్వకుండా నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంతో బుక్స్, యూనిఫామ్ షూస్, బ్యాగ్స్, స్టేషనరీ సామాన్లని... బయట సెటర్లో పెట్టి విద్యార్థులకు అధిక ధరలకు విక్రయిస్తున్నారు. తెలియజేయడం జరిగింది. వాటిని వెంటనే సీజ్ చేసి వాటికి సంబంధించిన పాఠశాలల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. లేనిపక్షంలో పిడిఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు చేవెళ్ల డివిజన్ ఉపాధ్యక్షుడు న్యాలట అశోక్, డివిజన్ ప్రధాన కార్యదర్శి బొజ్జి శ్రీకాంత్ ఉన్నారు.

## ధర్మ రక్షణ కోసం

# మహా యజ్ఞం..!

- భక్తిశ్రద్ధలతో లక్ష జపం - వైభవంగా శివపార్వతుల కళ్యాణం
- వేదమంత్రాలతో ఆలయ పరిసరాలు
- ఆహ్మదాబాద్ మృతులకు నివాళులు



**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి జూన్ 13:** ఝురాసంగం:లి విశ్వంలోని సకలప్రాణి కోటికి మృత్యు భయం తొలగి ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ సంగారెడ్డి జిల్లా ఝురాసంగం మండలంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో మృత్యు మహాయజ్ఞం భక్తిశ్రద్ధలతో కొనసాగింది. శుక్రవారం ఉదయం 10:45 గోపూజ, గణపతి పూజ, యాగశాల ప్రవేశం, 11 గంటలకు మృత్యుంజయ మహా యజ్ఞం ప్రారంభించారు. వైదిక పాఠశాల విద్యార్థులు, భక్తులు "ఓం త్రయంబకం యజామహే సుగంధిం పుష్టివర్ధనం ఉర్వారుకమివ బంధనాన్ మృత్యుర్మోక్షీయ మామృతాత్" అనే మంత్రాన్ని లక్ష సార్లు జపించారు. 12:55 నిమిషాలకు భక్తులు, అర్చకులు మృత్యుంజయ మహా యజ్ఞాన్ని పూర్ణాహుతి, మహా మంగళ హారతి నిర్వహించారు. ఆలయ పరిసరాలు అర్చకుల మంత్రోచ్చారణ నడుమ మృత్యుంజయ మహా యజ్ఞం అత్యంత వైభవంగా నిర్వహించారు. సాయంత్రం 5:15 నిమిషాలకు శివపార్వతుల ఉత్సవ మూర్తులకు కళ్యాణోత్సవం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను ఉత్సవ కమిటీ సభ్యులు సమర్పించారు. శివపార్వతులకు 21 రకాల పుష్పాలు, ఆరు రకాల పత్రాలతో స్వామివారికి సేవలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ 1008 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్, మహంత్ డాక్టర్. సిద్దేశ్వరానందగిరి మహరాజ్, హైదరాబాద్, జహీరాబాద్, నారాయణఖేడ్ కు చెందిన పలువురు భక్తులు యజ్ఞంలో పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులకు ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. గురువారం ఎయిర్ ఇండియా ప్రమాదంలో మృతి చెందిన మృతులకు భక్తులు, పీఠాధిపతులు నివాళు లర్పించారు.

# వీరశైవులారా కదిలి రండి

**భూత్పూర్ పరిధిలో శ్రీ మహాత్మా బసవేశ్వర జయంతి ఉత్సవాలు - హాజరుకానున్న జగద్గురువులు**




షాద్ నగర్ అసెంబ్లీ నుంచి భారీగా తరలి వెళ్ళనున్న వీరశైవులు. 16న జరగనున్న కార్యక్రమానికి పోస్టర్ విడుదల వీరశైవుల ఆరాధ్య దైవం.. ఆధ్యాత్మిక ప్రపంచానికి జగద్గురువు.. అత్యున్నత వ్యక్తిత్వాన్ని అరుణోదయపు వెలుగులా వ్యాపింపజేసిన శ్రీ మహాత్మ బసవేశ్వర జయంతి ఉత్సవాలు మహబూబ్ నగర్ జిల్లా పరిధిలోని భూత్పూర్ రోడ్డులో వాసవి కళ్యాణ మండపంలో ఈ నెల 16వ తేదీన ఉదయం 10 గంటలకు ప్రారంభం కానున్నాయి. దీనికి సంబంధించిన పోస్టర్ ను శుక్రవారం వీరశైవ సమాజం అధ్యక్షుడు బొబ్బిలి ప్రవీణ్ ఆధ్వ ర్యంలో పట్టణంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ భారీ ఎత్తున నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి ఉజ్జయిని జగద్గురు శ్రీ సిద్ధి లింగ రాజదే శిఖేంద్ర శివాచార్య మహాస్వామి, శ్రీశైలం జగద్గురు సిద్ధి రామ పండితారాధ్య, చంద్రశేఖర శివచార్య మహాస్వామి, మల్లికార్జున విశ్వరాజ శివాచార్య మహాస్వామి హాజరు కానున్నట్లు ఆయన వివరిం చారు. పెద్ద ఎత్తున జరిగే ఈ ఆధ్యాత్మిక ఉత్సవాలకు సకుటుంబ సమేతంగా వీరశైవులు హాజరు కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

**పోస్టర్ విడుదల..**

ఈ సందర్భంగా వీరశైవ సమాజం బసవేశ్వర జయంతి ఉత్సవాల పోస్టర్ ను శుక్రవారం విడుదల చేశారు. జిల్లా వీరశైవ సమాజం సభ్యులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ అగునూరు విశ్వం, పాలమూరు జిల్లా అధ్యక్షుడు ముక్త శ్రీశైలం, గౌరవ అధ్యక్షుడు అంగునూరు బసవేశ్వర్, అధ్యక్షుడు బొబ్బిలి ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి పట్వారి శ్రవణ్ కుమార్, పట్నం సంతోష్ కుమార్, సుంకు విశ్వం, మఠం రాజయ్య, సంగయ్య స్వామి, చాట్ల రమేష్, కిరణ్, ఫైనాన్స్ రాజు, కుమార్, గవయ్య, ప్రవీణ్, రాజేష్, గౌరీ శంకర్, వీరేశం తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# వేస్ట్ పేపర్‌లా మిగలొద్దు ప్లాస్టిక్ బాటిల్లా పారేయొద్దు

**- మీ పిల్లల చదివే మీ భవిష్యత్తు - చెత్త సేకరించే కార్మికులకు అవగాహన..**

**- వారి భవిష్యత్తు తీర్చిదిద్దేందుకు కృషి - డిస్టిక్ కన్స్యూమర్ కమిషనర్ మీడియేటర్ డి.గోపాల్ నారాయణ**

**- ప్రభుత్వ పాఠశాలల్లో వారి పిల్లలను చదివించేందుకు కృషి - ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి**

ఉదయాన్నే లేస్తారు.. ఓ సంచి భుజాన వేసుకుంటారు.. చెత్త కాగితాలు, ప్లాస్టిక్ బాటిల్లు ఏరుకుంటారు.. వాటిని అమ్మితే వచ్చిన సొమ్ముతో తమ పిల్లలను పోషించుకుంటారు.. ఇది కొందరి జీవితం.. చివరికి వీళ్ళ పిల్లలు కూడా చదువు సంధ్య లేకుండా తల్లిదండ్రులని అనుసరిస్తుంటారు.. ఈ దుర్గతి పోవాలని.. వారి పిల్లల జీవితాల్లో అక్షరపు వెలుగులు రావాలని ఓ అడుగు ముందుకు వేశాడు డిస్టిక్ కన్స్యూమర్ మీడియేటర్ డి. గోపాల్ నారాయణ. ఇందులో భాగంగా వారి పిల్లల చదువులపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చాలని కోరుతూ, ప్రభుత్వ పాఠశాలలలో నిరుపేద పిల్లలకు ఉండే సదుపాయాల గురించి వారికి తెలియజేశారు. విద్యార్థుల చదువుల కోసం ప్రభుత్వం ఉచితంగా వసతి గృహాలను ఏర్పాటు చేసిందని వివరించారు. వారికి ఉచిత భోజనం, పుస్తకాలు, యూనిఫామ్ వంటివి కూడా ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. విద్యార్థులు పరిశుభ్రతను పాటించాలని, వారి తల్లిదండ్రులు కూడా చెత్తచెదారాలు ఏరుకునేటప్పుడు మాస్కులు విధిగా ధరించాలని సూచించారు. ఇలాంటి నిరుపేదలకు చేయూతను అందించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

**వారిని గూటికి చేర్చండి..**

కాగితాలు ఏరుకుంటూ, ప్లాస్టిక్ బాటిళ్లు, సీసాలు సేకరించి అమ్ముకునే కుటుంబాలన్నీ ఊరి శివారులలో ప్రభుత్వ స్థలాలలో చిన్న చిన్న గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నారని గోపాల్ నారాయణ వివరించారు. వారికి సహృదయంతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే అంశాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు ఆయన వివరించారు. అదేవిధంగా వీరి ఆరోగ్యం కోసం వైద్య శిబిరాలు కూడా నిర్వహిం చాలని ప్రభుత్వాన్ని, ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వాహకులను



ఆయన కోరారు. నిత్యం చెత్తాచెదారాల మధ్య తిరిగే ఇలాంటి వారికి సీజన్ రోగాలు వ్యాపించే అవకాశం ఎక్కువగా ఉంటుందని, దానిని దృష్టిలో ఉంచుకొని వీరికి వైద్య సేవలు అందించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం పాఠశాలలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో విద్యార్థులను పాఠశాలల దిశగా నడిపించేందుకు ఈ మేరకు కృషి చేస్తున్న గోపాల్ నారాయణ అభినందనలు అందుకు ంటున్నారు

# ఇల్లు కట్టుకోవడానికి లబ్ధిదారునికి పూర్తి స్వేచ్ఛ

**- షాద్ నగర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్**

**- శ్రీరంగాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు ప్రారంభం**



కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల జాతర మొదలైందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు ప్రజలు ఆసక్తి చెబుతున్నారని షాద్ నగర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత సయ్యద్ సాదిక్ స్పష్టం చేశారు. కొందుర్గు మండలం శ్రీరంగాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు సంధ్య హాజరబేగం జంగమ్మ పుష్పమ్మ కృష్ణయ్య రవి జంగయ్య తదితర లబ్ధిదారులకు సంబంధించిన ఇళ్ళ నిర్మాణ పనులకు శుక్రవారం శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత సయ్యద్ సాదిక్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పేద, మధ్యతరగతి, అల్పాదాయ, మధ్య ఆదాయ, బలహీన వర్గాల కోసం గృహ నిర్మాణ కార్యక్రమాలు అమల్లో ఉన్నాయనీ అయితే పథకానికి ఎంతో సులువైన నిబంధనలు, విధివిధానాలతో ఎప్పటికప్పుడు ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోందని పేర్కొన్నారు. సామాన్యులకు తక్కువ ధరలో ఇళ్లు అందేలా పూర్తి స్వేచ్ఛను కల్పిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తూ ఇందిరమ్మ ఇళ్లను తీసుకువచ్చి నిరుపేదలకు సొంత ఇంటి కలలు సహకారం చేస్తుందని అన్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ జాతరతో పండగ వాతావరణం నెలకొందని అన్నారు. తమ నియోజకవర్గంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో అనేక గ్రామాల్లో నిజమైన నిరుపేద లబ్ధిదారులకు ఇల్లు మంజూరు అవుతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. ప్రజలు కాంగ్రెస్ వెంటనే ఉన్నారని గత పదివేల లో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేకపోయారని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చాక ప్రతి ఊరిలో పండగ కొనసాగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రీ రామ్, గ్రామస్తులు మహేందర్ రెడ్డి జంగయ్య గోపాల్ గౌడ్ బాలరాజ్ సురేష్ కాజా సోను ముజ్జు గంగయ్య అశోక్ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి వాకిటి శ్రీహరి భవిష్యత్తులో మరింత ఉన్నతస్థాయికి చేరుకోవాలి

**షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి - మంత్రి శ్రీహరిని సన్మానించిన మాజీ ఎమ్మెల్యే**

తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ఆకాంక్షించారు. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఇటీవలే రాష్ట్ర మంత్రివర్గంలో చేరి ప్రమాణ స్వీకారం చేసిన విషయం విదితమే. తాజాగా రాష్ట్రంలో నూతన మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన వాకిటి శ్రీహరికి క్రీడా, యువజన, మస్త్య, పశుసంవర్ధక, డెయిరీ శాఖలు కేటాయించడం హర్షించదగ్గ విషయమని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. 30 సంవత్సరాలుగా శ్రీహరి కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని ఉన్నందువల్ల సామాన్యమైన వ్యక్తి శ్రీహరికి మంత్రి పదవి రావడం మక్తల్ నియోజకవర్గంతో పాటు యావత్తు రాష్ట్రమంతా ప్రజలు సంతోషంతో ఉన్నారన్నారు. నూతనంగా మంత్రి పదవి చేపట్టినటువంటి వాకిటి శ్రీహరికి రాబోయే రోజుల్లో కేటాయించిన శాఖలలో పూర్తిస్థాయిలో అభివృద్ధి సాధించి మరింత ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ముదిరాజుల ముద్దుబిడ్డగా పేరుగాంచిన శ్రీహరికి సామాజిక న్యాయం దక్కిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో అందరికీ సమన్యాయం చేస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ వ్యక్తిగత కార్యదర్శి శ్రీధర్ గౌడ్ తదితరులు ఉన్నారు.



# జూన్ 15న నగర సంకీర్తన



**జహీరాబాద్, తెలుగు వెలుగు ప్రతినిధి జూన్ 13:** జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో జూన్ 15 న గడి మొహల్లా లోని హనుమాన్ మందిరంలో 159 వ నగర సంకీర్తన నిర్వహించనున్నట్లు ఆ సంస్థ ప్రతినిధి డాక్టర్ వినోద్ ప్రభు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 6 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమం లో హరేకృష్ణ మహామంత్ర జపం, ప్రభుపాదుల ప్రార్థన, శ్రీ కృష్ణ కీర్తనలతో శోభాయాత్ర, సంగారెడ్డి జిల్లా కంది హరేకృష్ణ టెంపుల్ ప్రతినిధి విభిషణ్ ప్రభు ద్వారా సత్సంగ ప్రవచనం చివరగా నర్సింహ హారతితో కార్యక్రమం ముగుస్తుందని ఆయన వివరించారు. భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరించి సంకీర్తన లో పాల్గొని దిగ్విజయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## తిరుమల తిరుపతి దేవస్థానం వారి హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో జానంపేట ఆంజనేయ స్వామీ దేవాలయంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు



రంగారెడ్డిజిల్లా ఫరూక్ నగర్ మండలం జానంపేట ఆంజనేయ స్వామి దేవాలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం వారి హిందూ ధర్మప్రచార పరిషత్ మహబూబ్ నగర్ ఇంచార్జ్ రామాచారి ఆధ్వర్యంలో నాలుగు రోజుల కార్యక్ర మాల్లో భాగంగా శుక్రవారం కుంకుమార్చన కార్యక్రమం పెద్దఎత్తున నిర్వహించారు. నాలుగు రోజుల పాటు రామాయణం మహాభారతం భగవద్గీత కుంకుమార్చన కార్యక్రమం మరియు ఉపన్యాసం మరియు జానంపేట ఆంజనేయస్వామి భజనమండలి మరియు బ్రహ్మంగారి భజనమండలి వారిచే భజన కీర్తనలు నిర్వహించడం జరిగింది. ఈయొక్క కార్యక్రమంలో స్త్రీలు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కానుగు అంతయ్య, నక్క నర్సింహులు, నర్సింహ అయ్యగారు మరియు జంగం మల్లేశ్ , భూషం శ్రీను, గుళ్లపల్లి జగన్ , భూషం శ్రీను , కొండే గోపాల్, నందిగామ శ్రీను, వీరాచారి, జుట్టు బాలరాజ్, చెట్ల జంగయ్య తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## షాద్ నగర్ నియోజకవర్గం బిజెపి ఎస్టీ మోర్చా ఇంచార్జిగా మోహన్ సింగ్ నియామకం



వికసిత్ భారత్ అమృత్ కాల్ మరియు శ్రీ నరేంద్రమోదీ 11 సంవత్సరాల ప్రభుత్వ పాలన అవగాహన సదస్సులకై బిజెపి రాష్ట్ర శాఖ అసెంబ్లీ వారిగా బిజెపి ఎస్టీ మోర్చా ఇంచార్జిలను నియమించడం జరిగింది. అందులో భాగంగానే షాద్ నగర్ నియోజకవర్గం ఎస్టీ మోర్చా ఇంచార్జిగా విస్లావత్ మోహన్ సింగ్ గారిని నియమించడం జరిగింది. మోహన్ సింగ్ మాట్లాడుతూ నా పై నమ్మకం ఉంచి నాకు ఈ బాధ్యత ఇచ్చిన ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కళ్యాణ్ నాయక్ గారికి, బిజెపి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ గారికి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి గారికి, నెల్లి శ్రీవర్ధన్ రెడ్డికి, అందె బాబయ్య గారికి ధన్యవాదములు తెలపడం జరిగింది.

## షాద్ నగర్ లో పలువురిని పరామర్శించిన ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి



విలేకరులను సంజయ్, సిటీ రాకేష్, మాజీ ఎంపిటిసిలను ఇతర నాయకులను పరామర్శించిన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి షాద్ నగర్ పట్టణంలో పలువురు బాధితులను మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. షాద్ నగర్ పట్టణంలో గత కొన్ని రోజుల క్రితం ద్విచక్ర వాహనముపై ప్రయానిస్తున్న సందర్బంలో రోడ్డు ప్రమాదానికి గురైన ఆంధ్రజ్యోతి విలేకరి సంజయ్, విట్యాల మాజీ ఎంపీటిసి దేవి అన్యనాయక్, రియల్ ఎస్టేట్ షాద్ నగర్ అధ్యక్షుడు రాజు గౌడ్ లను వారి వద్దకు వెల్లి వారి యొక్క ఆరోగ్య పరిస్థితిని ఆరాతీసి వారికి మనోధైర్యాని కల్పించి వైద్యుని యొక్క సూచనలు పాటిస్తూ ఆరోగ్యాని జాగ్రత్తగా చూసుకోవాలనీ మనోధైర్యాని కల్పించారు. అలాగే సిటీ కేబుల్ రాకేష్ తండ్రి అకాల మరణం పట్ల మరియు పట్టణంలోని విజయనగర్ కాలనీలోని చెన్నారెడ్డి తల్లిగారి అకాల మరణం పట్ల వారి ఇంట్టికి వెల్లి మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని వారి మరణం పట్ల విచారం వ్యక్తం చేస్తూ వారిని పరామర్శించారు. ఎమ్మెల్సి నవీన్ రెడ్డితో పాటు మాజీ కౌన్సిలర్స్ బీఆర్ఎస్ నాయకులు ఈశ్వర్ రాజు, బిఎస్ సుధీర్, రఘునాథ్ యాదవ్, నరేష్, దినేష్ సాగర్, అజ్జు,అష భూమ్,సుధీర్, మధు రాజు తదితరులు పరామర్శించారు.

# పుస్తకాలే మన అభివృద్ధి పునాదులు

## షాద్ నగర్ ఎమ్మెల్యే “వీర్లపల్లి శంకర్”



గ్రంథాలయానికి ఎమ్మెల్యే చేతులు మీదుగా రూ. 25 వేల విలువైన పుస్తకాల వితరణ ఎమ్మెల్యే శంకర్ కు ధన్యవాదాలు తెలిపిన గ్రంథాలయ కమిటీ చైర్మన్ లయన్ మదన్మోహన్ రెడ్డి మంచి పుస్తకాలు మన ఆలోచన పరిధిని పెంచుతాయనీ మంచి ఆలోచనలు కలిగిస్తాయనీ మంచి ఆలోచనలు సమాజంపై మంచి ప్రభావాన్ని చూపుతాయనీ షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో గ్రేడ్ వన్ గ్రంథాలయ శాఖకు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్వయంగా రూ. 25 వేల విలువైన అవసరమైన పుస్తకాలను గ్రంథాలయానికి ఉచితంగా అందజేశారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ లయన్ మదన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కాంగ్రెస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు కే చెన్నయ్య, రాష్ట్ర గిరిజన విభాగం కోఆర్డినేటర్ రఘునాయక్, గ్రంథాల అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రపంచాన్ని శాసిస్తున్న అభివృద్ధి చెందిన దేశాల్లో పుస్తక పఠనం చేసేవారి సంఖ్య ఎక్కువనీ పఠనం వల్ల ఒత్తిడి దరి చేరదని, ఆయుష్షు పెరుగుతుందని పరిశోధనల్లో తేలిందన్నారు. కానీ నేటి యువత, విద్యార్థులు స్మార్ట్ ఫోన్ మాయలో పడి పుస్తక పఠనాన్ని అటకెక్కిస్తోందనీ కానీ పుస్తకాలు జ్ఞాన ప్రదాతలని, నిజమైన నేస్తాలని తెలుసుకోవాలన్నారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్ మాట్లాడుతూ.. పుస్తకాలు చదివే అలవాటున్న వాళ్లలో సామాజిక స్పృహ మెండుగా ఉంటుందనీ పుస్తక పఠనం వల్ల పద సంపద పెరుగుతుందని ప్రముఖ రచయితల అభిప్రాయం అన్నారు. పఠనం వల్ల జ్ఞాపక శక్తి కూడా పెరుగుతుందనీ మెదడు చురుగ్గా పని చేయాలని కోరుకుంటే పుస్తకాలతో స్నేహం చేయాలన్నారు. గ్రంథాలయ చైర్మన్ మదన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రంథాలయ అభివృద్ధి కోసం 25 వేల విలువైన పుస్తకాలు ఉచితంగా ఎమ్మెల్యే సొంతంగా అందజేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రపంచంలో అద్భుతాలు చేసిన వారంతా దాదాపు పుస్తకాల ప్రేమికులేనని చరిత్రలో విజయాలు సాధించిన వారంతా పుస్తకాల ప్రియులేనని అన్నారు. సంపన్నుడైన నిరక్షస్యుడి కంటే చదువుకున్న పేదవాడు గొప్పవాడని పెద్దలు చెప్తారనీ జ్ఞానాన్ని ఆర్జించడం వ్యక్తి విధి అని తెలిపారు. గ్రంథాల అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి క్యూసెట్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. జ్ఞానాన్ని సముపార్జించాలంటే పుస్తకాలు చదవాలనీ పుస్తకాలు, మేగజైన్లు, దిన పత్రికలు ఇలా జ్ఞానాన్ని అందించే అన్నింటిని చదవడం అలవాటు చేసుకోవాలనీ పఠనానికి నిజమైన అర్థం అదే అని మంచి పుస్తకాలనే ఎంపిక చేసుకుని చదవాలనీ మన విజ్ఞానాన్ని పెంచే, నైతికతను ఇనుమడింపజేసే పుస్తకాలను చదవాలన్నారు. నవలలు, కథల పుస్తకాలు, చరిత్ర గ్రంథాలు, శాస్త్ర పరిశోధనలు, జీవిత చరిత్రలు ఇలా వివిధ అంశాలకు సంబంధించిన పుస్తకాలను తరచూ చదవాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ లయన్ మదన్మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి క్యుసెట్ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు నక్క బాలరాజ్, వీరేశం, కోశాధికారి రవి గౌడ్, సహాయ కోశాధికారి కత్తి చంద్రశేఖర అప్ప, జాయింట్ సెక్రటరీ చంద్రశేఖర్, డైరెక్టర్లు శివరాములు యాదవ్, ఆలోని పల్లి రాజు, రవి నాయక్, జుట్టు అనిల్, కృష్ణారెడ్డి, అనిల్ యాదవ్, సింగపాగ అనిల్ తదితరులు పాల్గొన్నారు..

# విధేయత.. సామాజిక సమీకరణాలకు పట్టం

### కొత్తూరు మాజీ ఎంపీపీ సీనియర్ కాంగ్రెస్ నేత శివ శంకర్ గౌడ్ - మంత్రి వాకిటి శ్రీహరిని సన్మానించిన శివశంకర్ గౌడ్



వాకిటి శ్రీహరి విద్యార్థి దశలో యూత్ కాంగ్రెస్లో చేరినప్పటి నుంచి ఆ పార్టీలోనే కొనసాగారనీ సుదీర్ఘకాలంగా పార్టీకి విధేయుడిగా ముద్రపడిన ఆయనకు సామాజిక సమీకరణాలు తోడై ఆయన సేవలకు మంత్రి పదవి దక్కిందని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూరు మండల మాజీ ఎంపీపీ సీనియర్ కాంగ్రెస్ నేత మంచనపల్లి శివశంకర్ గౌడ్ ప్రశంసించారు. శుక్రవారం మంత్రి వాకిటి శ్రీహరిని రాజధానిలో కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు. నూతన మంత్రి పదవిని చేపట్టినందుకు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో మంచి సాన్నిహిత్యం ఉందనీ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రను మక్తల్ నియోజకవర్గంలో విజయవంతం చేసి ప్రశంసలు పొందారన్నారు. దీంతో పాటు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన క్రమంలో మంత్రివర్గంలో బీసీలకు, అందులోనూ ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వారికి చోటు కల్పించాలన్న డిమాండ్ ఉండటం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులు పుష్కలంగా అందించడం జరిగిందన్నారు. లోక్సభ ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ సైతం ముదిరాజ్ కు మంత్రి పదవి ఇవ్వనున్నట్లు హామీ ఇచ్చారనీ రాష్ట్రవ్యాప్తంగా గెలిచిన ఎమ్మెల్యేలలో ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే శ్రీహరి ఒక్కరే కాగా.. విధేయత, సామాజిక సమీకరణాలు ఆయనకు కలిసి వచ్చాయని.. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని శివ శంకర్ గౌడ్ అభినందించారు. వాకిటి శ్రీహరికి మంత్రి పదవి దక్కడం తనకు ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఆయన తనకు ఒక మంచి మిత్రులని పేర్కొన్నారు..

# తొలగించిన 26 కులాలను బిసి జాబితాలో చేర్చాలనీ

## వినతి పత్రం అందజేసిన జనసేన నేత కొమ్మారెడ్డి ప్రేమ కుమార్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఖైరతాబాద్ లొ గల బిసి కమిషనర్ ఆఫీస్ లో కమిషనర్ ని కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ జాబితా నుండి తొలగించిన 26 కులాల వారిని తిరిగి బీసీ జాబితాలో చేర్చవలసిందిగా బీసీ కమిషనర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయవలసిందిగా కోరుతూ కూకట్పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ 14.08.2014 జి ఓ ఎం ఎస్ నంబర్ 3 ద్వారా గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 26 కులాలను బీసీ జాబితాలో నుండి తొలగించడం జరిగిందన్నారు. ఈ 26 కులాల వారు ఆర్థికంగా వెనుకబడిన వారు వీరిలో ఆటో రిక్షా కార్మికులుగ ,హమాలిలుగ, నిర్మాణ రంగ కార్మికులుగ,వీధి వ్యాపారులుగ వివిధ వృత్తులతో జీవనం సాగిస్తున్నారని , బీసీ జాబితా నుండి తొలగించడం వల్ల వీరికి ఆర్థిక ఉపాధి, ఉద్యోగాలు ,పిల్లలకు విద్యా అవకాశాలు కోల్పోయి గత 11వ సంవత్సరాలుగా వీరికి అన్యాయం జరిగిందని వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రస్తుతం 26 కులాలు వారు నిస్సహాయులై దయనీయ స్థితిలో ఉన్నారని , కావున వీరిని తిరిగి బిసి కులాల జాబితాలో చేర్చవలసిందిగా బీసీ కమిషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసి న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ తరఫున కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, ఎన్.నాగేంద్ర, కలిగినీడి ప్రసాద్, అడబాల షణ్ముఖ, పోలిబోయిన శ్రీనివాస్, మాధవ్ పులగం సుబ్బు, పుష్పలత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పనిచేసే వారికి ప్రత్యేక గుర్తింపు

## టిపిసిసి ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారిని కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుందని వారిని తగిన విధంగా గౌరవిస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం కూకట్పల్లి నియోజకవర్గానికి సంబంధించి 35 మందితో ఇందిరమ్మ కమిటీలను రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రకటించారు. కూకట్పల్లిలోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి పార్టీలో తగిన గుర్తింపు గౌరవం ఉంటుందన్నారు. త్వరలో డివిజన్ నియోజకవర్గం జిల్లాస్థాయి కమిటీలు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ఈ కమిటీల్లో సీనియార్టీకి సిన్సియార్టీ కి ప్రాధాన్యమిచ్చి పదవులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరికి అవకాశాలు వస్తాయని ఎవరు నిరుత్సాహపడవద్దన్నారు. అనంతరం గురువారం జరిగిన విమాన దుర్ఘటనలో ప్రణాళి కోల్పోయిన మృతులకు మౌనం పాటించి నివాళు లర్పించారు. మూడు నెలల క్రితం జరిగిన యాక్సిడెంట్ లో తీవ్రంగా గాయపడి కోలుకున్న పార్టీ కార్యకర్త బాబ్జి కి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రిలీజ్ అయిన లక్ష 75 వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, ఏ బి బ్లాక్ అధ్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి, తూమువేణు, కుక్కల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## కూకట్పల్లి బార్ అసోసియేషన్ క్యాంటీన్ నూతన భవనం నిర్మాణం కోసం 25 లక్షలు ఎంపీ నిధుల నుంచి మంజూరు.





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి కోర్టు బార్ అసోసియేషన్ మెంబర్స్ న్యాయవాది చేదురుపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ ని కలిసి కూకట్పల్లి కోర్టులో క్యాంటీన్ నూతన భవనం నిర్మాణం కొరకు కావలసిన 50 లక్షల రూపాయల వ్యయంఎంపీ నిధుల కింద మంజూరు చేయమని అడగగా, తక్షణమే ఎంపీ ఈటెల వెంటనే స్పందించి 25 లక్షల రూపాయలు మంజూరు చేశారు. బార్ అసోసియేషన్ సభ్యుల సమస్యకు స్పందించిన ఈటెలకి అదేవిధంగా, బిజెపి రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి బాలసోసియేషన్ సభ్యులు ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

## మైనార్టీల సంక్షేమ మే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ నిరంతరం పాటుపడుతుంది

### టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కాంగ్రెస్ పార్టీ మైనార్టీలకు, పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలోని ముస్లిం మైనార్టీ సోదరిమణులు సుమారు 200 మందికి కుట్టు మిషన్లు లబ్ధిదారులకు శుక్రవారం బండి రమేష్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన మీద నమ్మకం ఉంచి తనను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి, సోనియా గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలకు నియోజకవర్గ ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబుకి తన రాజకీయ గురువు తుమ్మల నాగేశ్వరరావుకి ముందుగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంతమంది కాంగ్రెస్ పార్టీ అధినాయకలతో తన మీద ఉంచిన నమ్మకాన్ని అమలు చేయాలని నిరంతరం ప్రజల్లో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిన గత 18 నెలలుగా రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి అహర్నిశలు పనిచేస్తున్నారని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలతోపాటు, పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. ఇందులో ప్రధానమైనది సన్న బియ్యం పంపిణీ కార్యక్రమ%శీ% అనీ మూడు నెలల రేషన్ ను ఒకేసారి ముందుగా ఇవ్వడాన్ని తెలంగాణ ప్రజలందరూ హర్షిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, పట్లోళ్ల నాగిరెడ్డి, వేణు, డివిజన్ ప్రెసిడెంట్స్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్స్, మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి జగదీష్ గౌడ్ కి అభినందనలు వెల్లువ



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు వి. జగదీశ్వర్ గౌడ్ ని పలువురు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆస్కాని వెంకటస్వామి సాగర్, కుమారస్వామి, డాన్ వెంకట్, చందు సాగర్ తదితరులు శుక్రవారం జగదీష్ గౌడ్ను కలిసి శాలువా కప్పి పూలబొకే అందజేసి అభినందనలు తెలియజేశారు.

## వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ నందు డ్రైన్స్ ఔట్ లేట్ సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చిన శాసనసభ్యులు సుధీర్ రెడ్డి

**ఎల్బీనగర్,13 జూన్**

ఎల్.బి.నగర్ శాసనసభ్యులు శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ నందు డ్రైన్స్ ఔట్ లేట్ సమస్యల గురించి నాయకులు,కాలనీవాసులచే పర్యటించారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ ఇట్టి ప్రశాంత్ నగర్ కాలనీ నందు సుధీర్ రెడ్డి చొరవతో అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేయించుకోవడం జరిగింది అని గుర్తు చేశారు.కేవలం ఒక రోడ్డు నందు ఎత్తుపల్లాలు సరిలేకపోవడంతో డ్రైన్స్ ఔట్ లేట్ లేక చిన్నపాటి వర్షానికి వర్షపునీరు నిల్చుండడం జరుగుతుంది అని గుర్తు చేశారు.కావున అట్టి డ్రైన్స్ సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు.దానిలో భాగంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఇట్టి రోడ్డు వెనుక ఒక ప్రైవేటు స్థలం ఉన్న నేపథ్యంలో అట్టి స్థల యజమానులను పిలిపించి నూతన డ్రైన్స్ నిర్మాణ పనులకు వారిని ఒప్పించి తగు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.దానికి కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు.ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి,డివిజన్ భారస అధ్యక్షులు చింతల



రవికుమార్,మిట్ట రామ్మోహన్ కాలనీవాసులు బాలజీనాథ్,కరుణాకర్ రెడ్డి,గోపాల్ రెడ్డి,యుగంధర్ రెడ్డి,పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అన్ని అనుమతులతోనే ఢీ.పిఎస్

**అధునాతన సాంకేతిక పరిజ్ఞానం. అన్ని వసతులతో ప్రభుత్వా అనుమతులు**

**ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఈక్వేషన్ ఢిల్లీ పబ్లిక్ సెకండరీ ఎడ్యుకేషన్.... సొసైటీ**

**చిల్లర రాజకీయాలతో విద్య వ్యవస్థపై లేనిపోని ఆరోపణలు**

**చైర్మన్ విద్యాసాగర్ రెడ్డి**







**మహబూబాబాద్, జూన్ 13**

విద్య హక్కు చట్టం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అన్ని వసతులతో కూడిన ప్రభుత్వాఅను మతులు తీసుకున్నకే ఢిల్లీ పబ్లిక్ సెకండరీ ఎడ్యుకేషన్ ఫ్రాంచెజ్ ఇవ్వడం జరిగిందని కొందరు లేనిపోని కట్టు కథలు చెబుతూ డబ్బులు గుంజడం కోసం మా ఎడ్యుకేషన్స్ సొసైటీ పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఢిల్లీ సెకండరీ ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ విద్యాసాగర్ రెడ్డి అన్నారు శుక్రవారం తొవ్వ ప్రతినిధితో ప్రత్యేకంగా భేటీ అయి ఇటీవల స్కూల్ పై వచ్చిన ఆరోపణలు ఖండిస్తూ వివరాలు వెల్లడించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీ పబ్లిక్ సెకండరీ ఎడ్యుకేషన్ సొసైటీ అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో కూడినదని ఆ సంస్థ ఫ్రాంచెస్ ఇవ్వడం అంటే అన్ని అనుమతులు విద్య చట్టం లో ఉన్న ప్రమాణాలతో వసతులు చూపిస్తేనే ఇస్తుందని రాష్ట్రంలో కూడా సెకండరీ విద్యాధికారులు అనుమతులు ఉంటేనే పాఠశాల ప్రారంభానికి సముకత వ్యక్తం చేశారని గుర్తు చేశారు ఇక జిల్లాలో మా స్కూల్ అనుమతులు ఉన్న కొంతమంది ఇది ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కాదు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పేరుతో మోసం చేస్తున్నారని లేనిపోని ఆరోపణలు చేస్తూ విద్యార్థులను వారి తల్లిదండ్రులను భయాందోళనలకు గురి చేస్తున్నారని ఢిల్లీ పబ్లిక్ సెకండరీ ఎడ్యుకేషన్ సొసైటీ అనుమతి పత్రాలు చూసుకోవాలని అన్నారు. జిల్లాలో కొంతమంది వ్యక్తులు మా విద్య సంస్థ పై



DELHI PUBLIC SECONDARY EDUCATION

Ref - 00350-NE-2025/ 2025- 2026/ 012

Date - 27/05/2025

To Whomsoever It May Concern

డబ్బులు గుంజడానికి ఏదో ఒక ఆరోపణ చేస్తూ తమ పాఠశాల రెమ్యూనరేషన్ దెబ్బతీయాలని చూస్తున్నారని. దీనిపై మేము త్వరలో కఠిన చర్యలకు ముందుకు పోతామని హెచ్చరించారు. మా సొసైటీ హెడ్ ఆఫీస్ ఢిల్లీ వారి దృష్టిలో ఈ అంశం కూడా ఉందని తగిన చర్యలకు ఆరోపణలు చేసే వారు మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. పాఠశాల ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించుకున్నామని.. ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్య కంటే ఈక్వేషన్ ఢిల్లీ పబ్లిక్ సెకండరీ ఎడ్యుకేషన్ సొసైటీ విద్య అంతర్జాతీయ ప్రామాణిక విద్య ప్రమాణాలను అందిస్తుందని గుర్తు చేశారు. ఎవరెన్ని ఆరోపణలు చేసిన అన్నిటికీ ఆధారాలతో నిరూపించడానికి మా పాఠశాల యాజమాన్యం సిద్ధంగా ఉందని ప్రజలు గమనించాలన్న అన్నారు.

## ప్రభుత్వ పాఠశాల కళాశాలపరిశీలించిన ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్రావు

**మహబూబాబాద్, జూన్ 13**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఉన్నతపాఠశాలను సందర్శించి విద్యార్థుల భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా వివిధ నూతన భవన సముదాయాలు నిర్మించనున్న నేపథ్యంలో. ఏర్పాట్లను పరిశీలించి పలు అంశాలపై సూచనలను చేసిన..ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు ఈ సందర్భంగా కళాశాల పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఇంజనీరింగ్ అధికారులతో ఎమ్మెల్సీ రవీందర్ రావు సమీక్ష సమావేశం నిర్వహించి విద్యార్థుల విద్యా అవసరాలు కనుగుణంగా రాబోయే రోజులలో అమోఘమైన ఒక పెద్ద కళాశాల సముదాయాన్ని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా తెలియచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కళాశాలఎంతో పురాతన వైభవం కలిగిన మహబూబాద్ నడిబొడ్డున ఉన్న కళాశాల అని విద్యార్థుల విద్య అవసరాలకు అనుగుణంగా రాబోయే రోజులలో వినూతన రీతిలో ఒక కొత్త కళాశాల భవనాలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని ఈ పాఠశాల కళాశాల అభివృద్ధి సహకరించాలని ఉన్నారు కార్యక్రమంలో అందరి సహాయ సహకారాలు కూడా తీసుకొని ముందుకు పోతామని తెలియజేశారు.ఈకార్యక్రమంలో మున్సిపల్



మాజీ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న,బిటిఆర్ఎస్ నాయకులు ముత్యం వెంకన్న చిట్యాల జనార్ధన్ జారిపోతుల వెంకన్న మార్నేని రఘు ఎడ్ల వేణు మంగళంపల్లి కన్నా అంబరీష మదత వెంకన్న మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల కోసం హైరానా పడవద్దు

**- గృహము లేని ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు, - ముగ్గులు పోసి ఇండ్లు నిర్మించుకోండి,**

**- బేస్ మట్టం కాగానే మొదటి బిల్లు, - గ్రామ పార్టీ అధ్యక్షులు దొంగల జనార్దన్ రెడ్డి,**

**కురవి జూన్ 13**

కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో గూడు లని ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఇవ్వటం జరుగుతుందని ఇల్లు లేని లబ్ధిదారులు హైరానా పడవద్దని గ్రామ పార్టీ అధ్యక్షులు దొంగల జనార్దన్ రెడ్డి. అన్నారు. శుక్రవారం మండలంలోని అయ్యగారి పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన వారు ముగ్గులు పోసుకుంటే, గ్రామ పార్టీ కార్యదర్శి జక్కుల నాగన్న, మండల నాయకులు తవణం సుఖేందర్ రెడ్డి, లతో కలిసి ఇండ్లకు శంకుస్థాపన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని కొబ్బరికాయలు కొట్టి ఇండ్లు కట్టుకునే వారికి శుభాకాంక్షలు తెలిపారు. త్వరగా ఇల్లు కట్టుకోండి వెంట వెంటనే బిల్లులు వస్తాయి అని అన్నారు. మొదటి విడుదల వచ్చిన వారందరూ ఇల్లు నిర్మించుకుంటే రెండవ దశలో మిగతా వారికి ఇండ్లు వస్తాయని తెలిపారు. ఇప్పుడు డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ హోదా పెరిగింది, డిప్యూటీ స్పీకర్ అయ్యిండు, ఎక్కువ ఇండ్లు కూడా వస్తాయి కొరవి మండలం అభివృద్ధి చెందిందుకు మరిన్ని అవకాశాలు వస్తాయని ఆయన అన్నారు. మొదటగా గ్రామీణ ప్రాంతాల్లో తండాల్లో సిసి రోడ్లు పూర్తిస్థాయిలో నిర్మించిన తర్వాత లింక్ రోడ్లు నిర్మాణానికి శ్రీకారం చుట్టి అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాము. మండల నాయకులు వేమిశెట్టి ప్రసాద్. అర్చకులు శ్రీపాద పూర్ణాచార్యులు. ఎస్కే మహమ్మద్ పాషా. చిట్టెపురడ్డి రాంరెడ్డి. బొల్లు వెంకన్న. బుడేగ రవీందర్. బజ్జూరి చైతన్య రెడ్డి. కడారు వీరన్న. బుడిగ రమేష్. జిన్నే రమణ. బుర్ర బిచ్చం. చీపతి ఉపేందర్. పొన్నెబోయిన లచ్చినారి. గృహ నిర్మాన వాసులు తదితరులు పాల్గొన్నారు.



## సుప్రీం కోర్టు జడ్జీ పేరు చెప్పి డబ్బులు వసూలు చేస్తున్న సైబర్ నేరగాళ్లు

**ఎల్బీనగర్,13 జూన్**



వివరాల్లోకి వెళితే ఏకంగా నకిలీ కోర్టు సృష్టించి, వీడియో కాల్ లో నకిలీ జడ్జిని చూపించి రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ వద్ద రూ.కోటి 50 లక్షలు వసూలు చేసిన సైబర్ నేరగాళ్లు. హైదరాబాద్ -వనస్థలిపురంలో నివాసం ఉంటున్న రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ కు, ఒక కేసులో తన పేరు వచ్చిందని, కేసు సుప్రీం కోర్టు జడ్జి స్వయంగా విచారిస్తున్నారని సందేశమిచ్చిన సైబర్ నేరగాళ్లు. జడ్జీ నుండి వీడియో కాల్ వస్తుందని, మర్యాదగా వ్యవహరించాలని సూచించిన సైబర్ నేరగాళ్లు.కొద్దిసేపటికి జడ్జీ నుండి వీడియో కాల్ రావడంతో మర్యాద పూర్వకంగా మాట్లాడిన రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్.తన పేరు ఒక పెద్ద కేసులో ఉందని, అరెస్టు చేయాల్సి వస్తుందని ఇంజనీర్ ను బెదిరించిన నకిలీ జడ్జీ.కేసు విషయంలో సుప్రీం కోర్టుకు డబ్బులు చెల్లించాల్సి ఉంటుందని, కేసు ముగిసాక తిరిగి తన అకౌంట్లో పడిపోతా యని చెప్పడంతో,రూ. 1 కోటి 50 లక్షలు డిపాజిట్ చేసిన మాజీ ఇంజ నీర్. ఎన్ని రోజులు గడిచినా డబ్బులు వెనక్కి రాకపోవడంతో, మోసపో యానని గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేసిన రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్.

## ఎంఐఎం ఎమ్మెల్యేపై తిరగబడి దాడి చేసిన స్థానికులు

**ఎల్బీనగర్,13 జూన్**



నాలా సమస్య పరిష్కరిస్తానంటూ కాలయాపన చేస్తున్నాడని ఎమ్మెల్యేను నిలదీసి, అడ్డొచ్చిన ఎమ్మెల్యే అనుచరులను చితకబాదిన స్థానికులు. హైదరాబాద్ - యాకుత్‌పుర పరిధిలో నాలా సమస్యను పరిష్కరించాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదని నాంపల్లి ఎంఐఎం ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్‌ను నిలదీసిన స్థానికులు. వానాకాలం వచ్చినా కూడా నాలా పనులు చేయడంలేదని, ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసిన స్థానికులు.వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన ఎమ్మెల్యే అనుచరులను చితక బాదిన స్థానికులు.

## ఘనంగా యువజన కాంగ్రెస్ నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ నరేందర్ జన్మదిన వేడుకలు

**నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ**



**బయ్యారం, జూన్ 13.**

బయ్యారం మండలానికి చెందిన ఇల్లందు నియోజక వర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకుపల్లి నరేందర్ జన్మదినాన్ని పురస్కరించుకుని బయ్యారం మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు మంద నాగరాజు, చెరుకుపల్లి నాగమణి - నర్సయ్య దంపతుల ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు చెందిన మీసాల బుజ్జి గౌరమ్మ,బాల్యం చంద్రమ్మ,బచ్చలి సునీత,పొదిల్ల మానస లకు నిత్యావసర సరుకులతో పాటు,25 కేజీల రైస్, కూరగాయలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి- కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ యువజన కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటపతి,బరిగెల ఉపేందర్,అలెక్స్, ప్రశాంత్,నాగరాజు,అనిల్, రాకేష్,అశోక్,గోపి, గణేష్, ముని, నవీన్,గణేష్,నవీన్,అఖిల్,సందీప్, సాయి కుమార్,నవీన్, కృష్ణ, గణేష్, చంటి,సాయి,ప్రనీష్,మున్నా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

**వ్యవసాయ అధికారి రాంజీ, ఎస్ఐ తిరుపతి**

**బయ్యారం 13**



ప్రభుత్వ నియమ నిబంధనలు పాటిస్తు ఎరువుల దుకాణాలు నిర్వహించుకోవాలని, నిబంధ నలు అతిక్రమిస్తే కఠినచర్యలు తీసుకుంటా మని మండల వ్యవసాయ అధికారి రాంజీ హెచ్చరించారు.శుక్రవారం మండల వ్యవసాయ అధికారి రాంజీ, ఎస్సై తిరుపతితో కలిసి కొత్త పేట-గంధంపల్లి గ్రోమోర్, శ్రీ దివ్య విత్తన,ఫెర్టిలైజర్స్ దుకాణాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టాక్ రిజిష్టర్లను, ఇన్వాయిస్లు, రిజిస్ట్రేషన్ పత్రాలను, లైసెన్స్ పత్రాలను, స్టాక్ వివరాలను, స్టాక్ బోర్డు, గోదాంలను క్షుణ్ణంగా తనిఖీ చేసి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రభుత్వ అనుమతి లేని బిటి3 ప్రతిరకం విత్తనాలను షాపులో నిల్వచూపిన, రైతులకు అమ్మచూపిన కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు విత్తనాలు అమ్మితే బిల్లు తప్పనిసరిగా ఇవ్వాలని బిల్లుపై రైతు సంతకం తప్పనిసరి అని, స్టాక్ బోర్డ్ రైతుకు కనిపించే విధంగా షాపులో అమర్చాలని, స్టాక్ బోర్డుపై ఉన్న స్టాక్ రిజిష్టర్ లో సరిపడేలా ఉండాలన్నారు. గడువుదాటిన విత్తనాలను రైతుకు అమ్మజూపితే లైసెన్స్ లను రద్దు చేస్తామని, ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు.

# సుందరగిరిలో సామూహిక అక్షరాభ్యాసం

**నూతనంగా చేరిన పిల్లలకు ఘనంగా స్వాగతం పలికిన ఉపాధ్యాయులు**

**ప్రభుత్వం పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు**

**మండల విద్యాధికారినీ వీ. పావని**





**చిగురుమామిడి, జూన్ 13**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలము సుందరగిరి గ్రామంలో శుక్రవారం రోజున మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం 2025-2026 ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా మండల విద్యాధికారి వి. పావని, జిల్లా పరిశీలకులు పాల్గొనడం జరిగింది. మండల విద్యాధికారి వి. పావని, మరియు జిల్లా పరిశీలకులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నూతనంగా చేరిన పిల్లలకు ఘనంగా పువ్వులతో స్వాగతం పలికిన ఉపాధ్యాయులు. పిల్లలతో కళకళలాడిన స్కూల్.పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం వి.పావని చేతుల మీదుగా అక్షరం దిద్దించడం జరిగింది. పిల్లల భవిష్యత్తు కూడా అందంగా తీర్చిదిద్దుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని హంగులతో రూపుదిద్దుకొందని.ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు చేర్పించడానికి ఇప్పుడిప్పుడే తల్లిదండ్రులు అధిక సంఖ్యలో ముందుకొస్తున్నారు. నేడు ఈ ప్రభుత్వ పాఠశాలలో 20 మంది పిల్లలు నూతనంగా చేరడం జరిగింది. అని ప్రధానోపాధ్యాయులు గోనే.శివరాం తెలిపారు.ఈ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలను ప్రభుత్వం ఉచితంగా కల్పిస్తుంది. దీనిని పిల్లలు పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని. పుస్తకాలు, యూనిఫామ్, టైలు, బెల్టులు, నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని, ఇవ్వడం జరుగుతుంది. పిల్లల మానసిక, శారీరక దృఢత్వానికి ఆటలు,పాటలు, ఇంగ్లీషులో బోధనలు, పిల్లలకు కంప్యూటర్లో విజ్ఞానాన్ని చదువుల్లో కొత్త పద్ధతులను పిల్లలకు అర్థం చేసుకునే విధంగా నాణ్యమైన విద్యను ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్నారు. మండల విద్యఅధికారి వి. పావని తెలియజేశారు. కొత్త పలకలు, పుస్తకాలు, యూనిఫామ్ చూసి పిల్లలు మురిసిపోయారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వి. పావని, జిల్లా పరిశీలకులు స్వదేశ్ కుమార్, జయపాలు రెడ్డి,నాగేశ్వరరావు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోనే.శివరాం, విజయలక్ష్మి, సరళ, మంగ, మహేశ్వరి, అంగన్వాడీ కార్యకర్తలు,కక్కర్ల శోభ, పెసరి రాజమణి, ఎనగందుల రాజమణి,పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు మావోయిస్టులు అరెస్ట్...

**ఒక్కొక్కరిపై నాలుగు లక్షల రివార్డ్**





**చర్ల, జూన్ 13**

తెలంగాణ సరిహద్దు రాష్ట్రమైన ఒడిస్సా లో మల్కన్గిరి పోలీసులు గొప్ప విజయాన్ని సాధించారు . ప్రభుత్వం ప్రకటించిన ఎనిమిది లక్షల రూపాయల రివార్డు పొందిన ఇద్దరు ఎసిఎం కేడర్ హార్డ్కోర్ మావోయిస్టులను శుక్రవారం మల్కన్గిరి పోలీసులు అరెస్టు చేశారు. జిల్లా డివిఎఫ్ జవాన్లు సెర్చ్ ఆపరేషన్లో ఈ క్రూరమైన మావోయిస్టులను అరెస్టు చేయడంలో విజయం సాధించారు. ఈ ఇద్దరు హార్డ్ కోర్ మావోయిస్టులు కోరాపుట్ నుండి తప్పించుకున్నారు మల్కన్ గిరి పోలీసులు వారిద్దరినీ పట్టుకుని అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ ఇద్దరు హార్డ్కోర్ మావోయిస్టులను మల్కన్ గిరి జిల్లాలోని మైథిలి పోలీస్ స్టేషన్ పరిధిలోని సోడిగూడ సమీపం ప్రాంతం నుండి అరెస్టు చేశారు. అరెస్టు చేసిన మావోయిస్టులను రాకేష్ కుంజమ్ , కేషా కబాషిగా గుర్తించారు. ఈ ఇద్దరు హార్డ్ కోర్ మావోయిస్టులు ఆంధ్ర ఒడిశా స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు. వారి ఇల్లు ఛత్తీస్ గఢ్ బీజాపూర్ జిల్లాలోని గంగలూర్ ప్రాంతంలో ఉందని పోలీసులు తెలిపారు. ఇద్దరు మావోయిస్టుల నుండి రెండు రివాల్వర్లు పెద్ద మొత్తంలో పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. వారు చాలా సంవత్సరాలుగా మల్కన్ గిరి మరియు పొరుగున ఉన్న ఛత్తీస్గఢ్లోని సుకుమా జిల్లా కోరాపుట్లకు చెందిన కంగేరటి ఏరియా కమిటీలో క్రియాశీల సభ్యులుగా ఉన్నారు. రాకేష్ మరియు కేషా తలలపై ఒక్కొక్కరికి రూ.4 లక్షల రివార్డు ఉంది. ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో ఈ తీవ్రమైన ఆపరేషన్ జరుగుతుందని భావించారు. ఇందులో ఛత్తీస్గఢ్ మావోయిస్టులు భయభ్రాంతులకు గురై ఒడిశా సరిహద్దులోని మల్కన్గిరి జిల్లాలోకి ప్రవేశిస్తారని, అయితే మల్కన్ గిరి ఎస్పీ వినోద్ పాటిల్ గతంలో మేము ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉన్నామని స్పష్టం చేశారు. జిల్లా పోలీసులు భద్రతా దళాలు సంయుక్తంగా మల్కన్ గిరి సరి ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించాయి. నిషేధిత మావోయిస్టు సంస్థ కార్యకలాపాలు జరగకముందే మావోయిస్టులను పట్టుకుంటామని ఎస్పీ శ్రీ పాటిల్ చెప్పారు.

## జాతీయ లోక్ అదాలత్ పై రైతులకు అవగాహన



**ఎల్కతుర్తి, జూన్ 13**

జాతీయ వ్యాప్తంగా శనివారం నిర్వహించనున్న లోక్ అదాలత్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్ బీఐ) వరంగల్ అర్బన్ రీజినల్ మేనేజర్ అబ్దుల్ రహీమ్ షేక్ సూచించారు. హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రం లోని సెర్ఫ్ కార్యాలయంలో రైతులకు స్థానిక బ్రాంచ్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రైతులకు ఇచ్చే రుణాలు, బ్యాంకు ద్వారా అందుతున్న సేవలను వివరించారు. శనివారం జాతీయ వ్యాప్తంగా లోక్ అదాలత్ ఉన్నదని, వరంగల్, హన్మకొండ జిల్లా కోర్టు ప్రాంగణంలో వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, మేనేజర్లు ఆధ్వర్యంలో జరిగే లోక్ అదాలత్ లో పాల్గొని మొండి బకాయలను పరిష్కరించుకోవాలని ఎల్కతుర్తి ఎస్ బీ ఐ బ్రాంచ్ మేనేజర్ దేవుసింగ్ సూచించారు. కార్యక్రమం లో ఏపీఎం రవీందర్, సీసీ లు రైతులు పాల్గొన్నారు.

## కరీంనగర్-తిరుపతి ట్రైన్ కు కృషి చేసిన మంత్రి పొన్నంకు ధన్యవాదాలు తెలిపిన ప్రణవ్

**హుజురాబాద్, జూన్ 13**



दक्षिण मध्य रेलवे దక్షిణ మధ్య రైల్వే South Central Railway
प्रेस विज्ञप्ति పత్రికా ప్రకటన Press Release

PR No. 161 Dt: 12th June, 2025

**Eight Special Trains between Tirupati and Karimnagar**

In order to clear extra rush during Summer Season, South Central Railway will run summer weekly special trains between Tirupati and Karimnagar as detailed below:-

| Sl. | Tr. No. | From - To | Days of Run | Date of Journey | No. of Services |
|---|---|---|---|---|---|
| 1 | 02761 | Tirupati – Karimnagar | Sun | 06.07.2025 to 27.07.2025 | 04 |
| 2 | 02762 | Karimnagar – Tirupati | Mon | 07.07.2025 to 28.07.2025 | 04 |

**Tr. No. 02761/02762 Tirupati – Karimnagar - Tirupati Specials (08 services):**

These special trains will stop at Renigunta, Gudur, Nellore, Ongole, Chirala, Tenali, Vijayawada, Madhira, Khammam, Dornakal, Mahbubabad, Warangal, Jammikunta and Peddapalli stations in both the directions.

A. Sridhar
Chief Public Relations Officer
South Central Railway

ఇక్కడి ప్రాంత ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సుదూర ప్రాంతాలకు వెళ్ళే క్రమంలో ప్రజల సౌకర్యార్థం కరీంనగర్ నుండి తిరుపతికి వెళ్ళే ట్రైన్ సదుపాయాన్ని వారానికి రెండు సార్లు నడిపేలా అనేక మార్లు కేంద్రానికి విజ్ఞాపన చేసి,కృషి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు,కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవి,స్థానిక ఎంపీ బండి సంజయ్ కు హుజురాబాద్ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపుతూ ఒక ప్రకటన విడుదల చేశారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్..గతంలో ఎంపీగా ఉన్న సమయంలో పొన్నం జమ్మికుంట రైల్వే స్టేషన్ అభివృద్ధికి కృషి చేశారని,కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు జమ్మికుంట రైల్వే స్టేషన్ ను మోడల్ రైల్వే స్టేషన్ గా మార్చి ఆధునీకరణ చేశారని అన్నారు.ప్రస్తుతం ఎంపీగా ఉన్న బండి సంజయ్ రైల్వే స్టేషన్ ల అభివృద్ధికి తగిన నిధులు తీసుకురావాలని మరిన్ని ట్రైన్ సర్వీసులు జమ్మికుంట లో ఆగేలా చూడాలని,అలాగే నిత్యం ట్రాఫిక్ తో ఇబ్బంది పడుతున్న ఉప్పల్ రైల్వే ఓవర్ బ్రిడ్జి నీ త్వరగా పూర్తిచేయాలని డిమాండ్ చేశారు.

## అదుపుతప్పి ట్రాక్టర్ పల్టీ

**చర్ల, జూన్ 13**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం సత్యనారాయణ పురం గ్రామానికి చెందిన వాసం నారాయణ ట్రాక్టర్ ఉదయం 10 గంటలకు కలివేరు నుండి బట్టి గూడెం కాలువ అవతల పోడు పోడుబూమిని దుక్కి దున్నుటకువెళుతున్న సమయంలో ట్రాక్టర్ అదుపు తప్పి గుయ్యిలో పడిపోయి పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఒకరికి కాలు విరిగింది. ఇద్దరికీ స్వల్ప గాయాలు సత్యనారా యణపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## బడిబాట కార్యక్రమం

**చర్ల, జూన్ 13**




చర్ల మండలంలో జయశంకర్ బడిబాట ఎనిమిదవ రోజు కార్యక్రమం లలో భాగంగా శుక్రవారం ఏంపీపీఎస్ , రైస్ పేట కాలనీలో సామూహిక అక్షరాభ్యాసం, కార్యక్రమం ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం నకు ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలను ఒకటవ వ తరగతి లో ఐదు మందిని వారి తల్లిదండ్రులు సమక్షంల పాఠశాలలో చేర్చుకొని వారితో సామూహిక అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. మా పాఠశాలలో చేరిన విద్యార్థులు కు ఉచితంగా, పలకలు, నోటుబుక్స్, పాఠ్యపుస్తకాలు, పెన్నులు అందిచడం తో బాటుగా, ప్రభుత్వం వారి ఉచిత ఏకరూప దుస్తులు, మధ్యాహ్నం భోజనం, వారానికి మూడు గుడ్లు తో, రాగిజావ, ప్రతీ రోజు ప్రత్యేక మెనూతో పౌష్టిక ఆహారం అందిస్తూ, మెరుగైన శిక్షణ పొందిన ఉపాధ్యాయులుతో గుణాత్మక విద్య ను అందిస్తామని పాఠశాల ప్రధానో పాధ్యాయులు బి. శ్రీనివాస్, ఉపాధ్యాయులుడి, ధనలక్ష్మి, పీ.అరుణ, కె. స్వప్న తెలియజేశారు.ఈ కార్యక్రమంనకు పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు, ఏఏపీసి కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొని జయప్రదం చేసారు.

## సామూహిక అక్షరాభ్యాసం




**చర్ల, జూన్ 13**

చర్ల మండలంలో శుక్రవారం "జయశంకర్ బడిబాట "ఎనిమిదవ రోజు కార్యక్ర మంలలో భాగంగా ఏంపీపీఎస్, చిన్నమిడిసిలేరు లో సామూ హిక అక్షరాభ్యాసం, కార్యక్ర మం ఘనంగా జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమం నకు ఐదు సంవతరాలు నిండిన పిల్లలను ఒకటవ తరగతి లో పదిహేను మందిని వారి తల్లిదండ్రులు సమక్షంలో పాఠశాలలో చేర్చుకొని వారితో సామూహిక అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. మా పాఠశాలలో చేరిన విద్యార్థులుకు ఉచితంగా, పలకలు, నోటుబుక్స్, పాఠ్యపుస్తకాలు, అందిచ˘డంతో బాటుగా, ప్రభుత్వం వారి ఉచిత ఏకరూప దుస్తులు, మధ్యాహ్నం భోజనం, వారానికి మూడు గుడ్లు తో, రాగిజావ, ప్రతీ రోజు ప్రత్యేక మెనూ తో పౌష్టిక ఆహరం అందిస్తూ, మెరుగైన శిక్షణ పొందిన ఉపాధ్యా యులుతో గుణాత్మక విద్యను అందిస్తామని పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఎస్ఎస్ఎస్ రవికుమార్, ఉపాధ్యాయులు కె. చంద్రకళ, పీ .వెంకటేశ్వర్లు తెలియజేశారు.ఈ కార్యక్రమం నకు మా ప్రక్కనే ఉన్న జెడ్ పీ ఎస్ ఎస్ చిన్నమిడిసలేరు ఉపాద్యాయులు పీ .రాధా, రాంబాయి ప్రేమ్ కుమార్, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఏఏపీసి. కమిటీ సభ్యులు, అంగన్వాడీ ఉపాద్యాయులు ,గ్రామస్థులు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమం ను జయప్రదం చేసారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**హన్మకొండ, జూన్ 13**

హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్ స్నేహ శబరీష్ భద్రకాళి అమ్మవారిని శుక్రవారం దర్శించుకున్నారు. జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం భద్రకాళి అమ్మవారిని దర్శనం చేసుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ కు ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు, వేద పండితులు ఆశీర్వచనాలను అందించారు.

# 25 క్వింటాళ్ల నల్ల బెల్లం, పట్టిక పట్టివేత

- ఎస్సై చిర్రా రమేష్ బాబు - 5గురిపై కేసు నమోదు
- ముగ్గురు అరెస్ట్, ఇద్దరు పరార్ - అశోక లేలాండ్ ట్రాలీ, స్వాధీనం



**నెల్లికుదురు, జూన్ 13**
మండల కేంద్రమైన నెల్లికుదురు శివారు రామకృష్ణ క్రాస్ రోడ్డు వద్ద వాహన తనిఖీలు చేయుచుండగా అశోక లేలాండ్ వాహనంలో నాటు సార తయారీకి ఉపయోగించే నల్ల బెల్లం, పట్టిక మహబూబాబాద్ శివారు ప్రాంతాలకు తరలించే క్రమంలో స్థానిక ఎస్సై చీర్ర రమేష్ బాబు నేతృత్వంలో పట్టుకున్న సంఘటన చోటు చేసుకుంది. ఎస్సై రమేష్ బాబు తెలిపిన వివరాలు ప్రకారం మండల కేంద్రానికి సమీపంలోని రామకృష్ణ క్రాస్ వద్ద వాహన తనిఖీ చేయుచుండగా అనుమానాస్పదంగా ఉన్న అశోక లేలాండ్ వాహనాన్ని తనిఖీ చేసామని అందులో రెండు లక్షల 50 వేల విలువ గల నాటు సారా తయారీకి ఉపయోగించే నల్ల బెల్లం, పట్టిక ఉన్నట్లు తెలిపారు. వాటిని స్వాధీనం చేసుకోవడంతో పాటు ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేశామన్నారు. అందులో ముగ్గురు అరెస్టు కాగా ఇరువురు పరారీలో ఉన్నట్లు తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ తనిఖీలో ఏఎస్ఐ గుంటుక యాకయ్య, హెడ్ కానిస్టేబుల్ రవీందర్, కానిస్టేబుళ్లు తదితరులున్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు ఉచితంగా ఇసుక..

**తహసిల్దార్ జి.వివేక్..**

**కేసముద్రం, జూన్ 13:**ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక ఉచితంగా అందిం చడం జరుగుతుందని తహసిల్దార్ జి. వివేక్ అన్నారు. శుక్రవారం పత్రిక ప్రకటన విడుదలచేసి ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారులకు గృహ నిర్మాణం కొరకు హౌసింగ్ ఏఈ అవసరం మేరకు ఉచిత ఇసుక కూపన్లు మంజూరు చేయబడతాయని, కేసముద్రం మండల పరిధిలోఅన్ని గ్రామాలలో ఎంపికైన లబ్ధిదారులకు ఉచిత ఇసుక కోపంలో ఎటువంటి రుసుములు లేకుండా పూర్తిగా కచ్చితంగా అందజేయబడతాయని లబ్ధిదా రులు ఇసుకకు ఎటువంటి డబ్బులు చెల్లించాల్సిన అవసరంలేదని కూపన్ పొందిన అనం తరం ప్రభుత్వం మంజూరు చేసిన మార్గదర్శకళ ప్రకారం ఇసు క పొందవ చ్చునని, లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ తెలిపారు.

## రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు



**నర్సింహులపేట, జూన్. 13**
కృషి విజ్ఞాన కేంద్రం, మల్యాల శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ శాఖ అధికారుల సంయుక్తంగా ప్రారంభించబడిన వ్యవసాయ కార్యక్రమం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు మన మండలంలో జరిగింది. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త డాక్టర్ ఎస్. మాలతి, సబ్జెక్టు మీటర్ స్పెషలిస్ట్ క్రాంతి కుమార్ మరియు కిషోర్ కుమార్ లచే ఈ నరసింహుల పేట మండలం రైతు వేదికలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ మాలతి గారు రైతులను ఉద్దేశించి వరి పంటలో ఈ వాన కాలం సీజన్లు అనుసరించవలసిన పంట రకాలు, అధిక సాంద్రత విధానంలో పత్తి పంట వేసే విధానం గురించి రైతులకు వివరించారు. మరియు పంట మార్పిడి ,నీటిని పొదుపుగా వాడటం, నాణ్యమైన విత్తనాల ఎంపిక చేసుకొని రైతన్నలు అధిక దిగుబడులు పొందాలని తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి జి. వినయ్ కుమార్ రైతులను ఉద్దేశించి విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పకుండా నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేసుకోవాలని మరియు రసీదులు జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని, ఆదికృత లైసెన్స్ పొందిన డీలర్ల వద్ద నుండి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని తెలిపారు. ఈ వానాకాలం సీజన్కి రైతు భరోసా నిధులు విడుదల అవుతున్నాయని, కొత్తగా పట్టాదారు పుస్తకం పొందిన రైతులు తేదీ: 05.06.2025 వరకు ఈ సీజన్ కి రైతు భరోసా నిధులు విడుదల కావడానికి అర్హత ఉందని తెలిపారు. వారు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు మరియు బ్యాంక్ పాస్ పుస్తకం జిరాక్సులతో 19.06.2025 వరకు మండలకేంద్రం లోని రైతు వేదికలో సమర్పించాలని తెలిపారు. అలాగే వానకాలం పంటల ప్రణాళిక గురించి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రత్యేక నెంబర్ని రైతులు తమ పేరు మరియు ఫోన్ నెంబర్ తో చేయించుకోవాలని తెలిపారు. ఉద్యానవనాధికారి మానస ప్రత్యామ్నయంగా ఆయిల్ ఫామ్ మరియు కూరగాయల సాగుపై దృష్టి సారించాలని తెలిపారు. సబ్జెక్టు మేటర్ స్పెషలిస్ట్ క్రాంతి కుమార్ రైతులు తప్పకుండా సేంద్రియ ఎరువులను మరియు పచ్చి రొట్టె ఎరువులు వాడి రసాయనకి ఎరువుల వాడకాన్ని తగ్గించాలని కోరారు. అధిక యూరియా వాడటం వలన కలిగే నష్టాన్ని గురించి వివరించారు. అలాగే, రైతులు మట్టి పరీక్షల తప్పకుండా చేయించుకోవాలని, నాణ్యమైన విత్తన ఎంపిక, జీవన ఎరువుల వాడకం వల్ల కలిగే లాభాలు గురించి వివరించారు. అలాగే ఈ కార్యక్రమంలో ఉద్దేశించి సబ్జెక్టు మేటర్ స్పెషలిస్ట్ కిషోర్ కుమార్ ఈ కార్యక్రమం గురించి రైతు సోదరులకు వివరించారు. అలాగే ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు శరత్ చంద్ర, కళ్యాణి మరియు రైతులు అశోక్ రెడ్డి, చెన్నూరు నరసింహారెడ్డి, పాల్గొన్నారు.

## ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు వెల్లువ

### ఎమ్మెల్యే డా మురళి నాయక్...

**మహబూబాబాద్ నియోజక వర్గానికి 150 కోట్ల రూపాయల నిధులు మంజూరు**

**శాలువాతో సత్కరించిన మానుకోట ఎమ్మెల్యే మురళన్న**

**కేసముద్రం, జూన్ 13:**
మహబూబాబాద్ నియోజక వర్గంలో నూతనంగా ఏర్పడిన కేసముద్రం మున్సిపాలిటీ ,మహబూబాబాద్ మున్సిపాలిటీలకు అభివృద్ధికి కొన్ని నిధులు కావాలని ముఖ్యమంత్రి ని ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డిని జనహృద యనేత మానుకోట ముద్దుబిడ్డ ఎమ్మెల్యే డా"భూక్యా మురళి నాయక్ అడుగగా వెంటనే కేసముద్రం మున్సిపాలిటీకి రూ .100 కోట్లు,మహబూబాబాద్ మున్సిపాలిటీకి రూ .50 కోట్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి కి శాలువాతో సన్మానించి ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అంతేకాకుండా మహబూబాబాద్ చుట్టు ఔటర్ రింగ్ రోడ్డు కి కూడా ఎమ్మెల్యే, అడగగా దానికి ముఖ్యమంత్రి వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించి దానిని కూడా అతిత్వరలో అనుమతులు ఇస్తానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## షరీఫ్ టీ స్టాల్ ప్రారంభం

**ప్రోప్రేటర్ షరీఫ్**



**ఖానాపూర్, జూన్ 13**
బుధరావుపేటలో షరీఫ్ టీ స్టాల్ ప్రారంభం చేసిన ఖానాపూర్ మండల అధ్యక్షులు నర్సంపేట మార్కెట్ వైస్ చైర్మన్ హరి బాబు . అనంతరం దుఆ చెయ్యడం జరిగింది . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముస్లిం మైనార్టీ మండల అధ్యక్షులు ముస్తఫా బుధరావుపేట గ్రామ అధ్యక్షులు షేక్ లాల్ సాహెబ్ మాజీ ఎంపీటీసీ మౌలానా వార్డ్ మెంబర్ చాంద్ పాషా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ నజీర్ మరియు బుధరావుపేట గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య




**రామన్నపేట: జూన్ 13**
రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన రాపోలు ఎల్లయ్య ఎల్లమ్మ చిన్నారుల పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమం ఎల్లంకి గ్రామంలోని రఘురామ మినీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు.ఈ కార్యమునకు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై చిన్నారులను ఆశీర్వదించడం జరిగింది .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సాల్వేర్ అశోక్ ,జిల్లా నాయకులు బద్దుల రమేష్, ఎస్.కె చాంద్, గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు పున్న వెంకటేశం, పిట్ట మహేందర్ రెడ్డి, నాయకులు ఇడం శ్రీనివాస్, ఎడ్ల నరేందర్ రెడ్డి, తలారి నరసింహ, పాశం సతీష్ రెడ్డి, వరికుప్పల కాశీరాం, పోషబోయిన జంగయ్య, తదితరులు పాల్గొనడం జరిగింది.

## పార్టీ బలోపేతానికి కృషి చేస్తా,

**బడుగు బలహీన వర్గాలకు అండ టిడిపి**

**తెలుగుదేశం పార్టీ మండల నూతన అధ్యక్షులు పేరం వీరస్వామి**

**కురవి,జూన్ 13**
తెలుగుదేశం పార్టీ సంస్థ గత ఎన్నికల్లో భాగంగా డోర్నకల్ నియోజవర్గం లోని కురవి మండలం పార్టీ అధ్యక్ష కార్యదర్శుల ఎన్నికలు ఏకగ్రీవంగా అయినట్టు టిడిపి రాష్ట్ర పరిశీలకులు సుధారపు వెంకటనారాయణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో టిడిపి నియోజకవర్గ మాజీ ఇన్చార్జి ధరావత్ వెంకటేష్, అధ్యక్షతన టిడిపి మహబూబాద్ పార్లమెంట్ కన్వీనర్ కొండపల్లి రామచంద్రరావు ముఖ్య అతిథిగా పాల్గొని మండల ఎన్నికలను పరిశీలించారు. మండల్ ఎన్నికల ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. టిడిపి మండల పార్టీ అధ్యక్షులుగా పేరం వీరస్వామి. కార్యదర్శిగా నామ పద్మకర్,ఈ సమావేశంలో చింతల నాగేశ్వర్ రావు, రోట్టెల లింగయ్య, గుగులోతు వెంకన్న, జటంగి నర్సయ్య, పర్శలింగం, అజ్మీరశరత్,బలరాం .నభి,రమెశ్ తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఉచితంగా ఇసుక రవాణాకు కూపన్‌లు

**తహసీల్దార్ రమేష్**



**నర్సింహులపేట, జూన్. 13**
నర్సింహులపేట మండలం నకు మొత్తం 419 ఇందిరమ్మ ఇండ్లు మంజూరి కాగా అందులో 271 ఇండ్లకు గాను జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారి చేయబడి పని మొదలు పెట్టుకోనుటకు అనుమతించినది. ఇందుకు గాను, మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారికి ఇసుకను ఉచితముగా సరఫరా చేయుటకు అదేశాలు జారి చేసినారు.అందుకు గాను లబ్దిదారులు వారికి మంజూరైన పత్రముతో, పంచాయితీ కార్యదర్శి/ సహాయ కార్య నిర్వహక ఇంజినీర్ (హౌసింగ్)/ ఎంపీడిఓ సిఫారసు లేఖతో తహశీల్దార్ వారి కార్యాలయములో ట్రాక్టర్ల నంబర్ లతో దరఖాస్తు సమర్పించినచో కూపన్ జారి చేయబడునని తహసీల్దార్ రమేష్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

## సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం..



**కేసముద్రం, జూన్ 13:**
గూడు లేని తమకు సొంత ఇంటి నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు లక్షలు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నందుకు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మురళి నాయక్ చిత్రపటాలకు కేసముద్రం మండలం ఉప్పరపల్లి లో ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారురాలు పాల్వాయి మౌనిక పాలాభిషేకం చేశారు. కేసముద్రం మండలం ఉప్పరపల్లిలో పాల్వాయి మౌనిక,మురళి దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ చేశారు. అనంతరం తమకు ఇల్లు మంజూరు చేసినందుకు కృతజ్ఞతగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మురళి నాయక్ చిత్రపటాలకు ఆ దంపతులు పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఉప్పరపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు నూకల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన నిరుపేద కుటుంబాలకు సొంత ఇంటి నిర్మాణం కోసం ఇందిరమ్మ పథకంలో ఇల్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ లకు రూ.6లక్షలు, ఇతరులకు రూ.5లక్షల చొప్పున ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఆర్థిక సహాయం అందిస్తారని తెలిపారు. ఉప్పరపల్లి గ్రామంలో 39 ఇల్లు మంజూరు కాగా లబ్దిదారులందరు ఇంటి నిర్మాణాలు ప్రారంభించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు నూకల వెంకటేశ్వర్లు, వివిధ పార్టీల కార్యకర్తలు కోమాకుల రమేష్, తండ సంపత్, ఎర్రోజు సత్యనారాయణచారి, పసుల వెంకన్న, పోలేపాక ఉప్పలయ్య, మంద సాయిబాబా, మంద విక్రమ్, పందుల నాగేంద్రబాబు, పందుల అజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు ఉచితంగా ఇసుక..

**తహసిల్దార్ జి.వివేక్..**



**కేసముద్రం, జూన్ 13:** ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక ఉచితంగా అందించడం జరుగుతుందని తహసిల్దార్ జి. వివేక్ అన్నారు. శుక్రవారం పత్రిక ప్రకటన విడుదలచేసి ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారులకు గృహ నిర్మాణం కొరకు హౌసింగ్ ఏఈ అవసరం మేరకు ఉచిత ఇసుక కూపన్లు మంజూరు చేయబడతాయని , కేసముద్రం మండల పరిధిలో గల అన్ని గ్రామాలలో ఎంపికైన లబ్ధిదారులకు ఉచిత ఇసుక కోపంలో ఎటువంటి రుసుములు లేకుండా పూర్తిగా కచ్చితంగా అందజేయబడతాయని లబ్ధిదారులు ఇసుకకు ఎటువంటి డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదని కూపన్ పొందిన అనంతరం ప్రభుత్వం మంజూరు చేసిన మార్గదర్శకళ ప్రకారం ఇసుక పొందవచ్చునని, లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ తెలిపారు.

## ఘనంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం

**కేసముద్రం,జూన్ 13:**
బడిబాట కార్యక్రమంలో భాగంగా ఎంపీ యుపిఎస్ రంగాపురం పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల శ్రీధర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య దొరుకుతుందని అంగన్వాడీలో చదివిన పిల్లలందరూ మన పాఠశాలలో చేరడం చాలా అభినందనీయమని అదేవిధంగా ప్రైవేటు పాఠశాలకు వెళు తున్న విద్యార్థులను కూడా మన పాఠశాలలో చేరే విధంగా తల్లిదండ్రులు కృషి చేయాలని కోరడం జరిగింది. ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు రవి,షాహిదా, రమేష్ ,సరిత ,సంతోష్, కృష్ణమూర్తి చైర్మన్ సుభద్ర జయమ్మ ,సుమలత మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఉచిత పథకాలపై ప్రజలే నిలదీయాలి !



అధికారం కోసం పాలకులు ప్రజలను ఓటు బ్యాంకుగా చేసుకుని పథక రచన చేస్తున్నారు. ఒకరిని మించి మరొకరు అన్నట్లుగా పథకాలను రూపొందిస్తున్నారు. సంక్షేమం అన్న ముసుగు తగిలించి దేశ, రాష్ట్ర ఖజానాలను గుల్ల చేస్తున్నారు. లక్షల కోట్ల అప్పులు చేస్తున్నారు. ఇలాంటి దుబారా పథకాలను నిలువరించాలి. ప్రజలు కూడా నిలదీయాలి. తమ చేతికి ఎముక లేదన్నట్లుగా నగదు జమ చేస్తున్నారు. ఎపిలో అయితే బటన్ నొక్కుడు..నగదు జమచేయడం నిత్యకృత్యంగా మారింది. తెలంగాణలో కూడా గత ప్రభుత్వం దళితబంధు, రైతుబంధు వంటి పథకాలతో బొక్కసాన్ని కొల్లగొట్టింది. అధికారం పోయాక ఇప్పుడు అవే పథకాలు అమలు చేయాలంటూ ప్రజలను రెచ్చగొడుతోంది. ఇది అభివృద్ధి, సంక్షేమం ఎలా అవుతుందో చెప్పలేకపోతున్నారు. ఇలాంటి పథకాలపై ప్రజలే నిలదీసేలా చైతన్యవంతులు కావాలి. ప్రజలు చెమటోడ్చి కట్టిన పన్నుల డబ్బులను ఇలా దుబారా చేయడంపై నిలదీసే రోజులు రావాలి. ప్రజలు అభివృద్ధిని కోరుకుంటుంటే..పాలకులు అధికారం కోరుకుంటున్నారు. ఎంతకు తెగించి అయినా అధికారం లోకి రావడమే లక్ష్యంగా అనేకానేక ఉచిత పథకాల హామీలను గుప్పిస్తున్నారు. ఆదాయ వ్యయాలను పరిగణనలోకి తీసుకోకుండా చేస్తున్న విన్యాసాలతో దేశ,రాష్ట్రాల ఆర్థిక ముఖచిత్రం మారిపోతోంది. అభివృద్ధి పడకేసోంది. నిరుద్యోగం పెరుగుతోంది. వస్తూత్పత్తి పడిపోతోంది. నిరంతరంగా ఏదో ఒక పథకం పేరుతో నగదు బదిలీలు జరుగుతున్నాయి. దీనికి కాంగ్రెస్, బిజెపితో పాటు ప్రాంతీయ పార్టీల నేతలంతా బరి తెగిస్తున్నారు. పేదరికం నుంచి ప్రజలను బయటపడేసే ఉద్దేశ్యంతో చేస్తున్న ఆర్భాటాలతో పథకాలన్నీ బూడిదలో పోసిన పన్నీరు అవుతున్నాయి. 75 ఏళ్ల దాటినా ఇంకా పేదల పేరు చెప్పి రాజకీయం చేస్తున్నారు. ఇలా నగదు బదిలీ పథకాలతో బొక్కసం గుల్ల చేస్తున్నారు. కొత్తగా ఉద్యోగాలు ఇవ్వగలిగే స్థితిలో ఉండడం లేదు. ఉపాధి, ఉద్యోగావకాశాలను బలోపేతం చేసే చర్యలు చేయడం లేదు. అలాగే ఆహారధాన్యాల ఉత్పత్తి పెరుగుతున్నా అందుకు అనుగుణంగా వ్యవసాయాధారిత పరిశ్రమలను ఏర్పాటు చేసి ఆదుకోవడం లేదు. ఉన్న పరిశ్రమలను మూసేస్తున్నారు. లాభాల బాటలో ఉన్న సంస్థలను తెగనమ్మే స్తున్నారు. దేశంలో ప్రజలు అన్నమో రామచంద్రా అంటున్నా పట్టించుకోవడం లేదు. రైతుబంధు, ఉచిత విద్యుత్, ఉపాధిహామీ, కిలోరూపాయి బియ్యంలాంటి పథకాలన్నీ దండగమారివే అయినా కొనసాగి స్తున్నారు. గణతంత్ర వేడుకలు జరుపుకుంటున్న వేళ మార్పుకు నాందిప్రస్తావన కావాలి. పేద ప్రజలకు తాము అధికారం లోకి వస్తే ఉచిత పథకాలతో లబ్ధిచేకూరుస్తామని రాజకీయ పార్టీలు, నేతలు, ఎన్నికలవేళ చేస్తున్న వాగ్దానాల పట్ల ప్రజలు అప్రమత్తం కావాలి. ఉచిత వాగ్దానాలు సాధారణ బడ్జెట్‌ను మించి ఉంటున్నా యని, ఇలాంటి జనాకర్షక హామీలు గుప్పించడం తీవ్రమైన అంశమని గుర్తించాలి. గతంలో సుప్రీం ధర్మాసనం కూడా ఇలాంటి అభిప్రాయమే వెలిబుచ్చింది. ఇకనుంచైనా ఉచిత వాగ్దానాల వర్షం కురిపించే రాజకీయ పక్షాలను, నేతలను నియంత్రించాల్సిన అవసరం ఉంది. డబ్బులు ఎక్కడి నుంచి తెస్తారో నిలదీయాలి. తెలంగాణలో ఆరు గ్యారంటీల అమలుకు సంబంధించి ప్రభుత్వానికి అవకాశం లేదు. గత ప్రభుత్వం చేసిన అప్పుల నుంచి బయటపడడం ఎలా అన్నదే ప్రస్తుతం ఉన్న సమస్య. ఎన్నికలకు ముందు ప్రజానిధులతో ఉచిత తాయిలాలు ప్రకటిస్తూ, ఉచిత హామీలిస్తున్న పార్టీల ఎన్నికల గుర్తును స్తంభింపజేయాలని, రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని గతంలో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. అయినా ఎలాంటి చర్యా తీసుకోలేదు. త్వరలో పలు రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికల ముందు మరోమారు ఈ సమస్య చర్చ కావాలి. ఉచితాలపై ప్రజలే నిలదీయాలి. మనకెందుకు లే అని అనుకుంటే మనలను నిండా ముంచుతారు. అందుకు తెలంగాణలో కెసిఆర్ ఏలుబడే చక్కటి ఉదాహరణ. ఎపిలో జగన్ పాలన కూడా అందుకు ఉదాహరణలే. రాజకీయ పార్టీలు ఉచిత వాగ్దానాలతో ఓటర్లను ప్రలోభ పెడుతున్న తీరును ప్రజలు చైతన్యవంతులు ఎక్కడికక్కడ నిలదీయాలి. ఈ ఎన్నికల్లోపే ఇది చేయగలమా? వచ్చే ఎన్నికల వరకైనా చేయగలమా? అన్నది ఆలోచించాలి. ఉచిత హామీలకు అయ్యే ఖర్చు సాధారణ బడ్జెట్‌ను మించిపోతోందని గతంలో సుప్రీం సిజె గా పనిచేసిన జస్టిస్ ఎన్వీ రమణ చేసిన వ్యాఖ్యలు మననం చేసుకోవాలి. ఓటర్ల నుంచి రాజకీయ లబ్ధి పొందటం కోసం అనుసరిస్తున్న జనాకర్షక విధానాలు పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం. దీనిపై నిషేధం విధించాల్సి ఉంటుందని కూడా అప్పట్లో ఆయన అభిప్రాయపడ్డారు. ఇది చాలా తీవ్రమైన సమస్య అంటూ...మార్గదర్శకాలను రూపొందించాలని గతంలో ఎన్నికల సంఘానికి సూచించిన విషయాన్ని ప్రస్తావించారు. ఇందుకు అనుగుణంగా ఎన్నికల కమిషన్ తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఎన్నికల సంఘం కూడా తనకుతాను నియమావళిని నిర్దేశించుకుని రాజకీయ పార్టీలను కట్టడి చేయాల్సి ఉంది. అధికారం కోసం... అధికార వనరులపై పెత్తనం కోసం రాజకీయ పార్టీలు చేస్తున్న విన్యాసాలే ఈ ఉచిత పథకాలుగా చెప్పుకోవాలి. ఎపిలో నిరంతరాయంగా డబ్బుల పంపిణీ కార్యక్రమం మనకు కళ్లకు కనపడుతోంది. జగన్ తనతాత ముత్తాతలు సంపాదించిన ఆస్తి నుంచి పంచి పెడుతున్నట్లుగా ఎపిలో బొక్కసం ఖాళీ చేస్తున్నారు. కెసిఆర్ కూడా అప్పులతో ఆస్తులు సృష్టించానని చెప్పి తెలంగాణను అప్పుల కుప్పగా తయారు చేశారు. ఈ అప్పులు తేర్చడానికి వేలకోట్లు వడ్డీలకే చెల్లించాల్సి రావడం దారుణం కాక మరేటి కాదు. ఇలాంటి నేతలను నమ్మితే మనలను మనం అంగట్లో అమ్ముకోవడం తప్ప మరేటీ కాదు. అధికారంలోకి రావడానికి పథకాలు ప్రకటించడం.. అధికారం లోకి వచ్చాక దానిని నిలుపుకోవడానికి నగదు బదిలీ పథకాలు ప్రవేశ పెట్టడం బాగా అలవాటు చేసుకున్నారు. ప్రజలు చెమటోడ్చి పన్నులు కడితే అభివృద్ధి పనులతో సంపదను సృష్టించాల్సిన నేతలు సంపదనలు హారతి కర్పూరంలా హరించి వేస్తున్నారు. మోడీతో సహా కెసిఆర్, జగన్, మమత బెనర్జీ, కేజ్రీవాల్ లాంటి సిఎంలంతా ఇందుకు అతీతులు కాదు. ఏదో విధంగా అధికారాన్ని కాపాడు కోవాలన్న లక్ష్యంతో చేస్తున్న పథకాల కారణంగా ప్రజలు నష్టపోతున్నారు. విద్య,వైద్యం అందకుండా పోతోంది. రవాణా మార్గాలు నేటికీ అభివృద్ధి జరగడం లేదు. ఎన్నికలు వచ్చినపుడల్లా కొత్తకొత్త ఉచిత పథకాలు వచ్చి చేరుతున్నాయి. ఖర్చుల భారం పెరగ డంతో ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేసేస్తున్నారు. అదేమంటే అభివృద్ధికి అప్పులు తప్పవంటున్నారు. దేశవ్యాప్తంగా నడుస్తున్న ఉచిత పథకాల వ్యాప్తిని చక్కదిద్దేందుకు చర్చించాలి. రాజకీయ పార్టీలను నిలదీయాలి. లేకుంటే వారు మనలను అప్పులకు బాధ్యులుగా చేయగల సమర్థులు.

## మసకబారుతున్న సిబిఐ సమర్థత

### కేసులను తేల్చడంలో నిర్లక్ష్యం

### ఐదేళ్లయినా కొలిక్కిరాని వివేకా హత్యకేసు

**కడప:** సిబిఐ చేపడుతున్న కేసుల్లో ఎన్ని నిజాలు నిర్ధారణ అయ్యాయో తెలియడం లేదు. ఎన్ని కేసులు బయటకు వచ్చాయో తెలియడం లేదు. ఇటీవలి కాలంలో కొన్ని కేసులు మాత్రం కేవలం బెదిరింపులకే పరిమితం అవుతున్నాయి. లిక్కర్ కేసులో నిజాలు రాబట్టలేకపోయారు. అంతెందుకు ఐదేళ్లయినా వైఎస్ వివేకాను హత్య చేసిన వారెవరో తేల్చలేదు. నిర్ధారించలేదు. సరికదా కేసును కొలిక్కి తీసుకుని రాలేదు. ఈ కేసులో ఆరోపణలు, విచారణలు ఎదుర్కొంటున్న వారంతా అమయకులని సిఎం జగన్,సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వాపోతున్నారు. సొంత చిన్నాన్న హత్యకేసును కొలిక్కి తేవాలన్న దక్షత కూడా లేకుండా పోయింది. నిజానికి అధికారంలో ఉన్న జగన్ ప్రభుత్వం సిఐడిని ఉపయోగించి అనేకానేక కేసులను తవ్వుతూ..అనుమానం ఉన్నవారినల్లా బొక్కలో తోస్తోంది. కానీ వివేకానంద రెడ్డి హత్య కేసులో మాత్రం మిన్నకుంటోంది. ఇక్కడే అందరికీ అనుమానాలు వస్తున్నాయి. సొంత చిన్నాన్న హత్య కేసును ఛేదించలేని చేవ చచ్చిన పాలకుడిగా జగన్ ప్రజల ముందు నిలిచాడు. మానాన్నను చంపినవాళ్లను ఇంకెప్పుడు పట్టుకుంటారని దారుణ హత్యకు గురైన వై.ఎస్. వివేకానందరెడ్డి కుమార్తె డాక్టర్ సునీతారెడ్డి అడిగిన సూటి ప్రశ్నకు నేటికీ సమాధానం దొరకలేదు. సోదరుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ తనకు న్యాయం జరగడం లేదని స్వయంగా ఆమె ఆవేదన వ్యక్తంచేయడం కూడా జగన్ వైఫల్యాన్ని ఎత్తి చూపింది. ఈ కేసును హైదరాబాద్‌కు బదలాయించిన తరవాతనే కొంత కదలిక వస్తోంది. అయినా సిబిఐ కూడా దీనిని తేల్చలేక పోయింది. వివేకా హత్యను ఎవరో కానీ చాలా తెలివిగా చేశారని అనిపిస్తోంది. ఎవరికీ చిక్కకుండా ఉంటున్న చిక్కడు దొరకడు ఎవడో సిబిఐ కూడా పట్టుకోలేక పోతున్నది. అంటే పక్కా ప్రణాళికతోనే చేశారని అనుకోవాలి. ఆనవాళ్లు లేకుండా..అనుమానాలు రాకుండా...విచారణలో దొరక్కుండా హత్యను చాలా పక్కగా చేశారని అర్థం అవుతోంది. సిబిఐ కూడా ఈ విషయంలో కూపీలాగ లేకపోతున్నది. మరోవైపు సిబిఐ విచారణలో భాగంగా అవినాశ్ రెడ్డిని విచారించడం తో వైసిపి ఎందుకనో ఉలిక్కిపడుతోంది. అవినాశ్ రెడ్డి అమాయకుడని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వాపోతున్నారు. రాజకీయంగా అడ్డు తొలగించుకునేందుకే వివేకాను హత్య చేశారన్న ప్రాథమిక అంచనా అంటూ ప్రచారం సాగుతోంది. ఇది నిజమా కాదా అన్నది సిబిఐ దర్యాప్తులో బట్టబయలు కానుంది. అయితే ఈ మొత్తం వ్యవహారంలో సిఎం జగన్, సజ్జల రామకృష్ణారెడ్డి, అవినాశ్ రెడ్డిలకు మాత్రం కేసును త్వరగా తేల్చి నిందితులను పట్టుకోవాలన్న పట్టుదల ఎక్కడా కానరావడం లేదు. పులివెందులలో తమ బంధువులు కాకుండా బయటి వ్యక్తులు వచ్చి హత్య చేసే అవకాశమే లేదని కడప ఎంపీ అవినాష్ రెడ్డి, ఆయన తండ్రి భాస్కర్‌రెడ్డిపై తనకు అనుమానం ఉందని డాక్టర్ సునీత.. గతంలోనే చెప్పారు. వివేకా హత్య జరిగి ఐదేళ్లు గడిచినా ఎటూ తేల్చకపోవడంతో సిబిఐ పనితీరుపైనా అనుమానాలు పెరుగు తున్నాయి. నిజానికి వివేకా పట్ల గౌరవం ఉండివుంటే ఈ కేసులో సిఎం జగన్ సీరియస్‌గానే స్పందించి ఉండేవారు. డాక్టర్ సునీత ప్రశ్నలకు, సందేహాలకు సమాధానం చెప్పవలసి వస్తుందనే మౌనంగా ఉంటున్నారా అన్నది కూడా అర్థం కావడం లేదు. కోడికత్తి కేసు కూడా ఇలాగా నీరుగారి పోతోంది. జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే వివేకా హత్య కేసును ఛేదిస్తారని అంతా భావించారు. కానీ నీరుగార్చే ప్రయత్నాలను ముఖ్యమంత్రిగా జగన్‌రెడ్డి చేశారన్న అనుమానాలు కూడా బలపడుతున్నాయి. ఎందుకంటే చంద్రబాబు హయాంలో హత్య కేసును దర్యాప్తు చేయడానికి నియమితులైన అధికారులను జగన్ ముఖ్యమంత్రి అయ్యాక బదిలీ చేశారు. వారిలో కొందరికి పోస్టింగులు కూడా ఇవ్వలేదు. హత్య కేసును నీరుగారుస్తున్నారన్న అనుమానం రావడంతో వివేకా సతీమణి హైకోర్టును ఆశ్రయించారు. తన భర్త హత్య కేసును సీబీఐతో దర్యాప్తు చేయించాలని ఆమె న్యాయస్థానాన్ని వేడుకున్నారు. సీబీఐ దర్యాప్తు విషయంలో జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక యూటర్న్ తీసుకున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సీబీఐ దర్యాప్తు కోసం హైకోర్టులో పిటిషన్ వేసిన జగన్.. ముఖ్యమంత్రి అయ్యాక సీబీఐ దర్యాప్తు అవసరం లేదని ప్రభుత్వం తరపున అఫిడవిట్ దాఖలు చేయడం జరిగింది. దీంతో కేసును త్వరితగతిన ఛేదిస్తారని అంతా భావించారు. కానీ అలాంటిదేమీ లేకుండా పోయింది. సొంత బాబాయ్‌ని దారుణంగా చంపినవారిని పట్టుకోవడానికి జగన్‌రెడ్డి ఆధీనంలోని పోలీస్ శాఖ ఎందుకు విఫలం అయ్యిందనేదానికి సమాధానం లేదు. అలాగే హత్య ఎవరు చేశారో..ఎందుకు చేశారో పక్కన పెడితే జగన్‌కు ఇందులో ఆసక్తి లేకుండా పోయిందన్నది వాస్తవం. అందువల్ల ఆయన ఈ కేసును పెద్దగా పట్టించుకోవడం లేదు. వైఎస్ షర్మిల కూడా విచారణ జరగాలని కోరుకుంటున్నారు. దోషులు పట్టుబడాల్సి ఉందంటున్నారు. కానీ కుటుంబంలో ఎక్కడా వివేకానంద మర్డర్‌పై సీరియస్‌గా మద్దతు దక్కడం లేదు. ఈ హత్య కేసులో సిబిఐ విచారణ ద్వారా నిజాలు వస్తాయని భావించినా..సిబిఐ కూడా తేల్చలేకపోయింది.

# దేశ హితం కోసమే ఉమ్మడి పౌరస్మృతి !

ఉమ్మడి పౌరస్మృతి అనగానే రాజకీయపార్టీలు, మత ఛాందసవాదులు గొంతు చించుకోవడం అలవాటు చేసుకున్నారు. ప్రజలందరి రక్తం ఒక్కటే అంటున్న కమ్యూనిస్టులు సైతం ద్వంద్వ నీతిని అవలంబి స్తున్నారు. దురాచారాలను అణచివేసే క్రమంలో ఒక్కో మెట్టు ఎక్కుతూ వస్తున్న భారత్‌లో ఉమ్మడి పౌరస్మృతి ఓ ఆవశ్యకతగా గుర్తించాలి. గతంలో ఎన్నో దురాచారాలను మనం రూపు మాపుకున్నాం. బాల్య వివాహాలను రద్దు చేశాం. సతీసహగమనాన్ని రద్దు చేశాం. అలాగే అనేక మార్పులకు ప్రపంచం లోనవు తున్న వేళ ప్రజలకు చట్టం అన్నది ఒకే రకంగా ఉండాల్సిన అవసరం ఉంది. ఉమ్మడి పౌరస్మృతి అంటే మతపరమైన అచారాలు, సంప్రదాయాలకు అతీతంగా భారత భూభాగం పరిధిలో ఉన్న పౌరులందరికీ ఒకే చట్టాన్ని వర్తింపజేయడం. ఈ దేశంలో పెళ్లిళ్లు, విడాకులు, వారసత్వంగా వచ్చే ఆస్తులు, పిల్లలను దత్తత తీసుకోవడం, జీవన భృతి లాంటి విషయాలకు సంబంధించి చట్టాలు అందరికీ ఒకేలా లేవు. పౌరులు ఆచరించే మతం, విశ్వాసాల ఆధారంగా వేర్వేరుగా ఉంది. అయితే మతంతో సంబంధం లేకుండా, లింగ భేదాల్లేకుండా భారత పౌరులందరికీ ఒకే చట్టం వర్తింపజేయడమే యూనిఫాం సివిల్ కోడ్. ఈ డిమాండ్ దేశానికి స్వాతంత్యం÷–ర వచ్చిన నాటి నుంచే ఉంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 44 కూడా ఇదే చెబుతోంది. దేశ పౌరులకు యూనిఫామ్ సివిల్ కోడ్ తీసుకొచ్చేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలంటూ ఆదేశిక సూత్రాల రూపంలో రాజ్యాంగం సూచిస్తోంది. ఇప్పటి వరకు దేశంలో ప్రజాచట్టాలకు భిన్నంగా మతపరమైన చట్టాలున్నాయి. హిందూ వివాహ, వారసత్వ చట్టాలు, షరియా లాంటి ముస్లిం పర్సనల్ చట్టాలు అమలవుతున్నాయి. అయితే ఉమ్మడి పౌరస్మృతిలో ఎవరికి వాళ్లుగా అమలు చేసుకునే చట్టాలు చెల్లవు. దాంతో చాలా కాలంగా దేశంలో మైనారిటీ అయిన ముస్లింలు యూనిఫావ్ సివిల్ కోడ్‌ని వ్యతిరేకిస్తూ వచ్చారు. ఇప్పుడు మళ్లీ ఉమ్మడి పౌరస్మృతి అంశంపై చర్చ మొదలయ్యింది. 2019లో ట్రిపుల్ తలాక్‌ని నేరంగా మారుస్తూ కేంద్ర ప్రభుత్వం చట్టం చేసింది. యూనిఫామ్ సివిల్ కోడ్ వచ్చే దాకా దేశంలో లింగ సమానత్వం సాధ్యం కాదనే వాదనలున్నాయి. ఉమ్మడి పౌరస్మృతి వల్ల దేశంలో సమానత్వం లభిస్తుంది. కొత్త సమస్యలు పుట్టుకొస్తాయని చెబుతున్న వారంతా కేవలం ఓటు బ్యాంక్ రాజకీయ ప్రయోజనాలు ఆశించేవారుగానే చూడాలి. పౌరులు తమకు నచ్చిన మతాన్ని స్వీకరించేందుకు, అనుసరించేందుకు, వ్యాప్తి చేసేందుకు వీలుంది. దీనిని ఎవరూ కాదనడం లేదు. చట్టం విషయంలోనే మతాల ఆధారంగా ఉండరాదన్నది ఆకాంక్ష. అయితే భిన్న మతాలు, నమ్మకాలున్న భారత్ లాంటి పెద్ద దేశాల్లో ఉమ్మడి సివిల్ కోడ్స్ ద్వారా అందరినీ ఏకం చేయడమనేది ఎంతో కష్టమైన విషయం అన్న వాదన తెస్తున్నారు కొందరు.

హిందువులైనా, ముస్లింలైనా వాళ్లలో వాళ్లకు అనేక భిన్నమైన నమ్మకాలు, విశ్వాసాలు ఉంటాయి. అవి వేరు..చట్టాలు వేరని ప్రతి ఒక్కరూ గుర్తించాలి. హిందువుల్లోనూ భిన్న ఆచారాలు, సంప్రదాయాలు పాటించే వాళ్లున్నారు. ముస్లింలలోనూ షరియా చట్టాలను పాటించని వాళ్లున్నారు. బోరా ముస్లింలు ఆస్తుల వారసత్వం విషయంలో హిందువుల చట్టాలను అనుసరిస్తుంటారు. ఆస్తుల వారసత్వం విషయంలో ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా చట్టాలున్నాయి. ఇక క్రైస్తవులు మెజారిటీగా ఉండే నాగాలాండ్, మిజోరం లాంటి రాష్ట్రాలు తమకంటూ ప్రత్యేకమైన సివిల్ చట్టాలను రూపొందించుకున్నాయి. వాటికి ఆధారం వారి సంప్రదాయాలే గానీ మతం కాదు. గోవాలో 1867 నాటి కామన్ సివిల్ కోడ్ అమల్లో ఉంది. కానీ క్యాథలిక్స్, ఇతర మతస్థులకు భిన్నమైన నియమాలున్నాయి. భారత్‌లో పౌర స్మృతులు ఉమ్మడి జాబితాలో ఉన్నాయి. హిందువుల్లో కొడుకులతో సమానంగా కూతుళ్లకు వారసత్వ ఆస్తిలో వాటా పొందేలా 2005లో చట్టాలను సవరించారు. కానీ దీని కంటే ముందే పలు రాష్ట్రాలు మహిళలకు వారసత్వ ఆస్తిలో వాటా హక్కును కల్పిస్తూ చట్టాలు చేశాయి. ఇలా రాష్ట్రానికో చట్టం, మతానికో చట్టం,ప్రాంతానికో చట్టం ఉండడం వల్ల గందరగోళంగా ఉంది. దీనిని తొలగిస్తే తప్ప దేశంలో ఏకీకరణ సాధ్యం కాదు. ప్రజల్లో ఐక్యత రాదు. ఉమ్మడి పౌరస్మృతి తమ మతంపై, సంస్కృతిపై దాడి అని ముస్లింలు సహా మిగతా మైనారిటీ వర్గాలు చేస్తున్న వాదనలో నిజం లేదు. ఎందకంటే మతం ఆధారంగా చట్టాలు చేస్తూ పోతే ఇప్పటికే దేశం కులాలు, మతాలు, ప్రాంతాలుగా విభజింపబడింది. మతం లాంటి వ్యక్తిగత విషయాల్లో ప్రభుత్వ జోక్యం చేసుకోవాలని ప్రభుత్వం కూడా భావించడం లేదు. గడిచిన 40 ఏళ్లలో భిన్న తీర్పుల్లో భాగంగా దేశ సమైక్యత కోసం యూనిఫామ్ సివిల్ కోడ్ తీసుకు రావాలని సుప్రీం కోర్టు ప్రభుత్వాలకు సూచిస్తూ వచ్చింది. డెబ్బయి అయిదేండ్ల స్వాతంత్ర్యంలో ఆర్థిక అసమానతలు అంతరించకపోగా పెరిగాయి. సామాజిక అసమానతలు అలానే ఉన్నాయి! స్త్రీలను ఇంకా విలాసవస్తువుగానే చూస్తున్నారు. వారికి గౌరవం దక్కడం లేదు. ఉండటానికి కూడు, గుడ్డ, నీడ సమకూర్చనేలేదు. ఉమ్మడి పౌరస్మృతి అనగానే మతపరమైన అంశమని, అదీ మన ప్రత్యర్థి మతాన్ని నియంత్రించేదన్న ప్రచారం వాడుకలోకి తెచ్చారు. కానీ ఇది అన్ని మతాలకూ, అందరు ప్రజలకూ సంబంధించినది. అందుకనే చాలా జాగ్రత్తగా ఆలోచన చేయాలి. అందరూ సమానంగా వ్యవహరించటానికి మన రాజ్యాంగమూ అందరికీ అన్ని హక్కులనూ కల్పిస్తున్నది. అలాంటప్పుడు చట్టాలు అందరికీ ఒకేలా కాకుండా కొందరికి మరోలా ఉండడం వల్ల సమాజంలో అసమానతలు ప్రబలుతాయి. మీ చట్టం మాకు చెల్లదని ధిక్కరించే సంస్కృతి వస్తుంది. దీనిని అధిగమించి ప్రజలంతా ఒక్కటే..అందరికీ ఒకటే చట్టం అన్న భావన ఉంటే సమానభావం అలవడుతుంది. అందుకు ఉమ్మడి పౌరస్మృతి అవసరమే.

## స్థూలకాయంతో గుండెపై ప్రభావం

### ఆహారపు అలవాట్లు మార్చుకోవాల్సిందే



**న్యూఢిల్లీ :** స్థూలకాయాన్ని వ్యాధిగా పరిగణించాలి. దీని ప్రభావం గుండెపై ఉంటుంది. గుండెపై కొవ్వు పేరుకుపోవడం వల్ల గుండె పనితీరుపై తీవ్ర ప్రభావం పడుతుంది. అటువంటి పరిస్థితిలో స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఉంది. అంతేకాదు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడతారు. గుండె ఆరోగ్యం దెబ్బ తింటే శ్వాస వ్యవస్థ పాడై, శ్వాస పీల్చుకోవడంలో అనేక ఇబ్బందులు పడతారు. గుండె చుట్టూ కొవ్వు పేరుకుపోవడం వల్ల ధమనుల్లో ఇబ్బందులు ఏర్పడతాయి. స్థూలకాయం వలన శరీరం బరువు పెరగడంతో కీళ్ల నొప్పులతో ఇబ్బందులు పడతారు. బరువులు ఎత్తినప్పుడు కీళ్లలో నొప్పి మొదలవుతుంది. శరీర బరువు మరింత పెరిగితే, అప్పుడు కీళ్ళపై భారం పడుతోంది. కీళ్లు, పాదాల ఆరోగ్యం చెడిపోకుండా మొదటి నుంచి బరువు అదుపులో ఉంచుకోవాలి. శరీర కొవ్వును ఖచ్చితంగా కొలవడం చాలా కష్టం. బాడీ మాస్ ఇండెక్స్ (బి.ఎం.ఐ) ఆరోగ్యకరమైన బరువును నిర్ణయించడానికి ఒక ప్రసిద్ధమైన మార్గం. భారతదేశంలో బి.ఎం.ఐ 23 కంటే ఎక్కువ ఉంటే, అప్పుడు అధిక బరువుగా పరిగణిస్తారు. అయితే బి.ఎం.ఐ స్థాయి 30 కంటే ఎక్కువ ఉంటే అప్పుడు ఆ పరిస్థితిని ఊబకాయం అంటారు. ఈ స్థూలకాయాన్ని తేలికగా తీసుకోవడం వల్ల అనేక వ్యాధులకు గురవుతారు. వివిధ వ్యాధుల బారినపడే ప్రమాదాన్ని పెంచుతుందని హెచ్చరిస్తారు. శరీరంలోని ముఖ్యమైన అవయవాలు కిడ్నీ, కాలేయంలో కొవ్వు పేరుకుపోయి తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉంది. ఈ కొవ్వు ఒక రకమైన ఒత్తిడిని సృష్టిస్తుంది. ఈ కారణంగా కిడ్నీ, కాలేయం పని తీరుపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఈ అవయవాలు సరిగా పనిచేయలేవు. కొవ్వు పట్టిన కాలేయానికి తగిన చికిత్స చేయకపోతే కాలేయం విఫలమై ప్రాణాంతక పరిస్థితికి దారి తీస్తుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం ఊబకాయం ఉన్నవారిలో తక్కువ స్పెర్మ్ ఉత్పత్తి అవుతుంది. పెరిగిన శరీరం. చక్కెర అధికంగా ఉత్పత్తి చేస్తూ మధుమేహం ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. అందుకే పిల్లల్ని సాధ్యమైనంతవరకు ఆటల వైపు దృష్టి మళ్లించాలి. పెద్దవాళ్లువ్యాయామం అలవాటు చేసుకోవాలి. ముఖ్యంగా ఆహారపు అలవాట్లు మార్చుకోవాలని సూచిస్తున్నారు.

## వర్షాలతో సీజనల్ వ్యాధుల భయం

### జిల్లాల్లో మలేరియా,డెంగ్యూల ప్రభావం

### అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్న వైద్యారోగ్యశాఖ



**విశాఖపట్టణం:** యేటా వానా కాలంలో వ్యాధుల ముప్పు పెరిగి పేదల జీవితాలు దుర్భరమవుతున్నాయి. మలేరియా, డెంగ్యూ, చికున్‌గు న్యా, మెదడువాపు, ఫైలేరియా, అతిసారం, టైఫాయిడ్, తదితర సీజనల్ వ్యాధులు గ్రామీణులను తీవ్రంగా వేధిస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు నిల్వ ఉండే చోట దోమలు వృద్ధి చెందే అవకాశమున్నందున పారిశుద్ధ్య నిర్వహణపై దృష్టి సారించాలని వైద్యారోగ్య శాఖ ఏటా హెచ్చరిస్తూనే ఉంది. ఇందుకు సంబంధించి ఇటీవల ఆయన సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. సీజనల్ వ్యాధులతో పాటు, కరోనా నియంత్రణ చర్యలను కూడా ఏకకాలంలో కొనసాగించాలని వైద్య ఆరోగ్యశాఖల అధికారులకు సూచించారు. ముఖ్యంగా వర్షాకాలంలో నీటిసంబదిత, కీటక సంబందిత వ్యాధులు ప్రబలుతున్నందున్న జాగ్రత్తగా ఉండాలనిఆయా శాఖలను ఆదేశించారు. ఏజెన్సీ గ్రామాల్లో ఉన్న సామాజిక, బౌగోళిక వైరుధ్యాల కారణంగా యేటా వానాకాలంలో అంటు వ్యాధులతో పాటు డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక జ్వరాలు కూడా ప్రబలడం ఇక్కడ సర్వసాధారణంగా మారింది. మలేరియా మహమ్మారి మళ్లీ విజృంభిస్తున్నట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ గుర్తించింది. సమస్యాత్మక ప్రాంతాల జాబితాలో..ఈ నేపథ్యంలోనియంత్రణ చర్యలు చేపట్టాలని ఇప్పటికే జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది. మలేరియా, డెంగ్యూ జ్వరాలతో బాదితులు మరణించినట్లు అధికారికంగా రికార్డు కాకపోయినా ఏజెన్సీలో ఎలాంటి డయాగ్నసిస్ చేయని కేసులే అధికంగా ఉన్నాయంటున్నారు. కాగా వైద్య ఆరోగ్య శాఖ యంత్రాంగం ప్రస్తుతం సీజనల్ వ్యాధుల నియంత్రణపై దృష్టి సారించామని చెబుతున్నా మారుమూల గ్రామాల్లో రహదారులు సరిగ్గా లేని కారణంగా సిబ్బంది గ్రామాల్లోకి వెళ్లి శాంపిల్స్‌ను సేకరించే పరిస్థితులు అంతంత మాత్రమేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దాంతో చాలా మంది జ్వరాల బారిన పడిన రోగులు అందుబాలులో ఉండే ఆర్ఎంపీలు, సాంప్రదాయ నాటు వైద్యాన్ని ఆశ్రయిస్తూ ప్రాణాల మీదకి తెచ్చుకుంటున్నారు. ఇదిలా ఉండగా ఏజెన్సీలో మలేరియా వంటి వ్యాధుల నియంత్రణ కోసం ఆదివాసీ గ్రామాల్లో వేల దోమ తెరలను పంపిణీ చేశారు. మారుమూల అటవీ గ్రామాల్లో ప్రతి సీజన్‌లో అంటు వ్యాధులు ప్రబలి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితి ఉత్పన్నమవుతోంది. అత్యంత సమస్యాత్మక ప్రాంతాలకు సిబ్బంది కనీసం కాలినడకన కూడా వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. వర్షాకాలంలో వాగులు, వంకలు దాటుకుంటూ అక్కడి చేరుకోవడం వైద్య సిబ్బందికి కత్తిమీద సాములా మారింది.

## కోతుల బెడదతో ప్రజల ఆందోళన

**వరంగల్:** కోతుల బెడద నివారించేందుకు అటవీ ప్రాంతాల్లో పండ్ల మొక్కలు పెంచాలని, కోతులను అడవులకు తరలించాలని ప్రజలు కోరుతున్నారు. కోతులు పట్టేవారిని ప్రోత్సహించి వారికి ఉపాధి కల్పిస్తే గ్రామాల్లో బెడద ఉండదని అంటున్నారు. అలాగే పంటపొలాలకు కూడా నష్టం ఉండదని అంటున్నారు. అయితే కోతులకు అడవుల్లో ఆవాలసాలు ఏర్పాటు చేయాల్సి ఉంది. వివిధ రకాల పండ్ల మొక్కలను నాటి గ్రామాల్లో కోతులకు ఆవాసం లేకుండా చేయాలి. అడవుల్లో నేరేడు, సీతాఫలం, వెలగ, రేగు, మారేడు వంటి పండ్ల మొక్కలు నాటాలనిని చెప్పారు. ఇదిలావుంటే అడవుల్లో కోతులకు అనుకూల వాతావరణం కల్పించి మొక్కలను పెంచుతున్నామని అధికారులు అంటున్నారు. ఏరియాలను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు పెంచుతున్నట్లు గతంలో చెప్పారు. ప్రతి గ్రామ పంచాయతీకి ఒక నర్సరీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. అయితే అవేవీ సాధ్యం కాలేదు. ఇదంతా ప్రచారానికి పరిమితం అయ్యింది. ఇప్పటికే అటవీ శాఖ ఆధ్వర్యంలో నర్సరీలు పని చేస్తున్నాయని, అటవీ నర్సరీలు ఉన్న గ్రామ పంచాయతీలు మినహాయించి మిగతా పంచాయతీల్లో నర్సరీలను ఏర్పాటు చేస్తామన్నారు. ఒక్కొక్క నర్సరీకి జనాభా, ఇళ్ల సంఖ్య ఆధారంగా 25 వేల నుంచి లక్ష మొక్కలు పెంపకానికి లక్ష్యాలను నిర్దేశిరచినట్లు వివరించారు. అటవీ శాఖకు 40 లక్షలు, గ్రామ పంచాయితీల నుంచి 98 లక్షలు చొప్పన హరితహారం కార్యక్రమానికి మొక్కలు పెంచుతున్నట్లు తెలిపారు. నిర్దేశించిన లక్ష్యాల్లో 25 శాతం అటవీ పండ్ల మొక్కల పెంపకాన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా హరితహారం ద్వారా మొక్కల పెంపకానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. కానీ కోతుల బెడద నివారణకు మాత్రం చర్యలు తీసుకోవడం లేదు.



# 'మీన' మేషాలు...



**సిరిసిల్ల :**అదునుదాటుతున్నా చెరువులకు చేప పిల్లలు చేరడం లేదు. ఏటా మత్స్యకారులకు అందిస్తున్న ఉచిత చేపపిల్లల పంపిణీపై మీన మేషాలు కొన సాగుతున్నాయి. సమృద్ధిగా కురిసిన వర్షాలతో ప్రాజెక్టులు, చెరువులు, కుంటలు జలకళను సంతరించుకున్నాయి. చేప పిల్లల పంపిణీ మాత్రం మొదలవడం లేదు. ఏటా జూలై నుంచి అక్టోబరులోగా చేప పిల్లల పంపిణీ పూర్తి చేసేవారు. ఈ సారి కొంత ఆలస్యమైనా మత్స్య శాఖ ఆధ్వర్యంలో జూలైలో టెండర్లు పిలిచారు. కాంట్రాక్టర్లు పాత బిల్లులు రాకపోవడంతో ఆసక్తి చూపలేదు. చివరకు టెండర్ ప్రక్రియలో మూడు ఏజెన్సీలు టెండర్లు వేశాయి. ఇందులో రెండు అర్హత సాధించగా జిల్లా మత్స్య శాఖ అధికారి వరదారెడ్డి ఆధ్వర్యంలో బృందం చేపపిల్లల నిల్వలపై పరిశీలన చేసింది. జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ఉత్పత్తి కేంద్రంలో చేపపిల్లలు పూర్తిస్థాయిలో లేకపోవడంతో ఒక టెండర్‌ను తిరస్కరించారు. కరీంనగర్ జిల్లా రామడుగు మండలంలో చేపపిల్లలు ఉండడంతో టెండర్లు ఖరారు చేశారు. నిబంధనల ప్రకారం కాంట్రాక్టర్ సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాల్సి ఉన్నా ఇప్పటి వరకు ముందుకు రాలేదు. సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించడానికి ముందుకు రాకపోవడంతో కాంట్రాక్టర్‌కు నోటీసులు కూడా జారీ చేశారు. దీంతో చేపపిల్లల పంపిణీ కార్యక్రమం ముందుకు సాగడం లేదు.

**కాంట్రాక్ట్ వ్యవస్థ రద్దు చేయాలి**

జిల్లాలో మత్స్య శాఖ ఆధ్వర్యంలో చేపపిల్లల పంపిణీకి అదును దాటిపోతుండడంతో జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేసి సొసైటీలకు బాధ్యత అప్పగించాలని డిమాండ్ చేస్తున్నాయి. గత ప్రభుత్వం 2018లో కాంట్రాక్ట్ వ్యవస్థ తీసుకొచ్చిందని, గతంలో సొసైటీలకు సంబంధించిన వారే చూసేవారని పేర్కొంటున్నారు. కాంట్రాక్టర్ల ఆధిపత్యంతో క్షేత్ర స్థాయిలో మత్స్యకారుల ఆర్థిక పరిస్థితుల్లో ఎలాంటి మార్పు లేదని వాపోతున్నారు. ఈ సారి కాంట్రాక్ట్ వ్యవస్థ కాకుండా చేపపిల్లల బదులు సొసైటీలకు నగదు బదిలీ చేయాలని కోరుతున్నారు.

**సవ్యంగా సాగినా 50 శాతమే పంపిణీ**

మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటునిచ్చే ఉచిత చేపపిల్లల పంపిణీ పథకంపై ఈసారి నీలినీడలు కమ్ముకున్నాయి. గతంలో జిల్లాలోని కాళేశ్వరం ఎత్తిపోతలతో శ్రీరాజరాజేశ్వర మిడ్ మానేరు ప్రాజెక్ట్ , అన్నపూర్ణ అనంతగిరి ప్రాజెక్ట్ ఎగువ మానేరు ప్రాజెక్ట్‌తోపాటు చెరువులు, కుంటల్లో మండుటెండల్లోనూ నీళ్లు ఉండడంతో సకాలంలో చేపపిల్లల పంపిణీ జరిగేది. ఈ సారి ఎన్నికల కోడ్‌తో పాటు ప్రభుత్వం మారడంతో ప్రక్రియ ఆలస్యంగా మొదలైంది. జిల్లాలోని మిడ్ మానేరు, అన్నపూర్ణ, ఎగువ మానేరు ప్రాజెక్టులతోపాటు చెరువులు, కుంటల్లో నీటి మట్టాలు తగ్గిపోయినా తరువాత కురిసిన భారీ వర్షాలు, ఎల్లంపల్లి నీటి ఎత్తిపోతలతో మళ్లీ జలకళ సంతరించుకున్నాయి. చెరువులు, కుంటల్లోకి పూర్తి స్థాయిలో నీళ్లు చేరాయి. చేపపిల్లల పంపిణీకి అనువుగా మారిన సందిగ్ధమే ఏర్పడింది. జిల్లాలో 8 సంవత్సరాలుగా ప్రాజెక్టులు, చెరువులు, కుంటల్లోకి వంద శాతం ఉచితంగా చేపపిల్లల పంపిణీ జరుగుతోంది. 2023-24 సంవత్సరానికి జిల్లాలోని 440 సొసైటీల పరిధిలోని చెరువుల్లో 1.41 కోట్ల చేప పిల్లలను పంపిణీ చేశారు. మూడు రిజర్వాయర్‌లలో 44.80 లక్షల రొయ్యల విత్తనాలను వదిలారు. జిల్లాలో యాక్షన్ ప్లాన్ ప్రకారం వర్షాకాలంలో ఏటా 35-40 ఎంఎం సైజు చేప పిల్లలు 68 లక్షలు, 80 - 100 ఎంఎం చేప పిల్లలు 71 లక్షలు వదిలారు. 2024- 25 సంవత్సరానికి జిల్లాలో 1.40 కోట్ల చేపపిల్లలు వదలాలనే లక్ష్యంగా ప్రభుత్వం పెట్టుకుంది. కానీ ఆలస్యం కావడం, చేపపిల్లలు సమృద్ధిగా లభించకపోవడం, గతంలోని బిల్లులు రాకపోవడం వంటి కారణాలతో కాంట్రాక్టర్‌లు ముందుకు రాని పరిస్థితి. ప్రభుత్వం కూడా ఈసారి లక్ష్యంలో 50 శాతం మాత్రమే పంపిణీ చేయాలని ఆలోచిస్తోంది. దీని ప్రకారం జిల్లాలో 35-40 ఎంఎం సైజు చేపపిల్లలు 34.23 లక్షలు, 80-100 ఎంఎం సైజు 36.35 లక్షలు మాత్రమే వదిలే అవకాశం ఉంది. దీంతో మత్స్యకారులు నష్టపోతున్నారు.

**జిల్లాలో మత్స్య సహకార పరిస్థితి**

జిల్లాలో మత్స్యకారులు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో నిత్యం నీటిపై పోరాటం చేస్తూ ఉపాధిని అందుకుంటున్నారు. జిల్లాలో మత్స్య శాఖ పరిధిలో 440 చెరువులు ఉన్నాయి. 138 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు ఉండగా 8820 మంది సభ్యులు ఉన్నారు. 20 మహిళా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు, రెండు ప్రాథమిక సహకార సంఘాలు ఉన్నాయి. గత ఆర్థిక సంవత్సరం వరకు మిడ్ మానేరులో చేపలు పట్టడానికి 618 మంది మత్స్యకారులకు, ఎగువ మానేరు ప్రాజెక్ట్‌లో 265 మంది, అన్నపూర్ణ ప్రాజెక్ట్‌లో 226 మంది మత్స్యకారులకు లైసెన్స్‌లు జారీ చేశారు. సమీకృత మత్స్య అభివృద్ధి పథకం కింద జిల్లాలో 75 శాతం సబ్సిడీతో 1094 మందికి చేపలు అమ్ముకోవడానికి వాహనాలను అందించారు. ఈ సారి చేపపిల్లల పంపిణీలో జాప్యంతో ఆందోళన చెందుతున్నారు.

# కాలుష్యం కోరల్లో కాగజ్‌నగర్

**-ఎస్పీఎం మిల్లు వెలువడుతున్న కాలుష్యం**
**-భరించలేని కళ్ల మంట**
**-పట్టించుకోని యాజమాన్యం**



**కాగజ్‌నగర్ :** ఎస్పీఎం కాలుష్యం కోరల్లో కాగజ్‌నగర్ పట్టణం కొట్టుమిట్టాడుతోంది. ఎస్పీఎం నుంచి వెలువడుతున్న కాలుష్యం మిల్లు పరిసర కాలనీవాసులపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పట్టించుకోవాల్సిన కాలుష్య నియంత్రణ మండలి వారు పత్తా లేకుండా పోయారు. వర్షాలు కురిస్తే చాలు ఎస్పీఎం నుంచి వెలువడే వాయు కాలుష్యం ఇళ్లలోకి వ్యాపిస్తోంది. దీంతో కళ్ల మండుతున్నాయని కాలనీవాసులు పేర్కొంటున్నారు. అలాగే భరించ లేని వాసన వస్తోందంటున్నారు.

**భరించలేని వాసన..**

రైల్వేస్టేషన్‌కు వేళ్లే దారిలో మూడు పొగగొట్టాలున్నాయి. ఈ పొగ గొట్టాల నుంచి పైకి వెళ్లాల్సిన పొగ కిందకు రావటంతో సమీపంలో ఉన్న కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భరించ లేని వాసన వస్తోందంటున్నారు. చిన్నారులు కళ్ల మంట భరించలేక ఏడుస్తుండటంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. కడుపు ఉబ్బటం లాంటి సమస్యలు కూడా వస్తున్నాయని పేర్కొంటున్నారు. శ్వాసకోస సమస్యలు అధికంగా వస్తున్నాయని తెలిపారు. రాత్రి పూట సమస్య మరింత ఎక్కువగా ఉండటంతో ఎవరికి చెప్పుకోవాలో తెలియక అంతా భయం గుప్పిట్లో కాలం గడుతున్నారు.

**కాలుష్య తీవ్రతపై విచారణ..**

కాలుష్య తీవ్రతపై సమీపకాలనీ వాసులు నేరుగా ఎస్పీఎం గేటు ఎదుట ఆందోళన చేయటంతో మంగళవారం రాత్రి తహసీల్దార్ కిరణ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ అంజయ్య సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. పొగ ఎక్కడి నుంచి వస్తోందని, దీని తీవ్రత ఎలా ఉందనే అంశాలపై కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు. ఈ విషయాన్నింటిని ఉన్నతాధికారులకు తెలియజేస్తానన్నారు.

# సహకార రంగం బలోపేతం కావాలి

**- రైతులను ఆదుకునేలా కమిటీల ఏర్పాటు - దుబారాను అరికట్టకపోతే ఖజానాపై భారం**




**హైదరాబాద్ :** సహకార వ్యవస్థలో దగుల్బాజీలు చేరడం వల్ల అది నిర్వీర్యం అవుతోంది. రైతులను ఆదుకుని వారికి అండగా నిలవాల్సిన సహకారరంగం పూర్తిగా కట్టుతప్పింది. సహకార బ్యాంకులు తమ విధానాలను పూర్తిగా తుంగలో తొక్కాయి. నిజానికి గ్రామస్థాయిలో సహకార రంగం బలంగా ఉంటే.. రైతులు బలపడతారు. సహకారరంగంతో పాటు మార్కెట్ వ్యవస్థ కూడా బలంగా ఉండాలి. తెలంగాణలో రైతు సమన్వయ సమితులు ఏర్పాటు చేసినా అవి కేవలం ఓ రాజకీయ కమిటీలుగా పనిచేసాయి. పదవుల కోసం సృష్టించిన కమిటీలుగా దిష్టిబొమ్మలులగా నిలిచాయి. దీనిని ప్రకటించినప్పుడు ఆనాటి సిఎం సిఎం కెసిఆర్ ఎన్నో ఆదర్శాలు ప్రకటించారు. రైతు సమన్వయ సమితులు ఎక్కడా ఒక్క రైతు సమస్యను పరిష్కరించిన దాఖలాలు లేవు. మార్కెట్లో రైతులు పడిగాపలు కాసినా, ధరలు రాక అవస్థలు పడ్డా,,ధాన్యం తడిసి నెత్తీనోరు మొత్తుకున్నా దానికి నాటి ఛైర్మన్‌గా, నేడు ఎమ్మెల్యేగా ఉన్న పల్లా రాజేశ్వరరెడ్డి ఎక్కడా కానరాలేదు. నిజానికి రైతులకు అండగా ఉండాల్సిన సమన్వయ సమితులు ఉత్సవ విగ్రహాల్లా మారాయి కనుకనే రైతులపై కేంద్రంతో పోరాడుతున్నారు. తెలంగాణకు సంబంధించి రైతువిధానాలు రూపొందించడంలో ఈ సమితి పూర్తిగా విఫలం అయ్యింది. రైతులు తమ బాధలు పడలేక అందరి లాగే తానూ ఏదో పట్నం వెళ్లి పనిచేసుకుంటూ పొట్ట పోసుకుంటానని నిర్ణయించు కుంటే..ప్రజల గతేం కానుందో ఊహించుకోవాలి. వ్యవసాయం పడావు పడితే ప్రజలకు అన్నపానీయాలు దొరకవు...ఆధునిక యువతకు వ్యవసాయంపై బొత్తిగా అవగాహన లేకపోవడం కూడా మనకు ప్రమాదమే... అందుకే వ్యవసాయాన్ని ప్రాథమిక స్థాయి నుంచి విద్యలో పాఠ్యాంశంగా చేర్చాలి. అప్పుడే ప్రజలకు అవగాహన పెరుగుతుంది. రైతులకు కావాల్సింది సకాలంలో నీరు రావడం.. నిరంతరాయంగా విద్యుత్ అందుబాటులో ఉండడం.. పెట్టుబడి కోసం బ్యాంకులు విరివిగా రుణాలు ఇవ్వడం..ఇవన్నీ సక్రమంగా జరిగిన తరవాత పంటలను ఎలాంటి పేచీలు లేకుండా కొనుగోలు చేయడం.. ఇలా చేస్తే మన పొలాల్లో వారు బంగారాన్నే పండిస్తారు. అందుకు అవసరమైన వాతావరణం సృష్టించాలి. రైతులకు అలక రాకుండా.. వారు నైరాశ్యం చెందకుండా వెన్నుతట్టి ప్రోత్సహించాలి. రతైఉబంధు పేరుతో దుబారాగ చేయడం కూడా సరికాదు. వ్యవసాయాన్ని పండగ చేయాలన్న ఆలోచనతో కార్యాచరణకు దిగాలి. వ్యవసాయం దండుగ అన్న నానుడి నుంచి వ్యవసాయం పండుగ అనేలా చేయాలి. రైతులు నిశ్చింతంగా వ్యవసాయం చేయొచ్చు అన్న భావన కలిగించాలి. గత పదేళ్లలో తీసుకున్న చర్యలు మేలుచేసేవిగా లేవనే చెప్పాలి. పంటల కొనుగోళ్ల సమయంలో రైతులకు ఆందోళన లేకుండా పంటలను అమ్ముకోవడం లేదు. నిశ్చింతంగా మార్కెట్‌కు వచ్చి పంటలను చక్కగా అమ్ముకోగలిగేలా మార్కెట్ విధానాలు అవలంబించాలి. అప్పుడే సంపూర్ణ ప్రోత్సాహం దక్క గలదు. అయితే మార్కెటింగ్ వ్యవస్థ ఒక్కటే సక్రమంగా లేకపోవడంతో ఏటా రైతులు పండించిన పంటలను మద్దతు ధరలకు అమ్ము కోలేక పోతున్నారు. ఆర్థికంగా అండగా నిలవాలన్న విధంగా కార్యక్రమాలు చేయాలి. అప్పుడే దేశం కూడా ఆర్థికంగా పుంజుకుంటుంది. ప్రజలకు తక్కువ ధరలో ఆహారధాన్యాలు అందుతాయి. ఎగుమతుల ద్వారా విదేశీమారకం సంపాదించుకోగలుగుతాం. ఆలా చేయనంత కాలం భారత అన్నదాతల తలరాత మారదు. కేవలం రైతుబంధు, ఉచిత విద్యుత్ సరఫరాతో సత్ఫలితాలు రావని గుర్తించడం లేదు. రైతుబంధులోనూ వ్యవసాయం చేయని వారి ఖాతాల్లో నగదు పడిపోతోంది. దీనిని సమీక్షించాల్సిన అవసరం ఉంది. పొరంబోకు భూములున్న వారికి రైతుబంధు పేరుతో లక్షల్లో జమ చేసారు. దీనిపై సమీక్షించాలి. ఇలా డబ్బు వృధాను అరికట్టాలి. వ్యవసాయం చేస్తున్నారా లేదా.. ఆ భూముల్లో ఏ పంటలు పండుతున్నాయో గుర్తించాలి. ఇలాంటి భూములకు ఉచిత విద్యుత్ ఇస్తూ గృహవినియోగదారులపై ఛార్జీల భారం మోపడం సరికాదు. నీటిసౌకర్యం పెరగడంతో తెలంగాణలో ధాన్యం దిగుబడులు కూడా పెరిగాయి. అయితే ఈ మేరకు కొనుగోళ్లు మాత్రం సాగడం లేదు. చివరి గింజవరకు ధాన్యం కొంటామన్న ప్రకటనకు కట్టుబడి విస్తృత ఏర్పాట్లు చేయాలి. తెలంగాణలో చేపట్టిన రైతుబంధు పథకం ఎంతగా దుర్వినియోగం అయ్యిందో చూశాం. దీనిని గొప్పగా చెప్పుకోవడం సిగ్గుచేటు. వారికి అందించిన పెట్టుబడి ప్రోత్సాహకం అన్నది వారిలో భరోసా కల్పించేదిగా మాత్రమే ఉండాలి. రైతును రాజు చేసేందుకు, వ్యవసాయాన్ని పండగ చేసేందుకు తీసుకొచ్చిన రైతుబంధు పథకం కేవలం ఓట్ల పథకంలా మారింది. చెరువుల పునరుద్దరణ కార్యక్రమాలు డొల్ల అని తేలాయి

# పాఠశాలల నిర్వహణకు నిధులేవి?

**- జిల్లాలో నిధులు లేక కేటాయించని అధికారులు**
**- పారిశుధ్య నిర్వహణ లోపంతో విద్యార్థుల ఇబ్బందులు**



**పెద్దపల్లి :** ప్రభుత్వ పాఠశాలల పరిసరాలను పరిశుభ్రం చేసే వారు లేకపోవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను బట్టి స్వీపర్లు, స్కావెంజర్లను నియమించుకోవాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసి నెల రోజులు కావస్తోంది. ఇప్పటివరకు నిధులు కేటాయించకపోవడంతో పరిసరాలు బాగా లేక విద్యార్థులు సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నారు. డిస్ట్రిక్ట్ మినరల్ ట్రస్టు ఫండ్(డీఎంఎఫ్‌టీ) నుంచి మూడు మాసాలకోసారి నిధులను అమ్మ ఆదర్శ కమిటీలకు కేటాయించాలని పాఠశాల విద్యా శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆ మేరకు జిల్లా విద్యా శాఖ అధికారులు కలెక్టర్‌కు ఫైల్ పెట్టగా, డీఎంఎఫ్‌టీలో నిధులు లేవని, ఆ ఫైలును తిరిగి పంపిస్తూ, పాఠశాల విద్యా శాఖ డైరెక్టరేట్‌కు పంపించాలని సూచించారని సమాచారం. పాఠశాలలు ఏడాదిలో 10 మాసాలు నడుస్తాయి. రెండు మాసాలు వేసవి సెలవులకే పోతాయి. విద్యార్థుల సంఖ్యను బట్టి విద్యా శాఖాధికారులు ఏ పాఠశాలకు ఎంత మంది స్వీపర్లు, స్కావెంజర్లు అవసరమో గుర్తించారు. వారికి నెలకు 25 లక్షల 9 వేల రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని అంచనా వేశారు. 10 మాసాలకు 2 కోట్ల 50 లక్షల 90 వేల రూపాయలు అవసరం ఉంటాయని పేర్కొన్నారు. పాఠశాలల్లో అటెండర్లు, స్వీపర్లు లేక పాఠశాలలను పరిశుభ్రం చేసేవారు కరువయ్యారు. ప్రభుత్వం ప్రతి ఏటా పాఠశాలల నిర్వహణకు అరకొరగా ఇచ్చే గ్రాంట్లు సరిపోక నానా కష్టాలు పడ్డారు. ఇక నుంచి పాఠశాలలకు ఉచితంగా విద్యుత్ ఇస్తామని, పాఠశాలల నిర్వహణకు ఇచ్చే గ్రాంటు పెంచుతామని గత నెల 2వ తేదీన పదోన్నతి పొందిన ఉపాధ్యాయులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్వహించిన సమావేశంలో హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ మేరకు పాఠశాలల నిర్వహణకు విద్యార్థుల సంఖ్యను బట్టి నెలకు 3 వేల నుంచి 20 వేల రూపాయలు విడుదల చేయనున్నట్లు రాష్ట్ర విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్రా వెంకటేశం జీవో నంబర్ 21 ద్వారా ఉత్తర్వులు జారీ చేశారు. ఆ డీఎంఎఫ్‌టీ నుంచి నిధులను వాడుకోవాలని జీవోలో పేర్కొన్నారు.

**అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు నిర్వహణ బాధ్యత...**

పాఠశాలల నిర్వహణ బాధ్యతను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అప్పగించారు. 1 నుంచి 30 మంది వరకు విద్యార్థులు గల పాఠశాలలకు 3 వేలు, 31 నుంచి 100 మంది వరకు విద్యార్థులు గల పాఠశాలలకు 6 వేలు, 101 నుంచి 250 మంది విద్యార్థులు గల పాఠశాలలకు 8 వేలు, 251 నుంచి 500 మంది విద్యార్థులు గల పాఠశాలలకు 12 వేలు, 501 నుంచి 700 మంది విద్యార్థులు గల పాఠశాలలకు 15 వేలు, 750 మందికి పైగా విద్యార్థులు గల పాఠశాలలకు 20 వేల రూపాయలు కేటాయిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ నిధులతో పాఠశాలల్లో గల మరుగుదొడ్లను శుభ్రం చేయడం, మొక్కలకు నీళ్లు పోయడం, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ పనులు చేసేందుకు సర్వీస్ వర్కర్లు, స్కావెంజర్లను నియమించుకోవాలన్నారు. పాఠశాలల నిర్వహణ బాధ్యతను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకే అప్పగించారు. ఆయా పాఠశాలలకు కేటాయించే నిధులను మూడు నెలలకు సంబంధించి అడ్వాన్స్‌గా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఖాతాల్లో జమ చేయాలని పేర్కొన్నారు. దీంతో జిల్లాలో డీఎంఎఫ్‌టీ నిధులు లేక పాఠశాలల్లో స్కావెంజర్లు, సర్వీస్ వర్కర్లను నియమించలేకపోతున్నారు. దీంతో పాఠశాలల్లో పారిశుధ్య నిర్వహణ, పరిసరాలు పరిశుభ్రంగా లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. జిల్లాలో బొగ్గు గనులు, ఇసుక క్వారీలు, క్రషర్ క్వారీలు, సిమెంట్ పరిశ్రమ ఉండగా, వాటి ద్వారా, ఏడాదికి 120 నుంచి 140 కోట్ల రూపాయల వరకు జమ కావాల్సి ఉంటుంది. ఆ నిధులన్నీ నేరుగా రాష్ట్ర ప్రభుత్వానికే వెళుతున్నాయి. జిల్లాకు 550 కోట్ల డీఎంఎఫ్‌టీ నిధులు రావాల్సి ఉన్నాయి. అవి విడుదల కాకపోవడంతో ఆ నిధులతో చేపట్టిన పనులు నిలిచిపోయాయి. పనులు చేసిన కాంట్రాక్టర్లకు ఆరు మాసాల నుంచి బిల్లులు చెల్లించడం లేదు. జిల్లా డీఎంఎఫ్‌టీలో ఒక్క రూపాయి కూడా లేదని అధికారులు చెబుతున్నారు. దీంతో పాఠశాలల నిర్వహణకు డీఎంఎఫ్‌టీ నుంచి కేటాయించలేకపోతున్నారు. పాఠశాలల నిర్వహణకు విద్యా శాఖ నుంచే నేరుగా నిధులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లితండ్రులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# సీసీకెమెరాల ఏర్పాటుతో నేరాల గుర్తింపు

**- పట్టణాల్లో ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సాహం - పలు పట్టణాల్లో సహకారాం అందిస్తున్న దాతలు**



**హైదరాబాద్ :** శాంతి భద్రతల పరిరక్షణలో సీసీకెమెరాల పాత్ర కీలకంగా మారింది. దీంతో పోలీసులు వీటిని ఏర్పాటు చేసేందుకు ఎక్కడిక్కడ ప్రోత్సహిస్తున్నారు. సిసి కెమెరాల ఏర్పాటుకు సంఘాలను పిలిచి మాట్లాడుతున్నారు. ఓ మోస్తరు పట్టణంలో ఇప్పుడు వీటి ఏర్పాటు సాగుతోంది. 33 జిల్లాల కేంద్రాలతో పాటు చోటమోటా పట్టణాల్లో కూడా వీటి ఏర్పాటుకు ప్రోత్సహిస్తున్నారు. స్థానికంగా ఉన్న వ్యాపారులను ఇతరలను పిలిచి మాట్లాడుతున్నారు. ఇటీవల అనేక కేసుల్లో సిసి కెమెరాల ఫుటేజీ బాగా పనికి వస్తోంది. నేరస్తులను గుర్తించి పట్టుకోవడంలో అవి కీలకంగా మారాయి. అందుకే కాలనీలు మొదలు,రోడ్లకు ఇరువైపులా వీటిని ఏర్పాటు చేసేందుకు ప్రోత్సహిస్తున్నారు. దాతల నుంచి సహకారం తీసుకుని సిసి కెమెరాల ఏర్పాటును చేయిస్తున్నారు. సిసి కెమెరాలు ఉన్నచోట జరిగే నేరాల్లో త్వరాగా ఫలితాలు వస్తున్నాయని పోలీస్ అధికారులు కూడా ప్రకటించారు. ఇకపోతే నగరంలో పది లక్షల సీసీ కెమెరాల ఏర్పాటే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు గతంలోనే డిజిపి తెలిపారు. ప్రజా భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటు అనివార్యమన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుతోనే గొలుసు చోరీలను నివారించ గలిగారు. సీసీ కెమెరాలు అలసిపోయేవి కావని, 24గంటలు పనిచేస్తూనే ఉంటాయని, దీని ద్వారా నేరగాళ్ల ఆచూకిని త్వరగా గుర్తించే వీలుంటుందన్నారు. పోలీస్ సిబ్బంది ఉన్న ఎనిమిదిగంటల మాత్రమే నిఘా ఉండగలరని, అంతకుమించి ఉండే పరిస్థితి ఉండదు. ఒకవేళ నేరగాళ్లను గుర్తించిన కేసుల సమయంలో సాక్ష్యులుగా వీరు ఉండలేరని, అదే సీసీ కెమేరాలైతే నిజనిర్ధారణ వేగంగా అవుతుందన్నారు. కోర్టుల్లో కూడా సీసీ కెమెరాల ద్వారా ఎటువంటి సంశయం లేకుండా శిక్షలు విధించే అవకాశాలు ఉంటాయి. అందుకే నగరంలో అన్ని ప్రాంతాల్లో ఈ సీసీ కెమేరాలను ఏర్పాటు చేస్తున్నామని అధికారులు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రధాన ప్రాంతాల్లో ఈ సీసీ కెమేరాలు ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్రాన్ని నేరరహిత రాష్ట్రంగా తయారు చేసేందుకు పోలీస్‌శాఖ విశేషంగా కృషి చేస్తున్నది. దానికి ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తున్నది. దేశంలోనే తెలంగాణ పోలీసింగ్‌కు మంచి గుర్తింపు కూడా వచ్చింది. దానిని కాపాడుకుంటూ మరింత పేరుపొందేలా, ప్రజల్లో భరోసా కల్పించేలా ముందుకు సాగుతున్నారు. ఇటీవల అనేక కేసుల పరిష్కారంలో సిసి కెమెరాల ఫుటేజీ కీలకంగా మారింది.

# పడగొట్టిన ప్రజాస్వామ్యం.. తొడగొడుతోంది !



చాలాకాలం తరవాత అంటే...పదేళ్ల తరవాత పార్లమెంటులో ప్రజాస్వామ్యం కనిపిస్తోంది. గతంలో లాగా ప్రధాని మోడీ కాలర్ ఎగరేసే పరిస్థితి లేదు. పూర్తిస్థాయి మెజార్టీ లేకపోవడంతో..చిన్నచూపు చూసిన నేతల ముందు మోకరిల్లక తప్పని పరిస్థితి ఏర్పడింది. అలాగే విపక్షం కూడా బలంగా ఉంది.దేశ ప్రజాస్వామ్యంలో ఇదో మార్పుగా చూడాలి. అందుకే పార్లమెంటులో చర్చలకు అవకాశం వస్తోంది. విపక్ష సభ్యులు స్వేచ్ఛగా తమ గళాన్ని వినిపిస్తున్నారు. స్పీకర్ ఓం బిర్లా కూడా విపక్ష సభ్యులకు గౌరవం ఇచ్చి వారిని చర్చలో పాల్గొనేలా చేస్తున్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానంలో భాగంగా విపక్షనేత రాహుల్, సమాజ్‌వాదీ నేత అఖిలేశ్ యాదవ్ తదితరులు పార్లమెంటులో నిర్భయంగా తమ అభిప్రాయాలను వెల్లడించారు. అందులో తప్పులు తీసేస్తే..నిజాలు కూడా చాలా ఉన్నాయి. వారి విమర్శలను సూచనలుగా తీసుకుంటే ప్రజలకు మేలు కలుగుతుందని మోడీ గుర్తించాలి. పార్లమెంటులో ఈ పరిణామం ఇక బిజెపిలో కూడా రావాల్సి ఉంది. ఎందుకంటే బిజెపిలో అంతర్గత ప్రజాస్వామ్యం లేకుండా పోయింది. ఏ అంశంపైనా, తీసుకునే నిర్ణయంపైనా పార్టీలో చర్చించిన దాఖలాలు లేవు. గత పదేళ్లుగా నిరంకుశ విధానాలు సాగాయి. దేశం ఎటు పోతుందో ..ఏ నిర్ణయం తీసుకుంటున్నారో కూడా తెలియదు. ఎంతో హుందాగా, దేశం కోసం వాజ్‌పేయ్, అద్వానీ లాంటి వారు భారతీయ జనతా పార్టీని ఏర్పాటు చేసి,ప్రజల్లో కొత్త ఆశలను నింపారు. బిజెపిని ప్రజాస్వామ్య పార్టీగా, దేశ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే పార్టీగా తీర్చిదిద్దారు. కానీ వారి ఆశలు అడియాశలు అయ్యాయి. పెద్దలంతా తెరమరుగయ్యారు. పాతతరం నేతలకు ప్రవేశం లేకుండా చేశారు. ఒక క్రమపద్ధతిలో వారిని తప్పించారు. పార్టీలోనూ,పార్లమెంట్ లోనూ సీనియర్లు అన్న వాసన లేకుండా చేశారు. ఇప్పుడు పార్టీలో ఇద్దరి పెత్తనమే సాగుతోంది. అందుకే పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం కొరవడ్డది. చాయ్‌వాలాగా చెప్పుకుంటున్న మోడీ అధికారం చేపట్టిన తరవాత చేస్తున్న విన్యాసాలతో భారత ప్రజలు నానా ఇక్కట్లు పడుతున్నారు. గత యూపిఎ ప్రభుత్వాన్ని గద్దె దింప, మోడీని అందలం ఎక్కించినందకు పదేళ్లుగా నానా అవస్థలు పడుతున్నారు. ప్రధానంగా గ్యాస్ ధరలు, జిఎస్టీ వాతలు చాలు.. ఈ దేశ ప్రజలు ఎంతగా దుర్భర జీవితాలు అనుభవిస్తున్నారో చెప్పడానికి. ఇకపోతే నిరుద్యోగం ఎలాగూ పెరిగింది. ఉద్యోగ కల్పన లేదు. చివరకు ఆర్మీలో కూడా అగ్నివీర్ పథకం పేరుతో నాలుగేళ్ల సర్వీస్‌తో ఉద్యోగాల భర్తీ మొదల య్యింది. ఇంతకన్నా దారుణం ఉంటుందా అన్నద ఇచూడాలి. ఇకపోతే ఉద్యోగాల భర్తీ అన్నదే మర్చి పోయారు. సంస్థలను తెగనమ్మేయడం, బ్యాంకులను ముంచినోళ్లు దేశం దాటివెళ్లినా..చూస్తూ ఉండడం చూస్తున్నాం. ప్రజలు మామూలు బట్టలు కూడా కట్టుకోలేని దుస్థితిలో ఉంటే మోడీ మాత్రం ఖరీదైన సూట్లు వేస్తుంటారు. కట్టిన బట్ట మళ్లీ కట్టకుండా రంగురంగుల ఖరీదైన బట్టలు వేస్తున్నారు. చాయ్ అమ్మిన వ్యక్తి ఇంతగా ఎదిగినందుకు భారతీయ ప్రజలు ఆనందించాల్సిందే. అలా అందరూ ఎదిగితేనే మనదేశ జిడిపి, ఆర్థిక వ్యవస్థ బాగా ఎదిగినట్లుగా మోడీ ఎప్పుడు గుర్తిస్తారో చూడాలి. ఈ క్రమంలో పదేళ్ల కాలం గిర్రున తిరిగింది. అయోధ్య, 370 ఆర్టికల్ పేరు చెప్పి ఓట్లు అడిగినా ప్రజలు నమ్మలేదు. మోడీ పాలనలో నిజాయితీ లేదని గుర్తించారు. అందుకే అయోధ్యలోనూ ఓడించారు. ఇవన్నీ సత్యాలు. ఈ సత్యాలు మాట్లాడితే మోడీకి కోపం వస్తుంది. గత పదేళ్లలో విపక్షం గట్టిగా లేకపోవడం వల్ల వారిని గెంటివేసి పాలన చేశారు. ఇప్పుడా పరిస్థితి లేదు. భారత ప్రజాస్వామ్యం గొప్పదనం ఇప్పుడు కనిపిస్తోంది. గడచిన పదేళ్లలో నరేంద్ర మోడీ నాయకత్వాన కేంద్ర ప్రభుత్వం తప్పులను ఎత్తిచూపే అవకాశం వచ్చింది. రాష్ట్రపతి ప్రసంగంలో కనిపించిన అతిశయాలను ఎండగట్టే ప్రయత్నాలు మొదలయ్యాయి. ఎన్నికల అనంతరం ఏర్పడిన కొత్త ప్రభుత్వ విధానాలను వెల్లడించాల్సిన రాష్ట్రపతి ప్రసంగం సొంత డబ్బా కొట్టుకునేలాపాత చింతకాయ పచ్చడిలా సాగింది. నీట్ దోషులను శిక్షిస్తామనడం తప్ప కొత్త విషయమేమీ చెప్పలేదు. పేపర్ లీక్ దోషుల్లో ఇసుమంత భయం కూడా లేకుండా పాలన సాగుతోంది. ఇటీవలి ఎన్నికల్లో ప్రజలు ప్రధానమైనవిగా భావించిన అధిక ధరలు, పెరిగిన నిరుద్యోగం వంటి సమస్యలను వాటికి పరిష్కారాలను లేదా కనీస ఉపశమనం కల్పించడం గురించైనా ప్రస్తావించలేదు. కేంద్ర దర్యాప్తు సంస్థలను బిజెపి రాజకీయ ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేస్తున్న వైనాన్ని పదేపదే విమర్శిస్తున్నా వాటిగురించి ప్రస్తావించ కుండా ప్రభుత్వ సుపరిపాలన గురించి గొప్పలు చెప్పారు. ఎన్నికల్లో ముఖ్యంగా చర్చనీయాంశమైన అగ్నిపథ్ ఊసే ఎత్తలేదు. ముఖ్యమైన ఎలాంటి చర్చ లేకుండా గిలెటెన్ చేయడం, సభలో హోంమంత్రి వివరణ ఇవ్వాలని కోరినందుకు 140 మంది ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్ చేయడం వంటివన్నీ ఇక గతంలో చూశాం. గత పదేళ్లుగా దేశంలో మోడీ ప్రభుత్వం అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగిస్తున్న సంగతి వదిలేసి 1975 ఎమర్జెన్సీ గురించి రాష్ట్రపతి తన ప్రసంగంలో ప్రస్తావించారు. పార్లమెంటు ఉభయ సభల్లో ఎలాంటి చర్చ లేకుండా ఆమోదింపజేసుకున్న అనేక చట్టాలు అమలులోకి వచ్చాయి. మహిళా రిజర్వేషన్ చట్టం ఇంకా ఆచరణకు రాకపోయినా మహిళా సాధికారతకు ఎంతగానో కృషి జరిగిందని చెప్పుకోవడం దారుణం. వ్యవసాయ చట్టాలను తేవడం, వదిలించుకోవడం కూడా జరిగింది. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్న హామీలను తుంగలో తొక్కారు. అందుకే ప్రజలు గడచిన రెండు సాధారణ ఎన్నికలకు భిన్నంగా బిజెపికి సొంతంగా మెజార్టీని ఇవ్వలేదు. అయినా మోడీ-అమిత్ షా ద్వయం గతంలో మాదిరిగానే పాలన సాగించా లని ప్రయత్నిస్తున్నారు. అందుకే బీజేపీ వాళ్లు హిందువులే కాదని లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ నిర్మొహమాటంగా అన్నారు. భయాన్ని, విద్వేషాన్ని, అబద్దాలను వ్యాపింపజేయడం హిందూధర్మం కాదని చెప్పారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సభలో రాహుల్‌గాంధీ విపక్ష నేత హోదా లో తొలిసారిగా మాట్లాడారు. నిజంగా గతంలో ఇలా మాట్లాడే అవకాశం ఎవరికీ లేదు. ఇప్పుడు విపక్ష సభ్యులు మాట్లాడే అవకాశం తెచ్చుకున్నారు. అధికార కూటమితో తలపడేంతగా విపక్ష బలం పెరిగింది. రాహుల్, అఖిలేశ్ యాదవ్ల ప్రసంగంలో పచ్చి నిజాలు ఉన్నాయి. ప్రజలు ఆకలిబాధలు లెక్కలేయాని అఖిలేశ్ చేసిన వ్యాఖ్యలు దేశంలోని పరిస్థితులకు అద్దం పట్టింది. జిడిపి లెక్కలు, దేశం ఆర్థికంగా ఐదో స్థానంలో ఉందన్న లెక్కలు అబద్దాలని తేల్చేశారు. మొత్తంగా ప్రజాస్వామ్యం తలెత్తుకుంది. అందుకు పార్లమెంటులో సాగుతున్న ప్రసంగాలే నిదర్శనంగా చూడాలి.

# డిజిటల్ అరెస్ట్‌లు..పారాహుషార్..!

డిజిటల్ అరెస్ట్..ఇప్పుడీ భయం ప్రపంచాన్ని వణికిస్తోంది. కరోనాను మించి భూతంలా వెన్నాడుతోంది. అనేకులు మోసపోతున్నారు. బెదరించి..బ్లాక్ మెయిల్ చేయడం ద్వారా ఖాతాలను కొల్లగొట్టేస్తున్నారు. ఇలాంటి ఫేక కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి. మోసం చేస్తున్నాడని గుర్తించి పోలీసులను అప్రమత్తం చేయాలి. ఓ రకంగగా ఇలాంటి కాల్స్ వస్తే తిరస్కరించడమే మేలు. డిజిటల్ అరెస్ట్‌ల క్రమంలో భారత్ అప్రమత్తం అయ్యింది. బాధితులు హేతుబద్ధంగా ఆలోచించే వ్యవధి ఇవ్వరాదనే సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్టు, తక్షణం స్పందించకపోతే చట్టపరమైన చర్యలు వంటి మాటలతో భయపెట్టాలని చూస్తున్నారు. దేశీయంగా ప్రభుత్వ ఏజెన్సీలు అధికారిక లావాదేవీలకు వాట్సప్ లేదా స్కైప్ వంటి వేదికలను ఉపయో గించవు. ఎవరైనా ఫోన్‌కాల్ లేదా ఈమెయిల్ ద్వారా సంప్రదించి.. మీ చట్టవ్యతిరేక కార్యకలాపాలపై దర్యాప్తు చేస్తున్నామని చెబితే బెంబేలు పడిపోకుండా అవతలి వ్యక్తులతో మాట్లాడి వారి గుర్తింపును ధ్రువీకరించుకోవాల్సి ఉంటుంది. మోసగాళ్లు మిమ్మల్ని మభ్యపెట్టి బ్యాంకు ఖాతాల నుంచి పెద్ద మొత్తంలో డబ్బు బదిలీ చేయాలని ఒత్తిడి తెస్తారు. ఇటువంటి సందర్భాల్లో మన భయం వారి పని సులువు చేస్తున్నదనే విషయాన్ని గుర్తించాలి. చట్టబద్ధమైన ఏజెన్సీలు ఏవీ తక్షణం డబ్బు పంపాలని ఒత్తిడి తీసుకురావు. సైబర్ నేరాలకు స్పందించే ముందు ఒక క్షణం ప్రశాంతంగా ఆలోచించాలి. తెలియని నంబర్లకు ఫోను ద్వారా, వీడియోకాల్స్ ద్వారా వ్యక్తిగత సమాచారం, ఆర్థికపరమైన వివరాలు ఇవ్వరాదు. పెరుగుతున్న సైబర్ నేరాల నుంచి రక్షించుకోవాలంటే మరింత జాగ్రత్తగా, ఎప్పటికప్పుడు ఇటువంటి పరిణామాలు తెలుసుకొంటూ ఉండటం అవసరం. ఒక్కోసారి చట్టబద్ధమైన సంస్థల లోగోలు కూడా మోసగాళ్లు వాడుతుంటారు. లాటరీ తగిలిందనే సందేశాలు వచ్చినపుడు గుడ్డిగా నమ్మడం, దురాశకు పోవడం చేస్తే సులువుగా దోచేస్తారు. వైద్య చికిత్సల కోసమని, ఫేక్ ఛారిటీ అప్పీళ్లతో భావోద్వేగాలను బలహీనతగా వాడుకునే కుంభకోణాలు, చట్టబద్ధమైన హైరింగ్ పోర్టల్స్ లేదా సామాజిక మాధ్యమాల్లో నకిలీ ఉపాధి పోస్టులు పెట్టి నిరుద్యోగులను మోసగించే వైనాలు కూడా ఉంటున్నాయి. వినియోగదారులకు సాంకేతిక పరిజ్ఞానం లేకపోవడం ఆసరాగా చేసుకొని వైరస్ గురించి హెచ్చరించడం ద్వారా రహస్యంగా కంప్యూటర్‌ను యాక్సెస్ చేసి సున్నితమైన వ్యక్తిగత సమాచారం అపహరిస్తారు. త్వరగా డబ్బు సంపాదించాలనే బలహీనతను ఆసరాగా చేసుకొని పెట్టుబడి కుంభకోణాలు, ఫేక్ ఆన్‌లైన్ స్టోర్లతో క్యాష్ ఆన్ డెలివరీ మోసాలు కూడా పెరుగుతున్నాయి. పొరపాటున మన ఖాతాకు పంపిన డబ్బు వెనక్కు ఇవ్వాలని కోరడం.. ఓటీపీలు అడగటం.. డ్రగ్స్ పార్శిళ్లు వచ్చాయనే బెదిరింపులు, తక్కువ వడ్డీకి రుణాలు ఇవ్వజూపటం వంటి ఎత్తుగడల్లో సైబర్ నేరగాళ్లు నైపుణ్యం సాధించారు. దేశంలో ఆన్‌లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో డజనుకు పైగా సూచనలతో ప్రజలను అప్రమత్తం చేస్తూ సీఈఆర్‌టీ-ఐఎన్' కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం ఆఫ్ ఇండియా అత్యవసర పబ్లిక్ అడ్వయిజరీని జారీ చేసింది. భారత సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీ విడుదల చేసిన మార్గదర్శకాల్లో పేర్కొంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం 'మన్ కీ బాత్'లో సైబర్ నేరాల గురించి ప్రజలను హెచ్చరించారు. అసలు 'డిజిటల్ అరెస్టు' అన్నదే పెద్ద ఆన్‌లైన్ కుంభకోణమని సీఈఆర్‌టీ-ఐఎన్ తెలిపింది. నిజానికి వారు ప్రదర్శించే ఒత్తిడి వ్యూహాలకు లొంగరాదని సీఈఆర్‌టీ-ఐఎన్ తన అడ్వయిజరీలో ప్రజలను కోరింది.'డిజిటల్ అరెస్టు'ల పేరిట ఆన్‌లైన్‌లో జరుగుతున్న మోసాలను ప్రధాని మోదీ ఏకంగా మన్‌కీబాత్‌లో ప్రస్తావించి.. అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించడంతో అందరి దృష్టి వీటిపై పడింది. ఇటీవల వీటికి సంబంధించిన కీలక సమాచారాన్ని కేంద్ర హోం మంత్రిత్వశాఖ వెల్లడించింది. దేశంలో చోటుచేసుకొంటున్న డిజిటల్ అరెస్టులు, ట్రేడింగ్, రొమాన్స్ స్కామ్‌లు, ఇన్వెస్ట్‌మెంట్ మోసాల్లో దాదాపు 46శాతం మూడు దేశాల నుంచే జరుగుతున్నట్లు గుర్తించారు. వాటిల్లో పొరుగున్న మయన్మార్, లావోస్, కంబోడియా కేంద్రంగా ఈ ముఠాలు రెచ్చిపోతున్నాయని వెల్లడించింది. ఇప్పటివరకు మొత్తంగా బాధితులు దాదాపు రూ.1,776 కోట్లు నష్టపోయారని గణాంకాలు చెబుతున్నాయి. ఇలాంటిమోసపూరిత కాల్స్..బెదిరింపులపై ఎప్పటికప్పుడు అప్రమత్తం కావాలి. ప్రజలు ఒక్క క్షణం ఆలోచించి అడుగువేస్తే డిజిటల్ అరెస్టుల మోసం నుంచి రక్షణ పొందవచ్చు. నిజానికి డిజిటల్ మోసాలపై ఆందోళన చెందవద్దు. అప్రమత్తతతో ఉంటే చాలని గుర్తించాలి. నిజానికి మోసగాళ్లు ప్రజల వ్యక్తిగత వివరాలు సేకరించి, ఆ తర్వాత భయపెడతారు. మనకే ఆశ్చర్యం కలిగించేలా మీ సమాచారాన్ని సేకరిస్తారు. ఆ తర్వాత తమ ఆహార్యంతో ప్రభుత్వ కార్యాలయంలో ఉన్నామనే భ్రమ కల్పిస్తారు. వారెంతగా మిమ్మల్ని భయపెడతారంటే.. మనకుకు ఆలోచించుకునే సమయం కూడా ఇవ్వరు. ఇప్పటికిప్పుడు తాము చెప్పినట్లు చేయకపోతే అరెస్టు తప్పదని మానసిక ఒత్తిడి తెస్తారు. దీంతో కొందరు భయంతో కష్టార్జితం మొత్తాన్ని వారికి కట్టబెడుతున్నారు. అందుకే అప్రమత్తంగగా ఉండాలి. ఒకవేళ నేరగాళ్ల నుంచి ఫోన్‌కాల్స్ వస్తే బెదిరిపోవద్దు. వీలైతే స్క్రీన్‌షాట్ తీసి, కాల్‌ను రికార్డు చేయాలి. డిజిటల్ అరెస్టు అనేది మన చట్టాల్లో లేదు. అది ముమ్మాటికీ మోసం, వంచన, అబద్ధం. ఇలాంటి పనులు చేస్తున్నవారు సమాజానికి శత్రువులు ఆనే గుర్తించాలి. కాల్ చేసిన వారి గురించి అస్సుల పట్టించుకోవద్దు. ఎలాంటి బెదిరింపులు, ప్రలోభాలకు లొంగగవద్ద. సాధ్యమైనంత వరకు కాల్స్ కట్ చేయాలి. బెదరింపులకు పాల్పడే వారిని గుర్తించి ఫిర్యాదు చేయాలి. అంతేగాకుండా మన తోటివారితో చర్చించాలి.

# సత్వర న్యాయం.. చట్టాల లక్ష్యం కావాలి !



బాధితులకు న్యాయం చేయడంతో పాటు..సత్వర న్యాయం మన చట్టాల లక్ష్యం కావాలి. పాలకులు వారి అవసరాలకు అనుగుణంగా మార్చుకుంటున్న చట్టాలను కూడా చర్చించాలి. చట్టం ఎవరికైనా ఒక్కటే అన్న భావన ప్రజల్లో రావాలి. రాజకీయ నాయకులు చట్టాల నుంచి తప్పించుకోకుండా కఠిన చర్యలు తీసు కోవాలి. ఆ మేరకు చట్టాల అమలులో ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాలి. ఉదాహరణకు అధికారంలో ఉన్నప్పుడు చేసిన తప్పుడు పనులకు సంబంధించి విచారణలు వేగవంత కావాలి. బ్రిటిష్ కాలం నాటి చట్టాలను పూర్తిగా సంస్కరించి భారతదేశానికి అనుగుణంగా చట్టాల రూపకల్పన జరగాలి. ఐపిసి, సిఆర్‌పిసిల స్థానంలో కొత్తగా తీసుకుని వచ్చిన చట్టాలను స్వాగతించాల్సిందే. ఓ రకంగా చెప్పాలంటే భారత న్యాయ వ్యవస్థలో నూతన అధ్యాయానికి తెరలేచింది. మన దేశంలో బ్రిటిష్ వలస పాలన నుంచి కొనసాగుతున్న భారత శిక్షా స్మృతి(ఐపీసీ), నేర శిక్షాస్మృతి (సీఆర్‌పీసీ), భారత సాక్ష్యాధార చట్టం కనుమరుగు కానున్నాయి. వాటి స్థానంలో గతేడాది పార్లమెంటు ఆమోదించిన భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య అధినియమ్(బీఎస్ఏ) ఆదివారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి వచ్చాయి. జీరో ఎఫ్ఐఆర్, పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండానే ఆన్‌లైన్‌లో ఫిర్యాదు నమోదు, ఎస్సెమ్మెస్ లాంటి ఎలక్ట్రానిక్ మాధ్యమాలతో సమన్ల జారీ లాంటి అత్యాధునిక పద్ధతులు కొత్త చట్టాలతో న్యాయవ్యవస్థలోకి వచ్చాయి.. వీటిని తేవడంలో కీలక పాత్ర పోషించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ, భారతీయుల కోసం భారతీయులు ఈ చట్టాలను రూపొందించారు. దీంతో ఇక వలస పాలన నాటి నేర న్యాయచట్టాలు శాశ్వతంగా కనుమరుగుకానున్నాయి. కొత్త చట్టాల ఆత్మ, శరీరం, స్ఫూర్తి అంతా భారతీయమేనని తెలిపారు. ఈ కొత్త చట్టాల ప్రకారం.. క్రిమినల్ కేసుల్లో విచారణ పూర్తయిన 45 రోజుల్లోగా కచ్చితంగా తీర్పు వెలువడాలి. ఇందుకు అనుగుణంగా ఖచ్చితంగా పనిచేయాల్సి ఉంటుంది. తొలి విచారణ జరిగిన 60 రోజుల్లోపు అభియోగాలు నమోదు చేయాలి. వ్యవస్థీకృత నేరాలను, ఉగ్ర చర్యలను కొత్త చట్టాల్లో స్పష్టంగా నిర్వచించారు. రాజద్రోహం అనే పదాన్ని తొలగించారు. అయితే దేశ సార్వభౌమత్వం, సమగ్రతలకు భంగం కలిగించే చర్యలను శిక్షార్హం చేశారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల కోసం కొత్త అధ్యాయాన్ని చేర్చారు. కొత్త చట్టాల ప్రకారం.. చిన్నారులపై సామూహిక అత్యాచారానికి పాల్పడితే మరణశిక్ష లేదా యావజ్జీవశిక్ష పడనుంది. రద్దయిన ఐపీఎస్‌లో కొన్ని సెక్షన్లు సంక్లిష్టంగా ఉండేవి. ఏ నేరం ఏ సెక్షన్ కిందకు వస్తుందన్న విషయంలో కాస్త గందరగోళం ఉండేది. వాటిని ప్రస్తుతం సరళతరం చేశారు. భారతీయ శిక్షా స్మృతి(ఐపీసీ)లో 511 సెక్షన్లు ఉంటే భారతీయ న్యాయ సంహితలో ఆ సంఖ్యను 358కి కుదించారు. ఐపీసీలోని 6 నుంచి 52 సెక్షన్ల మధ్య ఉన్న పలు నిర్వచనా లను ఒక సెక్షన్ కిందకు తెచ్చారు. 18 సెక్షన్లను ఇప్పటికే రద్దు చేశారు. పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేయడం, చిన్నారులపై సామూహిక అత్యాచారం, మూకదాడి తదితర నేరాలకు ఐపీసీలో ప్రత్యేకంగా సెక్షన్లు లేవు. దీంతో గందరగోళం ఏర్పడేది. భారతీయ న్యాయ సంహితలో ఆ లోటును పూడ్చారు. ఇందుకు సంబంధించి చట్టాలను రూపొందించారు. క్రిమినల్ కేసుల్లో దర్యాప్తు మరింత పకడ్బందీగా జరగడానికి వీలుగా తీవ్రమైన నేరాల్లో సాక్ష్యాల సేకరణకు ఫోరెన్సిక్ నిపుణులు సంఘటన స్థలాన్ని సందర్శించడాన్ని తప్పనిసరి చేశారు. దాదాపు 150 ఏళ్లుగా అమలులో ఉన్నచట్టాలకు పాతరేయడం ఓ మంచి పరిణామంగా చేయాలి. ఇందుకు అనుగుణంగా పోలీసులు, న్యాయస్థానాలను కూడ ఆసన్నద్ధం చేయాలి. ఇప్పటికే అనేక దశలుగా పోలీస్‌లకు శిక్షణ శిబిరాలు నిర్వహించారు. కంప్యూటర్ వ్యవస్థలో అవసరమైన మార్పులు చేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మరింత పారదర్శకంగా దర్యాప్తు, న్యాయవిచారణ చేసేందుకు కొత్త చట్టాలు ఊతమిస్తాయని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. ఫిర్యాదు అందిన 24 గంటల్లోగా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి. 14 రోజుల్లోగా దర్యాప్తు చేపట్టి కేసును కొలిక్కి తేవాలన్న ప్రాథమిక లక్ష్యం ఇందులో కనిపిస్తోంది. మహిళలపై కొన్ని నేరాలకు సంబంధించి బాధితురాలి వాంగ్మూలా న్ని మహిళా మేజిస్ట్రేట్ ముందు నమోదు చేయాల్సి ఉంటుంది. వారు లేని పక్షంలో మహిళా సిబ్బంది సమక్షంలో పురుష మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చాలి. బాధితులత ోపాటు నిందితులు కూడా ఎఫ్ఐఆర్ నకళ్లను ఉచితంగా పొందే వీలుంటుంది. వీటితోపాటు పోలీస్ రిపోర్టు, ఛార్జిషీటు, స్టేట్‌మెంట్లు, ఇతర డాక్యుమెంట్లను 14 రోజుల్లోగా పొందవచ్చని కొత్త చట్టం పేర్కొంటోంది. ఇదే క్రమంలో కేసు విచారణలో అనవసర జాప్యాన్ని నివారించడానికి, సకాలంలో న్యాయం అందేలా చేయడానికి, న్యాయస్థానాలు కూడా గరిష్ఠంగా రెండు వాయిదాలు మాత్రమే మంజూరు చేస్తాయి.సాక్షుల భద్రతను వారి సహకారాన్ని దృష్టిలో ఉంచుకుని, సాక్షుల రక్షణ పథకాన్ని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తప్పని సరిగా అమలు చేయాల్సి ఉంటుంది. అత్యాచార నేరాల కేసుల్లో బాధితురాలి వాంగ్మూలాన్ని ఆడియో, వీడియో ద్వారా పోలీస్‌లు నమోదు చేయాల్సి ఉంటుంది. మహిళలు, దివ్యాంగులు,దీర్ఘకాల వ్యాధిగ్రస్తులతో పాటు 15 ఏళ్ల లోపు పిల్లలు, 60 ఏళ్ల కంటే ఎక్కువ వయసు వారు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లడం నుంచి మినహాయింపు ఉంటుంది. వారు తాము నివాసం ఉన్న చోటే పోలీస్‌ల సాయం పొందవచ్చు. స్వల్ప నేరాలకు సంబంధించి నేరస్థులకు సమాజ సేవచేసే అవకాశాన్ని కొత్త చట్టాలు కల్పిస్తున్నాయి. ఆర్థిక సంబంధ నేరాల్లో నిందితుల ఆస్తులు, నేరం ద్వారా సంక్రమించిన సొమ్ముతో వారు కొన్న స్థిర, చరాస్తులనూ జప్తు చేసే అధికారం పోలీస్‌లకు ఉంటుంది. సాక్షుల వాంగ్మూలాలు, ఆడియో, వీడియో సాక్షాలన్నింటినీ జాతీయ స్థాయిలో ఏర్పాటు చేసిన డిజి లాకర్‌లో భద్ర పరుస్తారు. క్రైం అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ సిస్టం (సీసీటీఎన్ఎస్) ద్వారా ఇప్పటికే దేశ వ్యాప్తంగా అన్నిపోలీస్ స్టేషన్లకు అనుసంధానం చేసినందున , సాక్షాలను ఆన్‌లైన్ ద్వారా పంపుతారు.

తెలుగు-వెలుగు

శనివారం 14-6-2025





# ఉత్కంఠభరితంగా వైల్డ్ బ్రీత్



కంటెంట్ ఓరియెంటెడ్‌గా రూపొందుతున్న సస్పెన్స్ థ్రిల్లర్ 'వైల్డ్ బ్రీత్'. హరినాథ్ పులి దర్శకుడు. పర్వతనేని రాంబాబు, డా.మురళీచంద్ గింజుపల్లి నిర్మాతలు. శుక్రవారం నిర్మాత పర్వతనేని రాంబాబు పుట్టిన రోజు సందర్భంగా హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఈ సినిమా పోస్టర్‌ని విడుదల చేశారు. నటుడు శివాజీరాజా ఈ పోస్టర్‌ని లాంచ్ చేసి చిత్ర బృందానికి శుభాకాంక్షలు అందించారు. 'వైల్డ్ బ్రీత్' ఉత్కంఠకు గురిచేసే సస్పెన్స్ థ్రిల్లర్. షూటింగ్ తుది దశకు చేరుకుంది. ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో తెలియజేస్తాం.' అని దర్శకుడు హరినాథ్ పులి తెలిపారు. పర్వతనేని రాంబాబు మాట్లాడుతూ 'ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ సినిమాను దర్శకుడు హరినాథ్ పులి అద్భుతంగా తెరకెక్కిస్తున్నారు' అని చెప్పారు. ఇంకా అతిథులుగా విచ్చేసిన కె.ప్రసన్నకుమార్, తుమ్మలపల్లి రామసత్యనారాయణ కూడా మాట్లాడారు.

## సూర్యతో మరోమారు
# జతకట్టబోతున్న కీర్తి

కీర్తి సురేష్..పేరు చెబితే మహానటి సినిమానే గుర్తుకు వస్తుంది. మూవీలో సావిత్రిగా నటించి అందరి మన్ననలు అందుకుంది. ఇక కీర్తి సురేష్ టాలీవుడ్ టాప్ హీరోల సరసన కూడా నటించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. కీర్తి సురేష్ టాలీవుడ్ టాప్ హీరోల సరసన కూడా నటించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. అప్పట్లో కీర్తి సురేష్‌ని వరుస హిట్స్ పలకరించిన ఇప్పుడు మాత్రం హిట్ దొరకడం కష్టంగా మారింది. గత కొంత కాలంగా టాలీవుడ్‌లో కూడా అవకాశాలు దక్కించుకోలేకపోతుంది. టాలీవుడ్ సినిమాలకు దూరంగా ఉంటు-న్న ఈ ముద్దుగుమ్మ.. కోలీవుడ్, బాలీవుడ్ లో మాత్రం పలు సినిమాలో నటిస్తూ బిజీ బిజీగా గడుపుతుంది. మొదట్లో పద్దతిగా ఉన్న కీర్తి సురేష్ ఇటీవల గ్లామర్ డోస్ కూడా పెంచింది. పెళ్లయిన తర్వాత అమ్మడు గ్లామర్ షోలకు దూరంగా ఉంటుందని అంతా అనుకున్నారు దీనికి భిన్నంగా ముందుకంటే మరింతగా గ్లామర్ షోలు చేస్తూ రెచ్చిపోతుంది. గత సంవత్సరం అట్లీ-నిర్మాణంలో విడుదలైన బేబీ జాన్ చిత్రం ద్వారా హిందీలోకి అడుగుపెట్టింది కీర్తి సురేష్. ఆ చిత్రంతో కీర్తి బాలీవుడ్‌లో సత్తా చాటాలని అనుకుంది. కాని మూవీ పరాజయం చెందడంతో తిరిగి దక్షిణాది సినిమాలపై దృష్టి పెట్టాలని నిర్ణయించుకుందిట. రీసెంట్ గా కీర్తి సురేష్ మరో జాక్‌పాట్ కొట్టినట్టు తెలుస్తోంది. సార్, లక్కీ బాస్కర్ వంటి విజయవంతమైన చిత్రాలను తెరకెక్కించిన దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వంలో రూపొంద నున్న చిత్రంలో కీర్తి సురేష్ హీరోయిన్ గా నటించనున్నారట. సూర్యా 46వ సినిమాగా ఈ చిత్రం రూపొందుతుండగా, ప్రస్తుతం ఈసినిమాకు సబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ నడుస్తోంది. 7 ఏళ్ల క్రితం సూర్య, కీర్తి సురేష్ కాంబినేషన్ లో గతంలో ఒక సినిమా వచ్చింది. విగ్నేష్ శివన్ దర్శకత్వంలో వచ్చిన ఓ సినిమాలో వీరిద్దరు జంటగా నటించారు. కాని ఆ సినిమా డిజాస్టర్ అయ్యింది. ఈ సినిమా వచ్చిన దాదాపు 7 సంవత్సరాల విరామం తర్వాత మళ్ళీ సూర్యతో కలిసి నటిస్తుంది. మరి ఈ చిత్రంతో అయిన అమ్మడి ఫేట్ మారుతుందా చూడాలి.

## మరోమారు
## రజనీ సార్‌తో
# ఫహాద్ స్క్రీన్ షేర్




మలయాళ నటుడే అయినా సౌత్‌లో సూపర్బ్ పాపులారిటీ తెచ్చుకున్నాడు ఫహాద్ ఫాజిల్. 'పార్టీ లేదా పుష్పా' అనే డైలాగ్‌తో తెలుగులో తన ఇమేజ్‌ను మరింత పెంచుకున్నాడు. అలాగే పలువురు స్టార్ హీరోల చిత్రాల్లో నటించి తనదైన యాక్టింగ్‌తో మెస్మరైజ్ చేసిన ఫహాద్.. ఓ క్రేజీ కాంబోను రిపీట్ చేయబోతున్నాడట. ఇప్పటికే సూపర్ స్టార్ రజినీకాంత్ 'వేట్టయాన్'లో కీలక పాత్ర పోషించిన ఫహాద్.. మరోసారి రజినీతో స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నట్టు- తెలుస్తోంది. నెల్సన్ దిలీప్ కుమార్ రూపొందిస్తున్న 'జైలర్ 2'లో ఓ ఇంపార్టెంట్ రోల్ కోసం ఫహాద్‌ను సంప్రదించగా, తను గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడనే టాక్ కోలీవుడ్‌లో వినిపిస్తోంది. త్వరలోనే ఈ క్రేజీ కాంబోపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. 'వేట్టయాన్'లో వీరిద్దరి మధ్య వచ్చే సన్నివేశాలు సినిమాకు హైలైట్‌గా నిలవగా, 'జైలర్ 2' చిత్రంపైనా అంచనాలు ఏర్పడ్డాయి. అలాగే 'జైలర్'లో అతిథి పాత్రలు పోషించిన మోహన్ లాల్, శివ రాజ్‌కుమార్‌లు ఇందులోనూ కొనసాగుతారా లేదా అనేది తెలియాల్సి ఉంది. సన్ పిక్చర్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.

## కొందరితో బంధానికి
# నిర్వచనం ఉండదు
### సమంతతో సినిమా చేస్తానన్న సుధా కొంగర

కొందరితో బంధం బలంగా ఉంటుందని..దానికి నిర్వచనం ఇవ్వలేమని ప్రముఖ నటి సమంత అన్నారు. ఒక్క అంశం ఆధారంగా కెరీర్‌ను నిర్ణయించలేమని సమంత అన్నారు. తాజాగా కోలీవుడ్‌లో నిర్వహించిన గోల్డెన్ క్వీన్ పురస్కారాల్లో సమంత గోల్డెన్ క్వీన్‌గా అవార్డు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన కెరీర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అలాగే దర్శకుడు, నటుడు రాహుల్ రవీంద్రన్‌తో తన అనుబంధాన్ని పంచుకున్నారు. నాకు ఆరోగ్యం బాగాలేనప్పుడు రాహుల్ నావెంటే ఉన్నాడు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ నాతోనే ఉంటూ జాగ్రత్తగా చూసుకున్నాడు. మా అనుబంధానికి పేరు పెట్టలేను. నా స్నేహితుడు, సోదరుడు, కుటుంబ సభ్యుడు, రక్తసంబంధీకుడా అని చెప్పలేనని అన్నారు. అభిమానుల గురించి మాట్లాడుతూ.. ఇంతమంది అభిమానులను సొంతం చేసుకోవడం నా అదృష్టం. లక్‌తో పాటు- నేను పడిన కష్టమే ఈరోజు ఇంతమంది అభిమానానికి కారణం. దేవుడిచ్చిన వరంగా భావిస్తాను. మనం తీసుకునే ఒక్క నిర్ణయాన్ని దృష్టిలో ఉంచుకొని కెరీర్ ఎలా ఉంటు-ందో చెప్పలేం. ఒకవేళ ఎవరైనా అలా డిసైడ్ చేస్తే అది అబద్ధమే అవుతుంది. తెలిసి, తెలియక తీసుకున్న ఎన్నో నిర్ణయాలు కెరీర్‌పై ప్రభావం చూపుతాయని సమంత తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శకురాలు సుధ కొంగర మాట్లాడుతూ సమంతపై ప్రశంసల వర్షం కురిపించారు.సమంతకు నేను అభిమానిని. 5 సంవత్సరాలుగా ఆమెను దగ్గర నుంచి చూస్తున్నాను. ఆమె బాధపడినప్పుడు నాకు కన్నీళ్లు వచ్చేవి. సమంతను చూసి ఎంతోమంది అమ్మాయిలు ధైర్యం తెచ్చుకోవాలి. ఆమెతో సినిమా తీయాలని రెండుసార్లు ప్రయత్నించాను. కానీ, కుదరలేదు. ఎప్పటికైనా సమంతతో కచ్చితంగా సినిమా తీస్తాను. ఆమె నటించిన 'ఊ అంటావా..' పాట నాకు చాలా ఇష్టం' అని చెప్పారు.



Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656